

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శనివారం 04-10-2025 పేజీలు : 19


స్వర్ణాభరణ అలంకరణలో

## కనకమహాలక్ష్మి అమ్మవారు

6 లో





## కూటమితో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానం

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

అధికారంలో ఉన్న ఐదేళ్లు అభివృద్ధి జాడ లేకుండా ఆంధ్రప్రదేశ్ ను అధమ స్థానానికి దిగజార్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ..

తరువాయి 6వ పేజీలో



# ఈదురుగాలుల బీభత్సం!

- భారీ వర్షం తో నేలకూలిన చెట్లు
- మరో హుదుద్ తుఫాను ను తలపించిన దృశ్యాలు
- అప్రమత్తమైన జీవీఎంసీ అధికారులు
- ప్రాతిపదికన చర్యలు తీసుకున్న జీవీఎంసీ కమిషనర్
- పలు ప్రాంతాల్లో స్వయంగా పర్యటిస్తూ పరిశీలించిన ..కేతన్ గార్గ్

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

2వ పేజీలో





## బేకరీ నిర్వాహకుల పై

# ఫుడ్ సేఫ్టీ సవతి ప్రేమ..?

6వ పేజీలో





- ప్రజలు ప్రాణాలు పోతున్న నిద్ర మత్తులో అధికారులు
- ఆనందపురం గ్రామంలో పొల్యూషన్ పొగ మంట
- లంచాలిస్తూ పనుల కానిస్తున్న వైనం
- ఆనందపురం మండలంలో బేకరీ అడ్డగోలు నిర్వహణ
- బేకరీ వ్యర్థాల వల్ల సమస్యలు
- ఫిర్యాదులు చేసిన పట్టించుకోని తహశీల్దార్ అధికారులు..!
- జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని ప్రజలు వినతి

Home Guards

# హోంగార్డు బతుకులు దయనీయం..!!

2వ పేజీలో



- హెూంగార్డుల జీవితాలు చితికిన బ్రతుకులు..
- బండెడు విధులు..చాలీచాలని జీతాలు.. ఆర్థిక ఇబ్బందులతో సతమతం
- అప్పులతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న వైనం.. పట్టించుకోని ప్రభుత్వం
- ప్రమాదాలు,అనారోగ్యాలతో మరణిస్తున్న వైనం
- అన్ని పోలీస్ విభాగాల్లో హెూంగార్డు సేవలు వినియోగం
- రాత్రింబవళ్లు ఏడ తెరిపి లేని విధులు
- తీవ్ర మానసిక,శారీరక ఒత్తిడి
- పోలీస్ అధికారులచే వేధింపులు,చులకన భావం
- తాజాగా మరొక హెూంగార్డు ఉరివేసుకుని ఆత్మహత్య..!

# కరుడుగట్టిన బవేరియా గ్యాంగ్ సభ్యుడు అరెస్టు..

- భయంకరమైన గ్యాంగ్ లీడర్ ను పట్టుకున్న విశాఖ క్రైం పోలీసులు
- 24 కేసుల్లో అంతర్జాతీయ దొంగ అరెస్టు
- మీడియా సమావేశంలో క్రైం డీసీపీ కే.లతా మాధురి వివరాలు వెల్లడి
- పోలీసుల పనితీరు పై సీపీ ప్రశంసలు




(మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో)


పలు వరుస నేరాలకు పాల్పడుతున్న కరుడుగట్టిన నేరస్తుడిని

తరువాయి 2వ పేజీలో

# ఎండోమెంట్ అధికారుల నిర్లక్ష్యం..!!

3వ పేజీలో





- అర్చకుల క్వార్టర్స్ నిర్మాణాలలో గోప్యత
- సింగిల్ ట్రస్టీ గుత్తాది పత్యం
- దేవస్థానం అధికారుల సమన్వయ లోపం
- నిద్రపోతున్న పట్టణ ప్రణాళికా విభాగం

# హెూంగార్డు బ్రతుకుల దయనీయం..!!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖ పోలీస్ శాఖలో పని చేస్తున్న హెూంగార్డుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. వీరికి వచ్చే జీతాలు అరకొర, ఇక తప్పని పరిస్థితిలో కుటుంబాలను నెట్టుకు రావడానికి చేయాల్సిన పరిస్థితి. ఆర్థిక సమస్యలు నేపథ్యంలో తీసుకున్న అప్పులు చెల్లించలేక వీరు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. మరోపక్క పై అధికారుల వేధింపులు, చులకన భావనతో చూడటం, అవమానించడం జరుగుతుంది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు. అటు విధులలో ఉన్నతాధికారుల నుంచి సరైన గౌరవం లభించకపోవడం ఇటు ఆర్థిక పరిస్థితుల కారణంగా అప్పులు పోవడం వారిని తీవ్ర మనస్థాపానికి గురిచేస్తుంది. ఈ క్రమంలో కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. తాజాగా అప్పుల బాధ తాళలేక ఓ హోమ్ గార్డ్ ఆత్మహత్య చేసుకున్న ఘటన విశాఖలో చోటు చేసుకుంది. ఆరిలోవ బీచ్ మొబైల్ లో పనిచేస్తున్న డ్రైవర్ అప్పలనాయుడు పెందుర్తి లో గల తన నివాసంలో ఆత్మహత్యకు ప్రయత్నించాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతనిని కిందకు దించారు. అప్పటికే అతను అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోయాడు. స్థానిక హాస్పిటల్ కి తీసుకెళ్లారు అక్కడ వైద్యుల సూచన మేరకు తరలించారు. కేజీహెచ్ లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు.సరిగ్గా జీతాలు రాకపోవడం మరోపక్క విధి నిర్వహణలో పని ఒత్తిడి ఎక్కువ కావడం దీనికి తోడు పై అధికారులకు వేధింపులు ఎక్కువ అవడంతో హెూంగార్డులు చాలా అసహనానికి లోనవుతున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి హెూంగార్డుల జీవితాలు తీవ్రంగా బలి అవుతున్నాయి. నిరంతరం పోలీస్ విభాగంలో వివిధ రకాలుగా బాధ్యతులు నిర్వర్తిస్తున్న తగిన గుర్తింపు లేదు.చివరకు వెట్టిచాకిరి మిగులుతుంది.



**చాలీ చాలని జీతాలు..**

2019 లో వైసీపీ ప్రభుత్వంలో హెూంగార్డులకు జగన్ సర్కార్ రూ.21.300 జీతం పెంచింది. మళ్ళీ 6 ఏళ్ల గా జీతాలు వీరికి పెరగలేదు.ప్రస్తుత ప్రభుత్వం హెూంగార్డు సేవలకు ప్రతిఫలంగా చాలీచాలని జీతాలు ఇస్తుంది.ప్రమాదాలు, అనారోగ్యంతో డ్యూటీ లోనే అనేకమంది హెూంగార్డులు మరణిస్తున్నారు. వైద్య,ఆరోగ్యం తదితర సౌకర్యాలు వీరికి ఎండమావిగా మిగిలాయి. ప్రతినిత్యం ప్రభుత్వ నిర్లక్ష్యానికి హెూంగార్డుల జీవితాలు బలి అవుతున్నాయి. వీరి చేత వెట్టిచాకరి చేయిస్తున్న పోలీస్ ఉన్నతాధికారులు వీరి సంక్షేమం కోసం పట్టించుకోవడం లేదు. హెూంగార్డుల పట్ల ప్రభుత్వం,పోలీస్ ఉన్నతాధికారులు నిర్లక్ష్యానికి నిలువుట అద్దంలా నిలుస్తున్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలకు సేవలు అందించడానికి రాత్రింబవళ్లు కృషిచేస్తున్నారు. అయిన వీరికి సమానమైన గుర్తింపు పోలీస్ శాఖలో అందడం లేదు.

**అనునిత్యం వివిధ రకాల డ్యూటీలు చేస్తున్న హెూంగార్డులు**

పోలీస్ విధులకు సరిసమానమైన బాధ్యతులను హెూంగార్డులు అనునిత్యం నిర్వహిస్తున్నారు. ఎంత కష్టపడిన వారి జీవితాలల్లోమార్పు కనబడడం లేదు. ఏళ్ల తరబడి పనిచేస్తున్నప్పటికి ఎదిగుబోదుగు లేకుండా పోయింది.ఖాకీ దుస్తులు ధరించి బయట దర్జాగా పనిచేస్తున్న వారి ఉద్యోగాల పై ఆ భద్రత భావం వెంటాడుతూనే ఉంది. రాష్టంలో సుమారు 15 వేల మంది హెూంగార్డులు పనిచేస్తున్నారు. వీరిలో కొంతమందికి విధులలో క్రమశిక్షణ చర్యలు పేరున షోకాజ్ నోటీసులు ఇచ్చి సుమారు 3000 మందికి జీతాలు ఇవ్వకుండా విచారణ పేరుతో జీతాలు లేకుండా వెట్టిచాకరి చేయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పోలీసులతో సమానంగా లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్, క్రైం,కంప్యూటర్ విభాగం,డ్రైవింగ్, టెక్నికల్,కోర్టు డ్యూటీలు,డీపీటేషన్ డ్యూటీలు అలాగే పోలీస్ అధికారుల ఇళ్ళ వద్ద జనరల్ డ్యూటీలు చేస్తున్నప్పటికీ వీరికి గుర్తింపు లేకుండా పోయింది.హెూంగార్డులు విధి నిర్వహణలో ఎంత బాగా పనిచేసి నప్పటికి పోలీస్ అధికారులు,పోలీసులు వీరిని చాలా చులకన భావంతో చూస్తున్నారు.పోలీస్ అధికారులు వారి సొంత పనులకు వాడుకుంటున్నారు. వీరిని చారులో కరియపాకు మాదిరిగా చూస్తున్నారు.ఇంతే కాకుండా ఒక్కోసారి వేధింపులకు గురిచేస్తున్నారు. చాలా కాలం నుండి హెూంగార్డులకు పీఎఫ్,ఇ.ఎస్.ఐ,హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు,రిటర్మెంట్ బెనిఫిట్స్,పింఛన్లు తదితర సౌకర్యాలు ఇది కూడా ప్రభుత్వం కలిపించక పోవడంతో దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా జీతాలు లేకపోవడంతో కుటుంబ సభ్యులతో కడు దయనీయ పరిస్థితులు మధ్య నెట్టుకొస్తున్నారు. పిల్లలకు సరైన చదువులు చదివించడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు.సరైన కూడు గూడు లేక అవస్థలు పడుతున్నారు.అయితే అధికారంలోకి వచ్చిన ఏ ప్రభుత్వం కూడా వీరి సమస్యలను వినడంలేదు.



**అమలు కాని హామీలు..**

2014 లో అధికార తెలుగుదేశం పార్టీ ఉద్యోగా భద్రత, పర్మినెంట్ జీతాలు కల్పిస్తామని వాగ్దానం చేసింది.నాలుగేళ్ళ అయిన ఈ విషయం ప్రస్తావన లేదు.పలుసార్లు హెూంగార్డు సంఘాలు ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇచ్చిన ఫలితం లేకపోయింది. క్రమశిక్షణ గా 5 ఏళ్ళు సర్వీస్ పూర్తి చేసుకున్న హెూంగార్డులను వారి సీనియారిటీ, విద్యాఅర్హత ప్రకారం కానిస్టేబుల్ గా ప్రేమోట్ చేయవలసి ఉంది. అది ఎక్కడ జరగడం లేదు.వారానికి ఒక రోజు వేతనతో కూడిన సెలవు ఇవ్వాల్సి ఉండగా అది కూడా అమలు కాలేదు.మహిళ హెూంగార్డులకు అయితే రెస్ట్ రూమ్ లు కూడా లేవు వారికి జీతం తో కూడిన ప్రసూతి సెలవు కూడా ఇవ్వడం లేదు వారి ఆరోగ్యం పట్టించుకోకుండా డ్యూటీలు వేస్తున్నారు.తాజాగా ఉద్యోగంలోకి చేరిన హెూంగార్డులకు పాత వారికి ఒకటే జీతం అమలు చేస్తున్నారు.నిరుపేద హెూంగార్డులకు ప్రభుత్వ గృహ పథకం క్రింద స్కీమ్ ఇళ్ళులు కేటాయించాలని ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేసిన ఫలితం లేకపోయింది.హెూంగార్డులు పదవీ విరమణ చేసిన,లేదా డెత్ బెనిఫిట్ క్రింద 10 లక్షలు ఇచ్చి వారి కుటుంబాలకు ఆసరాగా నిలవాలని వేడుకున్న ప్రభుత్వం నుంచి స్పందన కరువైంది. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో కొంతమేర వీరికి జీతాలు పెరిగేది. తర్వాత ఆ రైలు అవుతుంది అప్పటినుంచి కూడా వీరికి జీతాలు మరి పెరగలేదు.

**హెూమ్ గార్డులను పట్టించుకుని ప్రభుత్వం..**

విశాఖలో సిటీ పరిధిలో 1190 మంది హెూంగార్డులు పనిచేస్తున్నారు. జిల్లా పరిధిలో 726 మంది పనిచేస్తున్నారు. వీరి చేస్తున్న పనికి భద్రత,భరోసా లేదు.ఒకొకసరి ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో మావోయిస్టుల అణిచివేత డ్యూటీలను హెూంగార్డులకు వేస్తుంటారు. ఆ విధులు నిర్వహణలో చనిపోయిన సంఘటనలు గతంలో అనేకం ఉన్నాయి.మావోయిస్టులు ఇంఫార్మర్ నెపంతోని హెూంగార్డులను హతమార్చిన సంఘటనలు అనేకం జరిగాయి.పోలీస్ ఉన్నతాధికారులు ఎదో కొద్దీ మొత్తంలో ప్రభుత్వ పరిహారం గా ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.వారి కుటుంబాలను ఆదుకోవడం లేదు.ఎంత కష్టపడిన హెూంగార్డు జీవితాలలో వెలుగులు కనబడడం లేదు.చివరకు నైరాశ్యం కు గురి అవుతున్నారు.ఇటీవల విశాఖ సిటీ పరిధిలో ఇద్దరు హెూంగార్డులు విధులు నిర్వహిస్తు అనారోగ్యంతో మరణించారు.మరొకొద్ది మంది రోడ్డు ప్రమాదంలో విధి నిర్వహణలో మరణించారు.వీరి కుటుంబాలను ఆదుకునే దిక్కు లేకపోయింది.ఉమ్మడి తెలుగు రాష్ట్రాల హైకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు.అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు తీర్పును అమలు చేసింది.వారికి జీతాలు పెంచి ఇతర సౌకర్యాలు కల్పించింది. కూటమి ప్రభుత్వం హెూంగార్డులపై వివక్ష చూపుతూ ఉండటంతో రాష్ట్రవ్యాప్తంగా హెూంగార్డులందరూ తమ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులతో సమానంగా విధులు నిర్వహించే తమకు జీతం విషయంలో ఎందుకంత వ్యత్యాసం అంటూ నిలదీస్తున్నారు. ప్రభుత్వం కావాలని చేస్తున్న పని అంటూ బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. రేయింబవలు విధి నిర్వహణలో గుడ్డు చాకిరీ చేస్తూ మానసికంగా అలసిపోతున్న తమకు ప్రభుత్వం నుంచి సరైన సహకారం లేదని వాపోతున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో కూడా హెూంగార్డులకు ఎటువంటి న్యాయం జరగడం లేదని అంటున్నారు. చాలీ చాలని జీతాలు వారి కుటుంబాలను అప్పులపాలు చేస్తున్నాయని చెబుతున్నారు. పిల్లల చదువుల కోసం ,కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యల కోసం, కుటుంబ మెయింటినెన్స్ కోసం తమకు వచ్చిన జీతం సరిపడక భారీగా అప్పులు చేసి తీవ్ర నిరాశకి లోనవుతున్నట్లు పేర్కొంటున్నారు. ఆ అప్పులు తీర్చే మార్గం లేక కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని తెలియజేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో కూడా తమ డిమాండ్లపై హెూంగార్డులు ఆందోళన చేపట్టారని, ఇప్పుడు నేడు కూటమి ప్రభుత్వం కూడా తమ సమస్యలను పరిష్కరించి తమ డిమాండ్ల సాధనకు కృషి చేయాలని హెూంగార్డులు వేడుకుంటున్నారు.

# ఈదురు గాలుల బీభత్సం..

(సిటీ బ్యూరో : మేజర్ న్యూస్)

ఒకపక్క భారీ వర్షం, మరోపక్క భారీగా ఈదురుగాలులు,అస్తవ్యస్తమైన జనవ్యవస్థ, హుదుద్ తుఫాను ను గుర్తుచేసిన వాతావరణం నగరాన్ని కకావికలం చేసింది.జనజీవనాన్ని స్తంభింప చేసింది. అప్పటికే రోడ్డు మీద ఉన్న వాళ్ళ తప్ప ఆ సమయంలో బయటకు వెళ్లేందుకు ఎవరు సాహసించలేదు. గురువారం నాడు దసరా రోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఈ బీభత్సం కొనసాగింది. అయితే జీవీఎంసీ యంత్రాంగం వెంటనే స్పందించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేస్తూ విశాఖలో వర్షాలు కారణంగా వీచిన ఈదురు గాలులకు నేలకొరిగిన చెట్లను యుద్ధ ప్రాతిపదికన జీవీఎంసీ యంత్రాంగం తొలగింపులు చేపట్టి ప్రజలకు , వాహనాల రాకపోకలకు ఆటంకం లేకుండా నిరంతర చర్యలను జీవీఎంసీ చేపట్టిందని తెలిపారు. నగర పరిధిలో గురువారం వీచిన ఈదురు గాలులకు 168 చెట్లు నేలకొరిగాయని పేర్కొన్నారు. పాక్షికంగా ,పూర్తిగా నేలకొరిగిన చెట్లను తొలగించి తరలించేందుకు జీవీఎంసీ 8 ప్రత్యేక బృందాలను, 17 జేసిబిల సహాయంతో యుద్ధ ప్రాతిపదికన చెట్లు తొలగింపు కార్యక్రమం చేపట్టి 145 చెట్లను పూర్తిస్థాయిలో తొలగించి నగర ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, చెట్లను వ్యర్థాలను తొలగించి తరలించామని తెలిపారు. మిగిలిన 23 చెట్లను తొలగించే పనులు జరుగుచున్నాయని తెలిపారు. అలాగే ఈ ఈదురు గాలులకు నగరంలో 9 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని వాటిని వెంటనే పునరుద్ధరణ కార్యక్రమం చేపట్టి విద్యుత్తుకు అంతరాయం కలుగకుండా తగు చర్యలు చేపట్టామని అన్నారు. జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం, మెకానికల్ విభాగం, హార్టికల్చర్ విభాగం సంయుక్త భాగస్వామ్యంతో జోనల్ కమిషనర్ల ప్రత్యేక కార్యాచరణతో చెట్లు తొలగింపు కార్యక్రమం యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరిగిందని వెల్లడించారు.

# కురుడుగట్టిన బవేరియా గ్యాంగ్ ముఠా గుట్టురట్టు..!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

అరెస్టు చేసి అతని నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగిందని డీసీపీ (క్రైమ్స్) కే.లతా మాధురి తెలిపారు. మంగళవారం పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్, షామ్లీ జిల్లా, జింజవా పీఎస్, అల్లాద్దీన్పూర్ గ్రామానికి చెందిన కరుడుకట్టిన బవేరియా గ్యాంగ్ సభ్యుడు ధర్మేంద్ర కుమార్ అలియాస్ కుమార్ (34)ను అరెస్టు చేశామని అన్నారు. అతడి ద్వారా 9 స్నాచింగ్ కేసులు, రెండు బైకు దొంగతనాలు చేదించడం జరిగిందన్నారు. 6వ తరగతి వరకు చదువుకున్న నిందితుడు నేరాలు, మోసాలు చెయ్యడం తన వృత్తిగా చేసుకున్నాడని చెప్పారు. నిందితుడు ధర్మేంద్ర కుమార్‌పై దేశవ్యాప్తంగా 24 క్రిమినల్ కేసులు నమోదయ్యాయన్నారు.ఇందులో జమ్మూ అండ్ కాశ్మీర్ 9 కేసులు, ఢిల్లీలో ఒక కేసు, ఉత్తర ప్రదేశ్ 11 కేసులు, ఒడిశాలో 3 కేసులు, మొత్తం 24 కేసులు ఉన్నాయని వెల్లడించారు. యూపీలోని ఝినానా, ఢిల్లీలోని లోధీ కాలనీ, ఘజియాబాద్ లోని ఇందిరాపురం, జమ్మూ అండ్ కాశ్మీర్ లో చన్నీ హిమ్మత్, గంగ్యాల్, డోమనా, సతువారి, ఒరిస్సా లోని బహరంపూర్, గోపాల్‌పూర్, గోలంతరా పోలీస్ స్టేషన్ పరిధిలో అతను పలు నేరాలు చేశాడని పేర్కొన్నారు. విశాఖపట్నంలో కూడా అతడు పలు నేరాలకు పాల్పడినట్లు వెల్లడించారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు,కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు కేసులు, శీలా నగర్ లో రెండు కేసులు మొత్తం 7 స్నాచింగ్ కేసులు ఉన్నట్లు తెలిపారు. అలాగే వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఒక కేసు,ఎమ్మార్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మరొక కేసు మొత్తం 2 బైక్ దొంగతనాల కేసులు నమోదు అయినట్లు చెప్పారు. సెప్టెంబర్ 15న అల్లాద్దీన్పూర్ గ్రామంలో నేరాల ప్లాన్ చేసి దానిని అమలుపరిచేందుకు అదే నెల 17 తేదీన ఏపీ ట్రైన్‌లో ఢిల్లీ నుండి విశాఖపట్నం నిందితుడు చేరుకోవడం జరిగిందన్నారు. ఆరోజు ఉదయం నగరంలో గల అల్లిపురం వద్ద ఒక పల్సర్ బైక్ దొంగతనం చేసి పూర్ణ మార్కెట్‌లో దాచారని తెలిపారు. అదే రోజు ఉదయం 11 గంటలకు పల్సర్ బైకు దొంగతనం అదే చోట దాచారని అన్నారు. సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి 9 గంటల మధ్యలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్, కంచరపాలెం, శీలానగర్‌లో 7 చైన్ స్నాచింగ్‌లు చేయడం జరిగిందన్నారు. అదే రోజు రాత్రి బిర్లా జంక్షన్ వద్ద స్నాచింగ్ సమయంలో స్థానికులు వెంబడించడంతో అతని టీం సభ్యులు కపిల్ , సూరజ్ లు ఊర్వశి జంక్షన్ వద్ద బైక్ వదిలి పారిపోయారని పేర్కొన్నారు. రాత్రి పదిన్నర గంటలకు దువ్వాడ స్టేషన్‌లో కలిసి ఢిల్లీకి రైలు ఎక్కారని తెలిపారు. ఈ గ్యాంగ్ సభ్యులలో ధర్మేంద్ర కుమార్: ప్రధాన నిందితుడు, ఆపరేషన్లలో ముందుండి పనిచేశాడని చెప్పారు. సూరజ్ ప్లానర్ జ్ఞ, కొత్త ఫోన్లు , సిమ్‌లు సమకూర్చి, గ్యాంగ్‌ను విశాఖకు రప్పించాడన్నారు. కపిల్ బైక్ లాక్‌లు విరగగొట్టి, స్నాచింగ్ సమయంలో ముందుండేవాడన్నారు. హజారే సింగ్ సహకార అని, బంగారం అమ్మడంలో , పంచుకోవడంలో కీలక పాత్ర పోషించేవాడని వెల్లడించారు. దేశవ్యాప్తంగా అత్యంత ప్రమాదకరమైన గ్యాంగ్ లలో ఈ బవేరియా గ్యాంగ్ ఒకటని అన్నారు. వీరుజి మరణాయుధాలతో తిరుగుతారుని, నేరాలే వీరి వృత్తి అన్నారు. వీరిని పట్టుకోవడం పోలీసులకు పెద్ద సవాలుగా మారిందన్నారు. విశాఖపట్నం సిటీ పోలీస్ ఆపరేషన్ నేతృత్వంలో వెస్ట్ ఇన్స్పెక్టర్ మీసాల చంద్ర మౌళి, కంచరపాలెం సబ్ ఇన్స్పెక్టర్ షైక్ అబ్దుల్ మారూఫ్. వారి టీమ్ సహకారంతో చాకచక్యంగా మా టీం సబ్యులు ట్రాప్ వేసి అతనితో ఫోన్ లో స్నేహం చేసినట్టుగా నటించి గ్యాంగ్ లో సభ్యుడిని అరెస్ట్ చేశారన్నారు. వ్యూహాత్మకంగా విశాఖపట్నానికి రప్పించి కట్టుదిట్టంగా పట్టుకున్నట్లు చెప్పారు.మిగతా గ్యాంగ్ సభ్యుల సమాచారం కూడా సేకరించి త్వరలో పట్టుకుని, వారి వద్ద నుండి మిగతా ప్రాపర్టీ ని రికవరీ చేయడానికి పూర్తి ప్రణాళికా సిద్ధం చేసుకున్నామన్నారు.

# ఎండోమెంట్ అధికారుల నిర్లక్ష్యం..!!

**పద్మనాభం,భీమిలి, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** విశాఖ భీమునిపట్నం శివకేశవుల ఆలయ ప్రాంగణంలో పురాతన అర్చక క్వార్టర్స్ శిథిలావస్థకు చేరుకోవడంతో ఖాళీ చేయాలని అర్చకులకు నోటీసులు జారీచేశారు.దీంతో అర్చకులు క్వార్టర్స్ ఖాళీ చేసినట్లు తెలుస్తోంది. సింగిల్ ట్రస్టీ సంబంధిత అధికారులకు సమాచారం లేకుండా శిధిల భవనాలను నేలమట్టం చేశారనే విమర్శలూ ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ స్థలంలో క్వార్టర్స్ నిర్మించకుండా ప్రయివేట్ వ్యక్తులనుండి సేకరించిన పారదర్శకత లోపించిన నిధులతో నిర్మాణాలలో నియంతృత్వ పోకడలను అనుసరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండానే సింగిల్ ట్రస్టీ సింగరాచార్యులు వాణిజ్య సముదాయం నిర్మాణం చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిత్య దీపారాధన, దేవునికి నైవేద్యం శివ కేశవుల దేవాలయం అర్చకులు అద్దె కొంపల్లో నివాసం ఉంటున్నారు. ఆలయ క్వార్టర్స్ లో ఉండాల్సిన అర్చకులు చాలీచాలని వేతనాలలోనే అద్దెలు చెల్లించి ప్రైవేట్ వ్యక్తుల ఇళ్లల్లో నివాసం ఉంటున్నారు. శివకేశవుల ఆలయ ప్రాంగణంలో శిధిలమైన అర్చకుల క్వార్టర్స్ లో నిర్మాణాలపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.వీటిపై పలువురు పిర్యాదులు, అర్జీలు చేసినా ఫలితం శూన్యం కావడంతో ఈ అనుమానాలకు మరింత బలం చేకూరుతుంది.ఈ ప్రాంగణంలో రహస్యంగా నిర్మిస్తున్న వాణిజ్య సముదాయాల వెనుక ఆంతర్యం ఏమిటో స్థానికులకు అంతు చిక్కడం లేదు.బహిరంగ వేలం ఉందా? లేదా? ఎవరి దగ్గర ఎంత తీసుకొని, ఎవరికి కేటాయిస్తున్నారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఈ అర్చక క్వార్టర్ల కు ఆనుకొని పురాతన కాలం నుండి షాపులు ఉన్నాయి అవి కూడా శిథిలావస్థలో ఉండగా వాటిని తొలగించి నిర్మాణం చేయకుండా అర్చక క్వార్టర్ల స్థలంలో నిర్మాణం జరగడం పలు అనుమానాలకు తెర లేపుతోంది.ఆలయ పునర్నిర్మాణ బాధ్యతలు చేపట్టిన దాతలు అర్చక క్వార్టర్లు నిర్మాణానికి కూడా సహకరిస్తామని గతంలో తెలిపిన విషయం విధితమే. వారి సొంత నిధులతో అర్చక క్వార్టర్లు నిర్మిస్తామని చెప్పినా ఆ ప్రదేశాన్ని వాణిజ్య సముదాయంగా మార్చడం వెనుక ఆంతర్యం ఏమిటోనని స్థానిక భక్తులు ప్రశ్నిస్తున్నారు.

**నిబంధనలకు తూట్లు!!**

ఏదైనా శిధిల భవనం నేలమట్టం చేయాలంటే సంబంధిత ఇంజనీర్లు సౌండ్ నెస్ సర్టిఫికేట్ జారీ చేసి నిర్ధారించాలి. దీనికి సంబంధించి ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా సమాచారం ఇవ్వాలి. దీంతోపాటు శివకేశవుల ఆలయం సింగిల్ ట్రస్టీ తో నడవడం వల్ల ప్రతీ విషయం అసిస్టెంట్ కమిషనర్ దృష్టికి తెలియజేయాల్సి ఉంటుంది. అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రణాళికాయుతంగా ఆలయ ప్రాంగణంలో నిర్మాణాలను చేపట్టాల్సి ఉంది. అవేవీ పట్టవన్నట్లు సింగిల్ ట్రస్టీ వ్యవహరిస్తున్నారని స్థానికుల ఆరోపిస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకునే నాధుడు లేడు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ వివరణ**

వేలంపాటలో హుండీల ఆదాయం లెక్కింపు మాత్రమే మా పరిధిలోకి వస్తుంది అని, నిర్మాణాలు, అనుమతులు మాకు సంబంధం లేదు అని వివరణ ఇచ్చారు. మీకు దీనిపై పూర్తి వివరణ సింగల్ ట్రస్టీ వారిని, లేదంటే ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ వారిని సంప్రదించమని వివరణ ఇచ్చారు.

**ఇంజనీరింగ్ విభాగం మరోలా!!**

ఏదైనా నిర్మాణాలకు సంబంధించి అనుమతులు అసిస్టెంట్ కమిషనర్ ద్వారా మాకు సమాచారం వస్తుంది అని, అర్చకుల క్వార్టర్స్ కు మాత్రమే ప్రణాళిక ఇచ్చామని,వాణిజ్యసముదాయాల నిర్మాణం విషయం తమకు తెలియదు అని వివరణ ఇచ్చారు.

**అసిస్టెంట్ కమిషనర్ అన్నపూర్ణ వివరణ!!**

ఇతర చోట్ల ఆక్రమణలు జరుగుతున్నప్పటికీ దేవాలయ నిర్మాణాల విషయం లోనే మీకెందుకంత ఆసక్తి అని వ్యంగంగా మాట్లాడారు. సంబంధిత స్థలంలో నిర్మాణాలే జరగలేదంటూ బుకాయించే ప్రయత్నం చేశారు. నిర్మాణం ఫోటోలు ఉన్నాయి అనడంతో మౌనం వహించారు. ఆ మౌనం వెనుక ఆంతర్యం ఏమిటో ఉన్నతాధికారులు స్పందించాలి. స్థానిక భక్తులు కొంతమంది ఎండోమెంట్ కార్యాలయం, స్పందనలో కూడా ఫిర్యాదులు వచ్చినప్పటికీ అవేమీ తన దృష్టికి రాలేదని చెప్పడం మరో విశేషం.

# కొండపేట కాలనీ మట్టి రహదారులకు తత్కాలిక మరమ్మత్తులు

**మధురవాడ, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** పాతపరదేశీ పాలెం, కొండపేట కాలనీలో వర్షాలకు మట్టి రహదారులు అన్నీ గుంతల మయం అయ్యి ప్రమాదకరంగా తయారయ్యాయి. ఇటీవల వర్షాలకు రహదారులన్నీ బురదతో నడిచి వెళ్లేందుకు కూడా వీలు లేకుండా తయారయ్యాయి. దీంతో ఆ ప్రాంతం పరిస్థితులను గుర్తించిన జోన్1 కమీషనర్ అయ్యప్ప నాయుడు పరదేశీపాలెం శానిటేషన్ సిబ్బందికి ఆ రహదారులను తాత్కాలికంగా శుభ్రపరచాలని ఆదేశాలు జారీ చేసారు. నాలుగవ వార్డ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు పరదేశీపాలెం సచివాలయం శానిటేషన్ సిబ్బంది అప్పారావుకు సూచించారు. అప్పారావు శుక్రవారం జేసీబీ సహాయంతో కొండపేట కాలనీలో ప్రజలకు ఏ విధంగా రహదారులు లెవెల్ చేయాలో అడిగి తెలుసుకుని ప్రజలకు అనుకూలంగా వుండే విధంగా రహదారులను ఆ రహదారిలో ఉన్న బిల్డింగ్ వేస్ట్ ను బురదలో వేసి లెవెల్ చేసి తాత్కాలిక మరమ్మత్తులను చేసారు. జీవీఎంసీ అధికారులు సిబ్బంది ని ఉద్దేశించి కొండపేట కాలనీ ప్రజలు మాట్లాడుతూ మా రహదారుల సమస్యను గుర్తించి తాత్కాలిక మరమ్మత్తులను చేసిన జీవీఎంసీ అధికారులు మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా వీలైనంత త్వరగా రహదారులు, కాలువలు, శాశ్వత పరిష్కారం చూపించాలని అధికారులను కోరారు. కే రామారావు, జనార్ధణరావు, శివ తదితరులు పాల్గొన్నారు.



# పార్టనర్ షిప్ సమ్మిట్ కు సుందరీకరణ

**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

**విశాఖపట్నం, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలో జరుగనున్న పార్టనర్ షిప్ సమ్మిట్ కు విశాఖ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు సంబంధిత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జీవీఎంసీ అధికారులను జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శుక్రవారం ఆయన ప్రధాన ఇంజనీర్ పి వి వి సత్యనారాయణ రాజు, ఇతర జీవీఎంసీ అధికారులతో కలిసి ఆర్కే బీచ్ ,పార్క్ హోటల్, సిరిపురం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో ముందుగా కమిషనర్ ఆర్కే బీచ్ ప్రాంతంలో డ్రోన్ కెమెరా ద్వారా పలు ప్రాంతాలను పరిశీలించి ప్రధాన ఇంజనీర్ కు పలు అభివృద్ధి పనులపై సూచనలు చేశారు. పార్టనర్ షిప్ సమ్మిట్ కు దేశ విదేశాల నుండి విశాఖకు అధిక సంఖ్యలో అతిథులు రానున్నందున విశాఖ నగరాన్ని మరింత సుందరంగా తీసి దిద్దాలన్నారు. నగరంలో అవసరమైన చోట ,అలాగే ముఖ్యంగా బీచ్ రోడ్లో ఫుట్ పాత్ కర్బ్ వాల్స్ మరమ్మతులు, పెయింటింగులు, రోడ్ల మార్జిన్లో వైట్ మార్క్ పెయింటింగ్స్ , స్టడ్స్ ఏర్పాట్లు, ఫుట్పాత్ టైల్స్ మరమ్మతులు,ఎలక్ట్రికల్ పోల్స్ పెయింటింగ్, సమీపంలో ఉన్న టాయిలెట్లు మరమ్మత్తులు,పెయింటింగులు, రోడ్లు మరమ్మతులు, బస్ స్టాప్ లను అందంగా తీర్చిదిద్దడం,



సెంటర్ మీడియన్ల అభివృద్ధి, గ్రిల్స్ పెయింటింగ్ ,అందమైన మొక్కలు ఏర్పాటు, విద్యుత్ అలంకరణ, వీధిలైట్లు మరమ్మతులు, అవసర మగు సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేసే చర్యలు చేపట్టాలని ప్రధాన ఇంజనీర్ కు కమిషనర్ ఆదేశించారు. అలాగే పార్టనర్ షిప్ సమ్మిట్ పూర్తయ్యే వరకు జీవీఎంసీ అధికారులు, సంబంధిత విభాగాలు సమన్వయంతో అభివృద్ధి ,సుందరీకరణ పనులను పూర్తి చేయాలన్నారు.

# అహింసాయుత సమాజ స్థాపన గాంధీజీ ఆశయం

**- ఏయూలో ఘనంగా గాంధీ జయంతి నిర్వహణ**



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం గాంధీ అధ్యయన కేంద్రం గాంధీన్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా గాంధీ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మహాత్మా గాంధీ 150వ జయంతిని గుర్తుచేసుకుంటూ, మానవత్వం మరియు సమాజానికి ఆయన చేసిన శాశ్వతమైన సేవలను స్మరించుకునే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏయూ పరిపాలనా భవనం వద్దనున్న మహాత్మ గాంధీ విగ్రహానికి ఏయూ రెక్టార్ ప్రొఫెసర్ ఎన్. కిషోర్ బాబు, గాంధీ అధ్యయన కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ కె. సీతా మాణిక్యం లు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య ఏ. నరసింహారావు ఆచార్య ఎం.వి.ఆర్. రాజు, ఆచార్య డి.నగర రాజ కుమారి, ఆచార్య పద్మశ్రీ, డీన్ ఆచార్య కె. రాజేంద్ర ప్ర సాద్, ఆచార్య ఎన్. విజయ్ మోహన్, ఆచార్య జి. నానాజీ రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గాంధీ అధ్యయన కేంద్రంలో గాంధీ జయంతి సందర్భంగా ఒక సెమినార్ నిర్వహించారు. సదస్సు నుద్దేశించి రెక్టార్ ప్రొఫెసర్ ఎన్. కిషోర్ బాబు మాట్లాడుతూ గాంధీజీ బోధించిన పదకొండు ప్రతిజ్ఞల వివరించారు. ఇవి కేవలం నైతిక నియమావళి మాత్రమే కాదని, న్యాయమైన, శాంతియుతమైన మరియు అహింసాత్మక సమాజాన్ని నిర్మించడానికి మార్గనిర్దేశం చేసే సూత్రాలని రెక్టార్ చెప్పారు.గౌరవ అతిథిగా విచ్చేసిన ఏయూ న్యాయ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి తమ ప్రసంగంలో విద్యార్థులు తమ దైనందిన జీవితంలో గాంధీజీ ఆదర్శాలైన స్వావలంబన, సమాజ సేవ మరియు నైతిక బాధ్యతను అలవరచుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు.కార్యక్రమం ప్రత్యేక ఆహ్వానితులు, వినియోగదారుల కోర్టు సభ్యురాలు శ్రీమతి రహీమ్ మున్నీసా బేగం గాంధీ – ఆధ్యాత్మిక పరిశుభ్రత యొక్క గ్లోటల్ అంబాసిడర్స అనే అంశంపై మాట్లాడుతూ, నిజమైన పరిశుభ్రత కేవలం శారీరక శుభ్రతకు మాత్రమే పరిమితం కాకుండా, హృదయం మరియు మనస్సు యొక్క స్వచ్ఛత గురించి కూడా ఉంటుందని మహాత్మా గాంధీ నమ్మేవారని గుర్తు చేశారు. గాంధీకి ఆధ్యాత్మిక పరిశుభ్రత అంటే సత్యం, అహింస, వినయం మరియు క్రమశిక్షణతో జీవించడం అని ఆమె పేర్కొన్నారు. ఏయూ గాంధీ అధ్యయన కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ కె. సీతా మాణిక్యం తమ ప్రసంగంలో మహిళా సాధికారత , సామాజిక న్యాయం కోసం గాంధీ చేసిన కృషిని గురించి తెలియజేశారు. కుటుంబాలు మరియు సమాజాన్ని పరివర్తన చేయడానికి నైతిక బలం ఒక సాధనమని మహాత్ముడు నమ్మేవారని అన్నారు. సమానత్వం మరియు సమ్మిళి తత్వం పట్ల గాంధీజీ సూచించిన విధానాలను కొనసాగించాలని విద్యార్థులను కోరాడు. కార్యక్రమంలో డాక్టర్ పి. కిషోర్ కుమార్ విశ్వవిద్యాలయ ఆచార్యులు, పరిశోధకులు, విద్యర్థులు త దితరులు పాల్గొన్నారు.

## అరకు కాఫీకి ఛేంజ్ మేకర్ అవార్డుపై సీఎం చంద్రబాబు అభినందనలు

**విశాఖపట్నం, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** అరకు కాఫీ ద్వారా జాతీయ స్థాయిలో బిజినెస్ లైన్ ఛేంజ్ మేకర్ అవార్డు దక్కించుకున్న గిరిజన సహకార సంస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. అరకు వ్యాలీకి కాఫీకి ఫైనాన్షియల్ ట్రాన్స్‌ఫర్మేషన్ విభాగంలో అవార్డు దక్కడంపై గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జీసీసీ ఎండీ కల్పన కుమారిని ముఖ్యమంత్రి ప్రశంసించారు. శనివారం సీఎం చంద్రబాబును మంత్రి సంధ్యారాణి, ఎండీ కల్పన కుమారి సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా బిజినెస్ లైన్ నుంచి స్వీకరించిన అవార్డును, ప్రశంసా పత్రాన్ని సీఎం పరిశీలించారు. జీఐ ట్యాగ్ పొందిన తర్వాత అరకు కాఫీ అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ బ్రాండ్ గా మారిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఏజెన్సీ ప్రాంతంలో సేంద్రీయ విధానంలో సాగు అవుతున్న అరకు కాఫీ స్వచ్ఛత, సువానలతో పాటు... ప్రత్యేక రుచిని కలిగి ఉందన్నారు. ఈ విశిష్టత కారణంగా అరకకు మంచి బ్రాండ్ అనే పేరు వచ్చిందని సీఎం చెప్పారు.



# అల్పపీడనం కారణంలో విశాఖలో ఈదురు గాలులు వర్షం

**- పలుచోట్ల రోడ్డుకు అడ్డు పడిన వృక్షాలు రాకపోకలు బంద్**

**- మూడు గంటలోల క్లియర్ చేయించిన అధికార్లు**

**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** అల్పపీడన కారణంగా విశాఖలో ఈదురు గాలులు తో కూడిన వర్షం గురువారం వచ్చింది. ఈ దురుగాలులకు పలు చోట్ల చెట్లు కూలాయి. విశాఖలో సిటిలో బీచ్ రోడ్డుకు వెళ్లే రహాదారి విశాఖ పోర్టు అధారిటీ వద్ద మెయిన్ రోడ్డు పెద్దవృక్షం నేల కూలింది ఈ ప్రాంతంలో రహదారి రాకపోకలు బంద్ అయ్యాయి. అలాగే డాక్టర్ ఎల్ బి కళాశాల వద్ద చెట్టు నేలకూలడంతో రహాదారి బంద్ అయింది. అలాగే గురుద్వారా సమీపంలో చెట్టు నేలకూలడంతో హైవే గంట పాటు అంతరాయం కల్గింది. మద్దిలపాలెం, ఎంవీపీ, ఆంధ్రాయూనివర్సిటీ. సిరిపురంవద్ద చెట్లు ఈదురు గాలులకు నేలకూలాయి. సకాలంలో సిబ్బంది చెట్లు తొలగించారు. బుధవారం ఈదురుగాలు వలస వందలాది చెట్లు కొమ్మలు కూడా ఇరికి పోయి రోడుకు అడుగా పడి పోయాయి. విశాఖలో



సిటీలో చెట్టుకూలిన నేపథ్యంలో చాలా పర్యావరణాన్ని కోల్పోవల్సి వచ్చింది. ఈదురు గాలులు వర్షం కారణంలో విశాఖ కలెక్టర్ కార్యాలయంలో అప్రమత్తం చేస్తూ టోల్ ఫ్రీనెంబర్లు ప్రజలకు అయిబాటులో ఉంచారు.




## అరస బలగలో భూసర్వే ప్రారంభం



**తెర్లాం అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** మూడో విడత భూ సర్వే అరస బలగ రెవెన్యూ పరిధిలో ప్రారంభించారు. తహశీల్దార్ హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు మండల సర్వేయర్ ఎం.అప్పలనాయుడు అధ్వర్యంలో సర్పంచ్ కొరగంజి సాయిరాం అధ్యక్షతన భూసర్వే కోసం రామ మందిరంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ విస్తీర్ణం సబందిత రైతుల వివరాలు వంటి పలు విషయాలు చర్చిచారు. కార్యక్రమంలో వారితో పాటు ఆర్.ఎస్.ఆర్.ఐ. రవికిరణ్ వీఆర్వో ఎస్.శ్రీనివాస రావు విఆర్ఏ రైతులు పాల్గొన్నారు.

## వరద భీభత్సంతో బొప్పాయి, అరటికి నష్టం



**చీపురుపల్లి అక్టోబర్ 3 మేజర్ న్యూస్ :** చీపురుపల్లి మండల పరిధిలోని పీకే పాలవలస, గుణిదం , గొల్లలపాలెం గ్రామాల్లో ఈదురుగాలు లు, వరద బీభత్సంతో బొప్పాయి 13 ఎకరాల్లో, అరటి 15 ఎకరాలు కలుపుకుని మొత్తంగా 28 ఎకరాల్లో నష్టం చేకూరినట్టు ప్రాధమికంగా అంచనా వేసినట్టు మండల ఉద్యానవన శాఖాధికారి ఎమ్. అనూష తెలిపారు. శుక్రవారం ఆయా గ్రామాల్లో పర్యటించి పంట నష్టం వివరాలను నమోదు చేసారు. గురువారం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షంతో అస్తవ్యస్తమైన విద్యుతు సరఫరాను అధికారులు పూర్తిస్థాయిలో పునరుద్ధరించారు. ట్రాన్స్కో సిబ్బంది ఆయా గ్రామాల్లో నేలకొరిగిన స్తంభాలను తొలగించి కొత్త స్తంబాలు వేసే పనులు మొదలుపెట్టారు. విద్యుత్ తీగలపైన తెగిపడిన చెట్టుకొమ్మలను తొలగించారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు




**బాడంగి, అక్టోబర్ 2 (మేజర్ న్యూస్) :** మండలంలోని ఎరుకలపాకల గ్రామంలో గురువారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ గజరాయుని వలస ఎంపీటీసీ పాలవలస గౌరు, లక్ష్మీపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలవలస పార్వతి ఆద్వర్యంలో నిర్వహించారు ముందుగా వారు మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభలో మాట్లాడుతూ నేతలు, "మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి వంటి మహనీయులు సత్యం, అహింస, నిజాయితీ, నిబద్ధతతో దేశాన్ని స్వాతంత్ర్యం వైపు నడిపించారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను అనుభవిస్తున్నాం. అహింసను ఆయుధంగా చేసుకొని అన్యాయ పాలనకు ముగింపు పలికిన ఇటువంటి మహనీయులు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయులు" అని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు గాంధీజీ స్ఫూర్తితో ప్రతి గ్రామస్థుడు సమాజ సేవా భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారి తో పాటు గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అదేవిధంగా బాడంగి మండల కేంద్రంలో గల గాంధీ విగ్రహమునకు గ్రామ సర్పంచ్ కండి రమేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు వీర సాగరం గ్రామంలో గాంధీ విగ్రహమునకు ఎల్ ఈశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

# తుఫాను ఎఫెక్ట్!

### బిందెడు నీటికోసం బండెడు కష్టాలు.!
### సైక్లోన్‌తో పలు గ్రామాలు అంధకారం
### తుపాను దెబ్బకు విద్యుత్తు సరఫరా బంద్
### కొర్లాం సర్పంచ్ ట్యాంకర్లతో నీటి వాటర్ సరఫరా.!



**మెరకముడిదాం అక్టోబరు 3 మేజర్ న్యూస్ :** అల్పపీడనం ప్రభావంతో మండల వ్యాప్తంగా తాగునీటి కష్టాలతో ప్రజలు అల్లాడుతున్నారు. కొత్తకర్ర కొర్లాం, బాడాం, గొట్టిపల్లి, గాదెల మర్రివలస, ఊటపల్లి, శ్యామాయవలస తదితర గ్రామాల లో తుఫాను సృష్టించిన బీభత్సానికి 50 వరకూ విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి. ఈ గ్రామాలు ఇప్పటికీ అంధకారంలో నే ఉన్నాయి. ఆ గ్రామాలతో పాటు మండలంలో పలు గ్రామాలు ఇప్పటి కీ అంధకారంలోనే ఉన్నాయి. తుఫాను కారణంగా బిందెడు నీటికోసం నానా అవస్థలు పడుతున్నారు. తాగు నీటి కష్టాలు చూసిన కొర్లాం సర్పంచ్ బూర్లె పార్వతమ్మ కుమారులు ట్యాంకర్లు తో రెండు రోజులుగా మంచి నీటి సరఫరా చేస్తున్నారు. విద్యుత్ సరఫరా లేనందున పూర్తిస్థాయి అవసరాలకు నీటిని అందించలేక పోతుండటం తో ప్రజలు ఇబ్బందులున్నాయి . ఈ సమస్య మండలంలోని చాలా గ్రామాల్లో ఉంది. ఊటపల్లి, మెరకముడిదాం రోడ్డుపై చెట్లు పడి వాహన దారులకు ఇబ్బంది కలిగింది. ఊటపల్లి, గాదెల మర్రివలస, శ్యామాయవలస, గొట్టిపల్లి గ్రామాలుకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆ చుట్టు పక్కన గ్రామాలు కూడా అంధకారంలో ఉన్నాయి. మండలం మొత్తం కూడా అల్పపీడనం ప్రభావానికి గురైంది.



భారీవర్షాలకు బలమైన ఈదురుగాలులు తోడై జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఎక్కడికక్కడ భారీ వృక్షాలు నేలకొరిగాయి. చాలాచోట్ల చెట్లకొమ్మలు విరిగిపడి విద్యుత్తు సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. మండలంలోని మూడొంతులు గ్రామాల్లో పాక్షికంగానో, పూర్తిగానో అంధకారం రాజ్యమేలుతోంది. పరిస్థితిని మెరుగుపరిచేందుకు సంబంధిత అధికారులు శక్తివంచనలేకుండా శ్రమిస్తున్నా పూర్తిస్థాయిలో చక్కబడలేదు. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో దాని ప్రభావం తాగునీటి సరఫరాపై పడింది. గ్రామాల్లోని రక్షిత మంచినీటి పథకాలు పడకేశాయి. ఫలితంగా ప్రజలు బిందెడు నీటికోసం అలమటించే పరిస్థితి ఏర్పడింది. ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ అవి ఎటూ సరిపోవడంలేదు. అధికారులు తీరుపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ట్యాంకర్ల వద్ద బిందెలతో జనం బారులు తీరి కనిపించడం సమస్య తీవ్రతను చెప్పకనే చెబుతోంది. ఇంకోవైపు, విద్యుత్తు సరఫరా నిలిచిపోయిన చోట పునరుద్ధరణ పనులు మందకొడిగా సాగుతున్నాయని బాధితులు పెదవి విరుస్తున్నారు. ఇలా ఉంటే, భారీవర్షాల కొన్నిచోట్ల రహదారులు పాక్షికంగా దెబ్బతిన్నాయి. పూడ్చిన గుంతలు భారీవర్షాలకు యథాస్థితికి చేరి ఇబ్బందులు మొదటికొచ్చాయని ప్రజలు, ప్రయాణికులు చెబుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే సమన్వయంతో తుపాను నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ప్రజానీకం కోరుతోంది. అలాగే, ప్రజల అవస్థలు ఆందోళన రూపం తీసుకోకముందే విద్యుత్తు సరఫరా పునరుద్ధరించి కరెంటు కష్టాలతోపాటు తాగునీటి ఇబ్బందులు తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తుఫాను సహాయక చర్యలను వేగవంతం చేయాలన్న డిమాండ్ సర్వత్రా వినిపిస్తోంది.

**మండల అధికారులు నిర్లక్ష్యం పై జిల్లా అధికారులకు పిర్యాదు :**

తుఫాను ప్రభావంతో ప్రజలు పడుతున్న ఇక్కట్లు పై మండల అధికారులు నిర్లక్ష్యం వహించడం తో బాధితుల నుంచి మండల అధికారులపై జిల్లా అధికారులు పిర్యాదులు వెళ్ళాయి. దీంతో స్పందించిన జిల్లా అధికారులు మండల మండల అధికారులు పై సీరియస్ అయినట్లు సమాచారం. జిల్లా అధికారుల ఆదేశాలు తో మండల యంత్రాంగం ఆఘమేఘాలపై అప్రమత్తమైనట్లు తెలిసింది. ఇందులో భాగంగానే శుక్రవారం అధికార యంత్రాంగం కొర్లాం పంచాయతీ తో పాటు విద్యుత్ అంధకారంలో ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా పురుద్ధరణకు చర్యలు చేపట్టినట్లు తెలిసింది.

## అనుమతి లేకుండా బాణాసంచా డంపు చేస్తే కేసులు

**– ఎస్సై నవీన్ పడాల్**



**లక్కవరపుకోట, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** రానున్న దీపావళి పురస్కరించుకొని ఎవరైనా అనుమతులు లేకుండా ముందస్తుగా బాణాసంచా సామాగ్రిని తెచ్చి ఇంటిలో లేదా గోడౌన్లలో దాచినట్లయితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పాడాల్ హెచ్చరిక జారీ చేశారు ముందస్తుగా అనుమతి లేకుండా ఇలా డమ్ చేయడం వల్ల ఏమైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే వారితో పాటు ఆ చుట్టుపక్కల వారి కూడా పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా ఉన్నత అధికారులు ఆదేశంతో శుక్రవారం గతంలో ఎవరైతే బాణాసంచి అమ్మారో వారి ఇళ్ళను ముందస్తుగా తనిఖీలు చేసి బైండోవర్ చేయడమైనదని ఎస్ఐ తెలిపారు అనుమతి లేకుండా బాణాసంచా సామాగ్రి డంపు చేయడంతో పాటు దీపావలి సందర్భంగా బాణాసంచా అమ్మ కాలు చేస్తూ పట్టుబడినా కేసులు తప్పని తెలిపారు.

## సూపర్ జీఎస్టీపై విస్తృత అవగాహన కల్పించాలి



**రామభద్రపురం, అక్టోబర్ 3 (మేజర్ న్యూస్) :** సూపర్ జీఎస్టీపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని వాణిజ్య పన్నుల శాఖాధికారి ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు. మండల అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం ఆయన మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఎంతో భారం తగ్గిందని అన్నారు. ముఖ్యంగా రైతులకు ట్రాక్టర్లు, స్ప్రేయర్లు, స్పింక్లర్లు యంత్ర పరికరాలపై 18 శాతం వరకు జీఎస్టీ తగ్గిందని అన్నారు. వీటితోపాటు ఇంకా ఎన్నో రకాల వస్తువులపై కూడా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ భారాన్ని తగ్గించిందని తెలిపారు. ఈ సమావేశంలో డీఎల్డీవో కిరణ్కుమార్, ఎంపీడీవో రత్నం పాల్గొన్నారు.




## జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు మరింత ఊరట..



**శ్రీకాకుళం, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** జీఎస్టీ తగ్గింపు ద్వారావిజన్ 2047 సాకారం వ్యాపార వర్గాలు తగ్గింపు జిఎస్టి వివరాలు వినియోగదారులకు తెలియజేయాలి వర్తకులు అందరూ విధిగా తగ్గింపు జిఎస్టి అమలు చేయాలి కేవలం రెండు రెండు స్లాబ్ ల ద్వారా మాత్రమే జీఎస్టీ చెల్లింపు అనేక నిత్యవసర వస్తువులు, మెడికల్ మందులు , ఇన్సూరెన్స్ వినియోగదారులకు భారీ ఊరట అని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా వినియోగదారులకు మరింత మేలు చేకూరుతుందని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీకాకుళం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన జిఎస్టి అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీ ను కేవలం రెండు స్లాబులకే పరిమితం చేయడం ద్వారా వినియోగదారులకు మరింత మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. కేవలం 5% 18 పెర్సెంట్ జిఎస్టి లు మాత్రమే ఇప్పుడు ఉన్నాయని తద్వారా అనేక నిత్యవసర వస్తువులకు జీరో పర్సెంట్ జిఎస్టి కల్పించారని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, వ్యాపారస్తులు తగ్గింపు జిఎస్టి వివరాలను విధిగా వాణిజ్య కేంద్రాల ముందు ప్రదర్శన చేసి వినియోగదారులకు తెలియజేయాలని కోరారు. తగ్గింపు జిఎస్టి ద్వారా మరింత ఆదాయం పెరిగి సామాన్యులు మరింత అభివృద్ధి చెందింది ఎందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు సాఫల్యతకు తగ్గింపు జీఎస్టీ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల వ్యాపారస్తులు తగ్గింపు జిఎస్టి అవగాహన సదస్సులలో పాల్గొనేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిఎస్టి అవగాహన సదస్సుల విజయవంతానికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని వ్యాపారస్తులకు తెలియజేస్తూ అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిఎస్టి నోరల్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ జీఎస్టీ అధికారులు, పరిశ్రమల శాఖ ఏడి, డ్రగ్ ఎడి, ఏడి హ్యాండ్లూమ్స్, కార్మిక శాఖ కమిషనర్, రఘు అసోసియేషన్ ప్రతినిధులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, ఫిదా మెడికల్ షాపుల ప్రతినిధులు, పలు వ్యాపార వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చైతన్యే మీ ఎమ్మెల్యే అభ్యర్థి...

**- జగన్ ను ఒప్పిస్తా ...**

**- పార్టీ సేవకు తాను..**

**- నియోజకవర్గ సేవకు చైతన్య.**

**- జిల్లా వైసీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్..**



**నరసన్నపేట, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గం రాజకీయంగా చైతన్యవంతమైనది. ఎన్నో ఏళ్లుగా ధర్మాన కుటుంబాన్ని ఆదరిస్తూ వస్తున్న పరిణామక్రమంలో నియోజకవర్గంలో మరో రాజకీయ మార్పు సంభవించింది. తాను ప్రత్యక్ష రాజకీయాలనుంచి తప్పుకుంటూ తన కుమారుడు యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్యకు నరసన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయించేందుకు వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ రంగం సిద్ధం చేస్తున్నారు. విజయదశమి సందర్భంగా నియోజకవర్గంలో ప్రారంభించిన కార్యకర్తలతో కృష్ణ చైతన్య కార్యక్రమంలో ఇకపై వైసీపీ నరసన్నపేట నియోజకవర్గ బాధ్యతలు అన్నీ కృష్ణ చైతన్య చూస్తారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కృష్ణ చైతన్య పోటీ చేస్తాడు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డిని ఒప్పించి నరసన్నపేట నియోజకవర్గ టికెట్ ను చైతన్యకి ఇప్పించేందుకు కృషి చేస్తానని, తాను మాత్రం పార్టీ సేవకు అంకితం అవుతానని, జగన్మోహన్ రెడ్డి తో కలిసి ప్రయాణం చేస్తానని, కృష్ణం దాస్ స్వయంగా ప్రకటించారు. దీంతో నియోజకవర్గ నేతల్లో కొత్త ఉత్సాహం ఉరకలెత్తింది. యువనేత కృష్ణ చైతన్య ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్నారు. గత పది సంవత్సరాలుగా ప్రత్యక్ష రాజకీయాలలో తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. అందరినీ చిరునవ్వుతో పలకరిస్తూ యోగక్షేమాలు అడుగుతూ ముందుకు సాగుతున్నారు. నియోజక వర్గంలో చిన్న కార్యకర్త నుండి పెద్ద నాయకుడి వరకు పేరుతో పిలిచే చనువు ఏర్పడిందంటే చైతన్య రాజకీయ పరిణితి చెప్పనక్కర్లేదు. విజయదశమి సందర్భంగా నడగాం గ్రామంలో "కార్యకర్తలతో కృష్ణ చైతన్య " కార్యక్రమాన్ని ప్రారంభించారు. 140 పంచాయితీలను 70 క్లస్టర్లుగా విభజించి ప్రతిరోజు కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి పార్టీని నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకెళ్లేందుకు కృష్ణచైతన్య వ్యూహరచన చేశారు. దానిని గత రెండు రోజులుగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. గత ఎన్నికలలో ఓటమితో వైసీపీ కార్యకర్తలలో ఏర్పడిన నిరుత్సాహము పటాపంచలు అయింది. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అంటూ, గతంలో జరిగిన పొరపాట్లు జరగవని, కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని, ఏ కార్యక్రమం చేసినా గ్రామీణ కార్యకర్తకు మొదటి సమాచారం అందించి వారి నిర్ణయం ప్రకారమే ముందుకు సాగుతామని, రాబోయే జగనన్న పాలనలో కార్యకర్తలకు పెద్దపీట వేస్తామని చైతన్య కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపుతున్నారు. నడగాం, కంబకాయ, బొద్దాం గ్రామాల్లో నిర్వహించిన వైసిపి పార్టీ కార్యక్రమాలు విజయవంతమయ్యాయి. రాబోయే రోజుల్లో కృష్ణ చైతన్య నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించనున్నారు. గ్రామ కమిటీల పునర్నిర్మాణము, పార్టీ పటిష్టతపై తనదైన శైలిలో, అధిష్టానం ఆదేశాలతో ముందుకు సాగుతున్నారు. 2029 ఎన్నికలలో నరసన్నపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగి ప్రత్యర్థులకు తన సత్తా చాటాలనే బలమైన నిర్ణయంతో పార్టీ కార్యక్రమాలను యువనేత ముందుకు తీసుకెళ్తున్నారు.



## కార్యకర్తలే వైసిపి పార్టీకి పునాదులు..

**: యువ నాయకుల కృష్ణ చైతన్య..**

**నరసన్నపేట, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం బొద్దాం – రెహమానుపురం –కోడూరు క్లస్టర్ పరిధి బొద్దాం గ్రామం కార్యకర్తలతో కృష్ణచైతన్య అనే కార్యక్రమం లో పాల్గొన్న యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య . కృష్ణచైతన్య మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పునాది అని గ్రామ కమిటీ లో అందరి కార్యకర్తలను భాగస్వాములను చేసి పార్టీ మరింత పటిష్టంగా ఉండడానికి మీరందరూ కూడా బలాపేతం చేయాలని కోరారు . 2029లో మళ్లీ సీఎం గా జగన్మోహన్ రెడ్డి ని చూసేవరకు ప్రతి కార్యకర్త పార్టీ కోసం శ్రమించాలని అన్నారు . అలాగే ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు సాలిన నగేష్ కుమార్ , మండల యూత్ అధ్యక్షులు రెంటికోట త్రినాధరావు, మండల బూత్ కమిటీ అధ్యక్షులు చింతాడ ఉమా మహేశ్వరరావు , మండల ఉప అధ్యక్షులు రావాడ అప్పన్నరాజు, సర్పంచ్లు సనపల సోమేశ్వరరావు , ఎంపిటిసి పైల మల్లేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి దుర్రు అచ్చయ్య, మాజీ ఎంపిటిసి మార్పు విజయ్, చింతాడ భీమరావు, చింతు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అన్న సమారాధన లోనే..ఆధ్యాత్మిక భావాలు

**పలాస, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** అన్న సమాధారాధనలోనే..ఆధ్యాత్మిక భావాలు ఇమిడి ఉంటాయని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దువ్వాడ శ్రీధర్ బాబా అభిప్రాయపడ్డారు.షిరిడి సాయిబాబా 107 వ పుణ్య తిథి మహోత్సవం గురువారం పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి పలాస శివాజీ నగర్ లో వెలిసిన షిరిడి సాయి బాబా మందిరంలో అలయ ధర్మకర్త,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, నిత్య అన్నదాత దువ్వాడ శ్రీధర్ (బాబా) నేతృత్వంలో వైభవంగా జరిగాయి.ఉత్సవాలలో భాగంగా బాబా వారికి క్షీరాభిషేకం,చెరుకు రసంతో విశేష అభిషేకం నిర్వహించారు.లోక కళ్యాణార్థం ఆలయ ప్రధాన అర్చకులు వాయునందన శర్మ, వేద పండితుల మంత్రోచ్చారణాల నడుమ సాయినాథ,మృత్యుంజయ హోమం నిర్వహించారు.వేకువ జాము నుంచి కుండ పోత వర్షం కురుస్తున్న గాని మధ్యాహ్నం భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి షిరిడి సాయినాధుని దర్శించుకుని,అన్నసమారాధనలో



పాల్గొని ఆధ్యాత్మిక వారధిగా నిలిచారు.ఈ సందర్భంగా షిరిడి సంస్థాన్ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్ (బాబా)మాట్లాడుతూ.. తాము ప్రతి ఏటా సాయినాధుని పుణ్య తిధి మహోత్సవాలను వైభంగా నిర్వహిస్తున్నామని అన్నారు.తొలత ఆలయ మర్యాదలతో అతిధులకు స్వాగతం పలికారు.మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరిగిన తర్వాత,సాయంత్రం లలిత సహస్రనామ పారాయణం,లక్ష్మీ సహస్రనామ పారాయణం జరిగింది.భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అన్నాభిషేకానికి వచ్చి అన్న ప్రసాదం స్వీకరించిన భక్తులకు,సాయి సేవకులకు దువ్వాడ శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దువ్వాడ అన్నాజీ రావు,ఆర్. శంకర్,ఆర్టీసీ శ్రీనివాస్,కృష్ణ డాక్టర్,సుబ్బిరెడ్డి, సాయి వర్ధన్,కొర్ల దుర్యోధన,మార్పు శ్యామ్, తిరునగరి శ్రీనివాస్,తారకేశ్వరరావు,ధర్మాపు గణపతి,కళ్యాణం శంకర్,బరాటం సత్యం, బరాటం వెంకటరమణ,సనపల జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

**- కలెక్టర్లను ఆదేశించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు**




**శ్రీకాకుళం, అక్టోబరు 3, మేజర్‌న్యూస్:** జిల్లాలో నదీ పరీవాహక ఉన్న ప్రాంతాల్లో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్షం నష్టంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నుండి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న నాగావళి, వంశధార, బహుదా, మహేంద్రతనయ నదుల నుండి ఎలాంటి ప్రమాదం లేదని చెప్పారు. వంశధార నుండి గొట్టా బ్యారేజికి 1.4 లక్షల క్యూసెక్కులు నీరు వచ్చిందని, నాగావళి నదికి తోటపల్లి బ్యారేజికి 44 వేల క్యూసెక్కుల నీరు వచ్చినట్లు వివరించారు. మండల, నియోజక వర్గ ప్రత్యేక అధికారులను నియమించడమైనదని, వారు రాత్రి అక్కడే ఉండి విధులు నిర్వహిస్తూ అప్రమత్తంగా ఉన్నట్లు చెప్పారు. ఒరిస్సా రాష్ట్రంలోని మన ప్రక్కన ఉన గంజాం జిల్లా కాశీనగరం నుండి వర్షం నీరు వస్తోందని, ఒరిస్సా రాష్ట్రం అధికారులతో మాట్లాడినట్లు చెప్పారు. నదీ పరీవాహక ప్రాంతంలో ఉన్న గ్రామ ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడమైనదని, అక్కడ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడమైనదని, పారిశుధ్యం కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. బహుదానది, మహేంద్రతనయ నదుల నుండి ఎలాంటి ప్రమాదం లేదని పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో వర్షాలకు విద్యుత్ స్తంభాలు నేల కూలగా తక్షణమే వాటిని పునరుద్ధరించినట్లు చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో వర్షాలకు చెట్లు కూలగా ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా పడిపోయిన చెట్లను తక్షణమే తొలగించినట్లు వివరించారు. వ్యవసాయ భూములు ప్రస్తుతం 9 వేల ఎకరాలు వరకు ముంపుకు గురైనట్లు చెప్పారు. ఎస్డీఆర్ఎఫ్ టీంలను సిద్ధం చేసి ఉంచినట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి 24 అక్కడ పనిచేసే విధంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలో ఎలాంటి సంఘటనలు జరగలేదని ముఖ్యమంత్రికి కలెక్టర్ వివరించారు. గురువారం రాత్రి కొన్ని ప్రాంతాల్లో తాను స్వయంగా వెళ్లి పరిశీలించినట్లు పేర్కొన్నారు.

# బేకరీ నిర్వాహకుల పై ఫుడ్ సేఫ్టీ సవతి ప్రేమ..?

**(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)**

స్థానిక ఎమ్మెల్యే షాడో నేతలు..నాయకులు, అధికారుల అండదండలతో ఆనందపురం మండలం, వేములవలస గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ బాలాజీ స్వీట్స్ బేకరీ నిర్వహణ యదేచ్ఛగా కొనసాగుతుంది!! కొన్నాళ్లగా ఈ ప్రాంతంలో ఈ బేకరీ నడుస్తుంది. మొదట్లో ఎటువంటి అనుమతులు లేకుండా ఈ బేకరీ అడ్డుగోలుగా ప్రారంభించి, ప్రజల నుంచి వ్యాపారం పేరుతో బాగా డబ్బులు గుంజు తున్నారేనే బహిరంగంగా ఆరోపణలు ఉన్నాయి! తర్వాత స్థానిక ఎమ్మెల్యే షాడో నేతల మద్దతుతో బేకరీ వ్యాపారాన్ని అంచలంచెలుగా ప్రారంభించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎటువంటి ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా ఈ బేకరీ నిర్వహిస్తుండటమే ఇప్పుడు పలు వివాదాలకు కారణం అవుతుంది. ఈ బేకరీ నిర్వాహకులు నియమ నిబంధనలకు తూట్లు పొడుస్తూ అక్రమ పద్ధతిలో తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నారు. స్థానికుల కే కాదు అక్కడ ఉండే స్థానిక నాయకులకు అలాగే స్థానిక అధికారులకు ఈ బేకరీ పేరిట నిర్వహిస్తున్న తతంగం అంతా తెలుసు. కానీ నిర్వాహకులకు భయపడి ఎవరు కూడా నోరు మెదపడం లేదు. అలా గట్టిగా నిలదీసి అధికారులను అలాగే స్థానిక రాజకీయ నేతలను బేకరీ నిర్వాహకులు డబ్బుతో కొనేస్తున్నారు. ఇక వీళ్లు కూడా నిర్వాహకులకే వంత పాడుతున్నారు. కొందరు స్థానికులు మాత్రం సంబంధిత అధికారులకు బేకరీ వర్గాల వల్ల ఏర్పడుతున్న ఇబ్బందుల గురించి ఫిర్యాదులు చేయడం జరిగింది. స్థానిక మండల అధికారులు కానీ అలాగే తహసిల్దార్ కానీ ఎవ్వరు కూడా ఈ వ్యవహారంపై నోరు మెదపడం లేదు. బేకరీ నిర్వాహకులపై చర్యలు తీసుకునేందుకు భయపడుతున్నారు. ఆ బేకరీ వద్దకు వెళ్లాలంటేనే వాళ్ళ కాళ్లు గజగజ వణుకుతున్నాయి. అధికారులకు ఎందుకంత భయం అనేది అర్థం కావడం లేదు. నిలవపదార్థాలను ఎక్కడ తరుచుగా విక్రయిస్తూ ఉండటం వల్ల స్థానిక ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. కొందరు దీర్ఘ రోగాల మారిన పడుతున్నారు. పాడైన పదార్థాలు తినడం వలన కొందరు వాంతులు విరోచనాలతో బాధపడుతుంటే మరి కొందరు కడుపునొప్పితో బాధపడుతున్నారు. కొందరికి తల తిరగడం, తిన్నది జీర్ణం కాకపోవడం, ఊపిరితిత్తుల సమస్యలు, నీరసం, కాళ్లు చేతులు నొప్పులు వంటివి వస్తూ ఉన్నాయి. కొందరు బాధితులు దీనిపై కూడా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. అసలు తాసిల్దార్ అయితే ఆ బేకరీ చుట్టుపక్కలకు వెళ్లడానికి ఆ నిర్వాహకులను నిలదీయడానికి అస్సలు సాహసించడం లేదు. తాసిల్దార్ ఎందుకు భయపడుతున్నాడో అర్థం కాని పరిస్థితి.ఈ బేకరీ నిర్వహణ వలన స్థానికులు చాలామంది ఇబ్బందులు పడుతుంటే అధికారులు చోద్యం చూస్తూ ఉండటం విమర్శలకు తావిస్తుంది. తమను గట్టిగా నిలదీసే అడిగిన ప్రతి వారిని కూడా నిర్వాహకులు డబ్బుతో కొనేయడం వల్ల ఎవరు కూడా వారిని ప్రశ్నించే సాహసం చేయడం లేదు. దీనికి తోడు పాడైన ఆహార పదార్థాలు అధిక ధరలకు వ్యక్రయిస్తూ ఒకపక్క సొమ్ము చేసుకుంటున్నారు.మరోపక్క బేకరీ నుంచి వచ్చే వ్యర్థాలను జనావాస ప్రాంతాలలోకి విడిచి పెడుతూ కాలుష్యానికి కారణం అవుతున్నారు. స్థానిక రాజకీయ నేతలు అండదండలతో బేకరీ నిర్వాహకులు మరింతగా రెచ్చిపోతున్నారు. అధికారుల సహకారంతో తమ అక్రమ వ్యాపారాన్ని సక్రమంగా కొనసాగిస్తూ ప్రజల జేబులను గుల్ల చేస్తున్నారు. సరైన అనుమతులు తీసుకోకుండా ఒక గోడౌన్ నిర్వహిస్తూ అక్కడ ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారు. తమ వ్యాపార సామ్రాజ్యాన్ని కూడా అక్రమ పద్ధతుల విస్తరిస్తూ తాము తయారు చేస్తున్న పదార్థాలను అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తుండటమే కాక వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. తాసిల్దార్ కానీ స్థానిక ఎమ్మెల్యే కానీ జిల్లా కలెక్టర్ కానీ ఎవరూ తమను ఏమి చేసింది లేదంటూ ఉన్నత అధికారులను అవమానించే విధంగా బేకరీ నిర్వాహకుల మాట్లాడుతూ ఉండటం పలు విమర్శలకు తావిస్తుంది. స్థానిక రాజకీయ నాయకులు పట్ల వీరు కూడా హేళనగా మాట్లాడుతున్నారు. తమ వ్యాపారంతో ఆర్థికంగా బాగా నిలదొక్కుకోవడంతో నిర్వాహకులు ఎవరిని ఖాతరు చేయడం లేదు. ఈ బేకరీలో విక్రయించే పదార్థాల తయారీ చేసే క్రమంలో విడుదల చేస్తున్న వ్యర్థాల వల్ల ఆ చుట్టుపక్కల ప్రాంతం కాలుష్య కోరల్లో చిక్కుకుంది. సుమారు 3000 జనాభాకు పైగా ఇక్కడ నివసిస్తున్నారు. వీరంతా బేకరీ వ్యర్థాల కారణంగా ఇబ్బందులకు గురవుతున్నారు. వేములవలస జంక్షన్ లో ఉన్నటువంటి శ్రీ బాలాజీ స్వీట్స్ బేకరీ ఎప్పటినుంచో ఇక్కడ వ్యాపారాలు ను చిన్న చిన్న బ్రాంచీలతో సాగిస్తున్నారు. అయితే ఈ బేకరీల్లో నాణ్యత లోపిస్తుందని, ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలకు వచ్చినప్పటికీ వారిని మభ్యపెట్టి తనిఖీలు నిర్వహించకుండా పంపేస్తున్నారని తెలుస్తుంది. తనిఖీలు కొచ్చిన అధికారులు నిర్వాహకుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని సదరు బేకరీ వల్ల ప్రజలకు ఎటువంటి నష్టం లేదంటూ చెబుతున్నారు.బేకరీ నిర్వాహకులను కాపాడేందుకు స్థానిక అధికారులు తమ పూర్తి సహాయ సహకారాలు అందజేస్తున్నారు. స్థానిక నాయకులైతే ఎవరికి భయం, తహసిల్దార్ అయితే ఎవరికి భయం, స్థానిక ఎమ్మెల్యే అయితే ఎవరికి భయం? ఎవ్వరు కూడా తమను చేసేదేమీ లేదు అంటూ ఆ బేకరీ నిర్వాహకులు బహిరంగంగానే వెటకారంగా మాట్లాడుతున్నారు. ప్రభుత్వ అధికారులను, ప్రజాప్రతినిధులను అవమానపరిచే విధంగా హేళన చేస్తూ మాట్లాడుతున్నారు. బేకరీ నిర్వాహకులు అంతగా ఎలా మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఈ బేకరీ పై దృష్టి సారించి ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# స్వర్ణాభరణ అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు

**విశాఖపట్నం, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం మేజర్ న్యూస్ విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని కనకమహాలక్ష్మి అమ్మవారు స్వర్ణభరణాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానంలో అమ్మవారికి ముందుగా విశేష పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వర్ణభరణాలతో అలంకరించి స్వర్ణ పుష్పార్చన చేశారు. అలాగే వివిధ రకాల పండ్లతో అమ్మవారిని అలంకరించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తుల తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# కూటమితో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానం

**మొదటిపేజీ తరువాయి**

అధికారం కోల్పోయిన తర్వాత కూడా రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతూ సైకో యిజాన్ని ప్రదర్శిస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం 15 నెలల్లో రూ. 12 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధిపరంగా అగ్రస్థానంలో నిలపడాన్ని జీర్ణించుకోలేక ప్రతిష్టాకరమైన ప్రాజెక్టులను అడ్డుకునే కుట్రలు చేస్తోంది. పెట్టుబడుల ఆకర్షణలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారు సింగపూర్ పర్యటనకు వెళ్లినప్పుడు ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టవద్దంటూ మురళీకృష్ణ అనే వ్యక్తి ద్వారా సింగపూర్ ప్రభుత్వానికి ఈ మెయిల్స్ పంపారు. విశాఖలో టీసీఎస్ సంస్థకు ఎకరా 99 పైసలకే ఇచ్చారని వైసీపీ బినామీలతో హై కోర్టులో కేసు వేయించి.. న్యాయమూర్తి గారితో మొట్టికాయలు తిన్నారు. టీసీఎస్ భవనాలు పూర్తయ్యాయి. త్వరలోనే ప్రారంభం కానున్నాయి. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు.. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారి కృషి వల్ల విశాఖకు వచ్చిన ఆసియాలో అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ కు ఇప్పుడు మోకాళ్లు అడ్డుపెట్టే ప్రయత్నాలు మొదలుపెట్టారు. వైసీపీ అధికారంలో ఉండగా కీలక పదవిలో ఉన్న ఐ.ఎ.ఎస్. ఒకరు ఆనందపురం, భీమిలి, పద్మనాభం, పెందుర్తి పరిసర ప్రాంతాల్లో 300 ఎకరాలకు పైగా డి. పట్టా భూములకు అడ్వాన్సులు ఇచ్చి భారీ కుంభకోణానికి తెర తీశారు. రైతుల నుంచి 200 ఎకరాల భూసేకరణ పూర్తి కావచ్చిన సమయంలో సదరు ఐ.ఎ.ఎస్. కు బినామీగా ఉన్న వ్యక్తి రైతులకు తెలీకుండా వారి పేర్లతో కోర్టులో కేసు వేశారు. ఇందులో మరణించిన రైతు పేరు కూడా చేర్చడంతో వారి కుట్ర బహిర్గతమైంది. ప్రభుత్వ మార్కెట్ రేటు ఎకరానికి రూ. 17 లక్షలు ఉన్నప్పటికీ, రైతుల అభ్యర్థన దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి గారు ఆ ధరను రూ.20 లక్షలకు పెంచారు. ఈ మొత్తానికి రెండున్నర రెట్లు అంటే ఎకరానికి రూ. 50 లక్షలు పరిహారంగా అందిస్తాం. రైతులకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు.. ఉపాధి కోసం షాపింగ్ కాంప్లెక్స్ లో షాపులు, ఇళ్ల నిర్మాణానికి 3 సెంట్ల స్థలాన్ని ఇవ్వడానికి కూడా ముఖ్యమంత్రి గారు అంగీకరించారు. రూ. 55 వేల కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన గూగుల్ డేటా సెంటర్ తో విశాఖపట్నం ఐటీ ముఖచిత్రమే మారిపోతుంది. హైదరాబాద్ లోని మాదాపూర్ లాగా తర్లువాడ పరిసరాలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయి. వైసీపీ నేతలు ఎన్ని కుట్రలు చేసినా.. ఎన్ని అవాంతరాలు సృష్టించినా.. ప్రజల ఆశీర్వాదంతో గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కావడం ఖాయం. టీసీఎస్.. కాగ్నిజెంట్.. అదానీ డేటా సెంటర్.. సత్వా.. సిఫీ.. యాక్సెంచర్.. వంటి దిగ్గజ సంస్థలు ఇప్పటికే విశాఖలో కార్యకలాపాల కోసం రంగం సిద్ధం చేసుకున్నాయి. ఐటీ సంస్థలకు విశాఖ గమ్యస్థానం కాబోతోంది. పరిపాలన రాజధాని పేరుతో అయిదేళ్లు కబుర్లతో కాలక్షేపం చేసిన జగన్మోహన్ రెడ్డి రుషికొండపై ఏడాదికి రూ.7 కోట్ల ఆదాయాన్ని తెచ్చే రిసార్ట్స్ ను కూలగొట్టి.. రూ. 450 కోట్ల ప్రజా ధనంతో ప్యాలెస్ కట్టడం తప్ప విశాఖకు ఏ ప్రాజెక్టును తేలేదు. విశాఖ అభివృద్ధికి అడుగడుగునా అడ్డు తగులుతున్న జగన్మోహన్ రెడ్డికి విశాఖలో అడుగు పెట్టే అర్హత లేదు. అభివృద్ధికి చంద్రబాబు నాయుడు గారు బ్రాండ్ అంబాసిడర్ కాగా.. అరాచకాలకు, కుట్రలకు బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్ రెడ్డి అని మరోసారి నిరూపితమైంది.

# టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 4 వినతులు

**- జీవీఎంసీ సిటీ ప్లానరు కె.ధనుంజయరెడ్డి.**



**విశాఖపట్నం, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ లో 04 వినతులు వచ్చాయని జీవీఎంసీ సిటీ ప్లానరు కె.ధనుంజయరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీలుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 04 వినతులు స్వీకరించడం జరిగినదని , అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 01, 3వ జోన్ కు 02, 4వ జోన్ కు 01 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను/ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించామన్నారు. పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫారం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

# నేడు విశాఖ జెడ్పి సర్వసభ్య సమావేశం

**విశాఖ సిటీ, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** నేడు విశాఖపట్నం జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు సిఇఓ పి నారాయణ మూర్తి తెలిపారు. సమావేశం చైర్ పర్సన్ అధ్యక్షత వహిస్తారని ఆయన పేర్కొన్నారు. సమావేశం స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో శనివారం ఉదయం 10.30 గంటల నుంచి కొనసాగుతుందనుందన్నారు. సమావేశానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. సభ్యులు, అధికారులు భాగస్వామ్యమై విజయవంతం చేయాలని కోరారు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, ఎంపీపీలు, అధికారులు సమావేశాలకు హాజరుకావాలని నారాయణ మూర్తి కోరారు.

# ఘనంగా బాబా ఆలయంలో దీపారాధన

**ఆరిలోవ, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 12వ వార్డులో గల షిరిడీ సాయిబాబా ఆలయంలో 107వ సంవత్సర మహా సమాధిని పురస్కరించుకొని శ్రీ నార్త్ షిర్డీ సాయిబాబా ఆలయం లో భక్తులచే 9వేల దీపాలతో 31వ దీపారాధన కార్యక్రమం కనువిందు గా జరిగింది.ముందుగా సుప్రభాత సేవ,కాకడ హారతి, పాలాభిషేకం, విశేషపూజా కార్యక్రమములు,మధ్యాహ్న హారతి అనంతరం అన్నసమారాధన తదుపరి సాయినామ సంకీర్తన



జరిగాయి.మధ్యాహ్నం గం? 2-31 బాబా మహా సమాధి చెందిన సమయం సందర్భంగా నార్త్ షిర్డీ సాయిబాబా మందిరంలో మౌన ప్రార్ధన,పల్లకీ మహొత్సవము జరిగింది.అనంతరం సాయినామంతో 9000 ప్రమిదలతో అఖండ దీపారాధన కార్యక్రమాన్ని ఏ యు రిటైర్డ్ డిప్యూటీ రిజిస్టర్ గవరరాజు,డాక్టర్ పెర్మల్క్ దంపతులు మొదటి దీపం వెలిగించి ప్రారంభించారు. రాత్రి 9 గంటలకు శేజారతి, పవళింపుసేవ, మహాప్రసాద వితరణతో కార్యక్రమం ముగిసింది.ఆలయ చైర్మన్ ట్రస్టీ వానపల్లి అప్పారావు ఆధ్వర్యం లో ఆలయ పురోహితులు నగేష్ శర్మ,ప్రభాస్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.




## రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ జరగాలి

**ఈ-పంట, ఈ-కెవైసి నమోదు నూరుశాతం పూర్తి చేయాలి**

**: జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ సీజన్ 2025-26 లో జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ లక్ష్యంగా పటిష్టమైన ప్రణాళికలతో ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రానున్న ఖరీఫ్ సీజన్ 2025-26 లో ధాన్యం సేకరణపై జిల్లా స్థాయి ధన్యం సేకరణ సమన్వయ కమిటీ సమావేశన్ని జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి తో కలెక్టర్ నిర్వహించారు. ధన్యం సేకరణ ముందస్తు ప్రణాళికపై నిర్వహించిన సమావేశంలో అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రైతులు ఎదుర్కోబోయే సమస్యలను అధికారులు ముందుగానే గుర్తించి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ లో ధాన్యంను తేమ శాతం ను అనుసరించి క్వింటాలుకు కామన్ రకమును రూ 2369 మరియు గ్రేడ్ ఏ రకమును రూ. 2389 ల చొప్పున ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ పి.జయంతి, జిల్లా పౌర సరఫరాల అధికారి కె వి ఎల్ ఎన్ మూర్తి, వీడియో కన్ఫరన్స్ ద్వారా అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీఓ లు, షేక్ అయిషా, వి వి రమణ, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ మోహన్ రావు, ఎఫ్ సి ఐ మేనేజర్ నరేష్ కుమార్ డి టి ఓ మనోహర్, తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

## మా రోడ్డు బాగుచేసి మా గ్రామ ప్రజల ప్రాణాలు కాపాడండి మహాప్రభువు



**అచ్యుతాపురం, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం మల్లవరం పంచాయతీ శివారు నరేంద్రపురం గ్రామానికి వెళ్లే రోడ్లను బాగు చేయండి మా గ్రామానికి వచ్చే రహదారి గుంతలు మహింగా మారింది రాత్రుల సమయంలో వాహనదారులు పడిపోవడం జరుగుతుంది కావున ఈ విషయంపై సంబంధించిన అధికారులు దృష్టి పెట్టి సమస్య పరిష్కారం చేయాలని నరేంద్రపురం గ్రామ ప్రజలు కోరుకుంటున్నాను .ఈ సమస్య పట్ల అధికారులు ప్రజా ప్రతినిధులు గాని కనీసం ఎవరో స్పందించట్లేదు ఎందుకంటే ఈ సమస్య ప్రజలకి ఉపయోగపడే సమస్య కాబట్టి నాయకులకు అధికారులకు ఈ సమస్య వల్ల లబ్ధి పందే విధంగా లేదు కాబట్టి ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ సమస్యని పరిగణలోకి తీసుకుంటున్నారు మీరు అధికారులు కానీ నాయకులు గాని ప్రతి ఒక్కరు ఈ సమస్యని పరిష్కరిస్తే ప్రజల్లో మీకు ఎప్పటికీ మర్చిపోని మంచి పేరు వస్తుందని గ్రామ ప్రజలు తెలిపారు మా గ్రామాల్లో ఎలక్షన్లు వస్తే తప్ప ఏ నాయకులు కనిపించని ఈ రోడ్ల వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని కావున అధికారులు దృష్టికి ప్రజాప్రతినిధులు వివరించి ఈ సమస్యను పరిష్కార దిశగా తీసుకువెళ్లాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునర్దించాలి



**పరవాడ, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు పరవాడ మండలం తానం గ్రామంలో గల భవన నిర్మాణ కార్మికుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునర్దించాలని డిమాండ్ చేశారు. సుమారు 7 సంవత్సరాలుగా సంక్షేమ బోర్డులో కార్మికులకు అందాల్సినటువంటి పథకాలను అమలు చేయలేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిలిపివేస్తూ 12 14 మెమోను జారీ చేసి, ఇసుక కొరత, కరోనాకాలం,నోట్ల రద్దు, కష్టకాలంలో కార్మికులు ఏ రకంగా మోసం చేసిందో. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సంక్షేమ పథకాలు అందిస్తామని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, కూటమి ప్రభుత్వం కూడా కార్మికులను మోసగిస్తుందని ఆరోపించారు. కోట్లాది రూపాయలు సంక్షేమ బోర్డులో ఉంటున్న ప్రభుత్వ అవసరాలకు ఉపయోగిస్తుంది తప్ప సంక్షేమ బోర్డులో సభ్యులుగా ఉన్న 32 రకాల నిర్మాణ కార్మికులకి ఎటువంటి సహాయం అందించలేదని అన్నారు. ఈ ఏడేళ్ల కాలంలో అనేకమంది కార్మికులు ప్రమాదాల కి గురై వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి అన్నారు. కార్మికులు పోరాడితే తప్ప సంక్షేమ బోర్డుని కాపాడుకోలేని పరిస్థితి దాపురించింది అన్నారు . ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి. చిరంజీవి, జి. సన్యాసిరావు, రొంగలి. కన్నం నాయుడు, పి.వీర్ నాయుడు, తిరునాద్, అప్పారావు, శ్రీను, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టి 2.0 లో వ్యవసాయ రంగానికి భారీ ఊరట

**: ఎండిఓ మహేష్**

**రావికమతం, అక్టోబర్ 3, మేజర్ న్యూస్:** వ్యవసాయ రంగానికి



జిఎస్టి 2.0లో భారీ ఊరట లభించిందని ఎండిఓ మహేష్ తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం జీఎస్టీ 2.0 లో వ్యవసాయ రంగానికి తగ్గిన టాక్స్ లపై అవగాహనకు అధికారులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ లకు 12 శాతం ఉన్న జిఎస్టి ని5 శాతానికి తగ్గించరన్నారు. ట్రాక్టర్ విడి విభాగాలు టైర్లకు 18 శాతం ఉన్న జిఎస్టి ని 5 శాతానికి తగ్గించారని తెలిపారు. దీనివలన వ్యవసాయ రంగంలో ఉపయోగిస్తున్న వివిధ వస్తువుల ధరలు గణనీయంగా తగ్గుతాయని వివరించారు. వ్యాపారులు తగ్గిన ధరలకు వస్తువులు విక్రయించని ఎడల తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## రింగ్ రోడ్డు భూదాతలకు పట్టాలు అందజేత

**స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



**నర్సీపట్నం, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం పట్టణ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం స్వచ్ఛందంగా తమ భూములను అందించిన జోగునాధునిపాలెం గ్రామానికి చెందిన 25 మందికి శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యామ్నాయ భూమి పట్టాలను పంపిణీ చేశారు. శుక్రవారం నర్సీపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, ప్రజా ప్రయోజనాల కోసం, ప్రాంత అభివృద్ధిని కాంక్షించి స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన గ్రామస్థుల త్యాగం ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు. వారి సహకారం వల్ల నర్సీపట్నం రింగ్ రోడ్డు ప్రాజెక్టు పనులు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఈ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే, నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలు ఇదే స్ఫూర్తితో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి విరమణ, ఎమ్మార్వో రామారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇటంశెట్టి సత్తిబాబు, భూములు ఇచ్చిన గ్రామస్థులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఎర్రవరం-దొప్పర్ల చెరువులలో అక్రమ మట్టి తవ్వకాలపై అధికారుల దృష్టి



**అచ్యుతాపురం, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలంలోని ఎర్రవరం, దొప్పర్ల గ్రామాల చెరువులలో మట్టి మాఫియా అక్రమ తవ్వకాలు కొనసాగుతున్నాయని స్థానికులు కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అనుమతులు లేకుండా రాత్రివేళల్లో మట్టి తవ్వి, ట్రాక్టర్లలో లోడ్లు వేసి కంపెనీలకు తరలిస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా మైనింగ్ అధికారి ఏజీ పురుషోత్తం, ఆర్ఐ శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలన నిర్వహించారు. అనంతరం ఎర్రవరం, దొప్పర్ల వీఆర్వోలతో సమావేశమై వివరాలు సేకరించారు. అధికారులు మాట్లాడుతూ – చెరువుల్లో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలను సీరియస్‌గా తీసుకుంటామని, నిర్ధారణ అయిన వెంటనే అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, సంబంధితులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ చర్యలతో గ్రామ ప్రజల్లో ఒక విశ్వాసం నెలకొంది. ఇకపై మట్టి మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## సూపర్ జిఎస్టి పై అవగాహన కార్యక్రమం



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** సూపర్ సేవింగ్స్-సూపర్ జీఎస్టీ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లిలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఏపీ హౌసింగ్ బోర్డు చైర్మన్ పి. గోవింద సత్యనారాయణ లతో పాటు కలిసి ట్రాక్టర్ ర్యాలీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ .ఈ కార్యక్రమంలో రైతులు, డీలర్లు, ఎఫ్‌పీఓలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# తుఫాన్‌కు నష్టపోయిన గిరిజన రైతులు



**గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 3 (మేజర్ న్యూస్) :** నిన్న కురిసిన అకాల వర్షానికి గుమ్మలక్ష్మీపురం మండలంలో మొక్క జొన్న పంట సుమారుగా 85 ఎకరాలు, దుడ్డుఖల్లు మరియు గాంద్ర, పెంగవ, కొత్తవలస, ఆమిటి గ్రామాలలో, 65 ఎకరాలకు నష్టం వాటిలినట్లు మండల వ్యవసాయాధికారి పి.శంకర్రావు తెలిపారు. ఈ మేరకు గిరిజన రైతులు రైతులు నష్ట పరిహారం అందించాలని కోరారు. ప్రాధమిక లెక్కల ప్రకారంగా పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ అధికారి శంకరరావు తెలిపారు.

# ఇదీ పాఠశాలేనండోయ్.!!

**- చిన్నపాటి వర్షానికి చెరువును తలపిస్తున్న వైనం - ఇప్పటికీ పూర్తికాని నూతన భవనం**





**గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 3 (మేజర్ న్యూస్) :** ఇది పాఠశాల అంటే ఆశ్చర్యంగా ఉంటుంది. చిన్నపాటి వర్షం పడితే చెరువును తలపిస్తున్న ట్టుగా ఉంటుంది. నీటతో మునిగి భయంకరంగా విద్యార్థులు కూర్చునేందుకు ఉంటుంది. ఇక్కడ నూతన భవనం నిర్మించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. కానీ ఆ భవనం నేటికీ పూర్తికాలేదు. ఇది గుమ్మలక్ష్మీపురం మండలం, ఇరిడి పంచాయతీలో,ఇరిడి గ్రామంలో ఉన్న పాఠశాల భవనం పరిస్థితి. వివరాల్లోకి వెళ్తే...గాలి, వర్షాలు వస్తే పాఠశాల పరిస్థితి ఎలా వుందో చూస్తే తెలుస్తుంది. ఈ గ్రామంలో సరైన పాఠశాల లేక, చెట్టు క్రింద చిన్న రేకు షెడ్ లో 56 మంది పిల్లలు చదువుతున్నారు. ఏమైనా దురదృష్టవశాత్తు పిల్లలు రేకు షెడ్ లో ఉన్నప్పుడు గాలి వర్షం వచ్చినప్పుడు, రేకు షెడ్ పైన ఉన్న చెట్టు కొమ్మలు పడితే, షెడ్ క్రింద ఉన్న పిల్లలు పరిస్థితి ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. దానికి బాధ్యత ఎవరనీ అంటున్నారు. పిల్లలు తల్లిదండ్రులు, గ్రామస్తులు పలుమార్లు అధికారులుకి చెప్పిన, మరియు వారు వచ్చి చుసిన కూడ ఇంతవరకు నూతన భవనం పనులు పునాదుల్లోనే ఉండిపోయాయి. ఈ మేరకు విద్యార్థులను పాఠశాలకు పంపించాలంటే చాలా భయం వేస్తుందని, అదే సరైన పాఠశాల ఉంటే, పిల్లలు చదువుకోవడానికి చాలా బాగుంటుందనీ, తల్లిదండ్రులు కూడ పిల్లలకు పాఠశాలకు పంపించాలని ఆలోచన ఉంటుందన్నారు.ఇప్పటికైనా తమ గ్రామంలో నూతన పాఠశాల భవనాన్ని నిర్మించి గిరిజన విద్యార్థుల చదువుకు తోడ్పాటు అందిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# తోటపల్లిలో ఘనంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

**తోటపల్లి ఈవో వి.వి.సూర్యనారాయణ**

**ప్రధాన అర్చకులు అప్పలాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు**





**గరుగుబిల్లి, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్స వాలు (పవిత్రోత్సవములు) ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలు సందర్భంగా శుక్రవారం ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, బాలబోగం, మంగ లాశాసనములు,మండల మండపారాధనలు, విశేష హెూమములు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పవిత్రోత్సవములను ఈనెల 5వ తేదీ వరకు జరుగుతాయని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వివి సూర్యనారాయణ తెలిపారు.అదే విధంగా పవిత్ర మాలికలను రావివలస గ్రామానికి చెందిన రంపా వెంకటరమణమూర్తి, ప్రభావతి దంపతులు సమర్పించారన్నారు. పూజ సామాగ్రితో పాటు శ్రీస్వామివారు, అమ్మవార్లకు మరియు రుత్వికులకు దీక్షా వస్త్రములను ఆవాల కన్నయ్య, సింహచలమమ్మ దంపతులు, కోట మురళీధరరావు,శారద దంపతులు గులిపల్లి వెంకటేష్, సుమ దంపతులు సమర్పించారన్నారు.అదే విధంగా పూజా కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ వివి అప్పలా చార్యులు, వివి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నా మని ఈవో వి సూర్యనా రాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు, పెదారపు పోలిరాజు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా జీఎస్టీ తగ్గింపు

**- ప్రజలకు చేకూరే లబ్ధిపై అవగాహన కలిగించాలి - పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి**



**పార్వతీపురం, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ ద్వారా జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు చేకూరే లబ్ధిపై వారికి అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిఎస్టి శాఖ, పారిశ్రామిక శాఖ, చేనేత పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిఎస్టి ఎగ్జిబిషన్, వర్క్ షాప్, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థ,ఒక జిల్లా,ఒక ఉత్పత్తిపై అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 22, 2025 నుండి తగ్గించిన జీఎస్టీ వల్ల ప్రజలకు ఆర్థికంగా మేలు కలుగుతుందని అన్నారు. జిఎస్టి సంస్కరణలు 2.0 కార్యక్రమానికి విస్తృత ప్రచారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 25 నుండి ఈనెల 19 వరకు నిర్వహిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలందరికీ జీఎస్టీ రేట్ల తగ్గింపు వల్ల చేకూరే లబ్ధిపై వివిధ కార్యక్రమాల ద్వారా వారికి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జీఎస్టీ తగ్గింపుతో మారే ధరలపై దుకాణదారులకు అవగాహన కల్గించి తగ్గిన ధరలతోనే వస్తు విక్రయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. సామాన్యులు వాడే నిత్యావసర వస్తువులు టూత్ పేస్ట్,బ్రష్, సబ్బులు,పాలు మొదలైన వాటిపై గతంలో ఉండే 12-18 శాతం జీఎస్టీ ప్రస్తుతం 5 శాతానికి కేంద్ర ప్రభుత్వం తగ్గించిందని కలెక్టర్ అన్నారు. తగ్గించిన జీఎస్టీ వల్ల ప్రజలకు ఆదాయం చేకూరుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. వస్తు ఉత్పత్తిదారులకు సులభంగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం జీఎస్టీని 5 శాతం చేయడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థల్లో అవగాహన కలిగించి, వారు కూడా స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడానికి జీఎస్టీ తగ్గింపు అనేది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి శాఖ డిప్యూటీ కమీ షనర్ మరియు నోడల్ ఆఫీసర్ దేవిడ్ అనిల్ కుమార్, పార్వతీపురం సర్కిల్ సహాయ కమిషనర్ జి.లక్ష్మీ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఎం.వి. కరుణాకర్, జిల్లా చేనేత పరిశ్రమల శాఖ అధికారి ఎన్.వెంకటరమణ, జిల్లా కిరాణా మార్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు వాసుదేవ రాజు తదితరులు పాల్గొన్నారు.

# దేసూరిగెడ్డ వరద ఉధృతి... నీటి ముంపులో వరిపంట...

**- రావుపల్లిలో నీటిముంపులో దాదాపు 400 ఎకరాలు**

**- రైతులను ఆదుకోవాలి... పంచాయతీ సర్పంచ్ మహేష్**

**- నీటి ఉధృతి సమయంలో పరిశీలన చేయని వ్యవసాయ శాఖ**



**గరుగుబిల్లి, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని రావుపల్లి గ్రామం లోని దేసూరిగెడ్డ వరద ఉధృతికి వరి పంట ముంపునకు గురవ్వడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేసూరి గెడ్డ వరద ఉధృతికి వరి పంట పొలాలు నీటి ముంపునకు గురైనప్పటికీ వ్యవ సాయ శాఖ అధికారుల జాడలేదని పలువురు రైతులు అంటున్నారు.వరి పంట నీటి ముంపులో ఉండడంతో ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు తగు సూచనలు, సలహాలను అందజేయాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు ముంపులో ఉన్న వరి పంటలు పరిశీలిం చేందుకు రాకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.పూర్తిగా నీటి ఉధృతి తగ్గిన అనంతరం పరిశీలన చేస్తున్న వ్యవసాయ అధికారులు ఏమీ పంట నష్టం జరగలేదని ఉన్నతాధికారుల కు నివేదికలు అందజేస్తున్నారని దీంతో పంట నష్టం గురైనప్పటికీ తమకు ఏమీ పరిహారం అందడం లేదని రైతులు అంటున్నారు. అదే విధంగా ప్రస్తుతం వరి పంటలు నీటి ముంపులోనే ఉండడంతో ఎందుకు పనికి రాకుండా పోతాయని అన్న దాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రావుపల్లి గ్రామంలో దేసూరిగెడ్డ వరద ఉధృతికి దాదాపు 400 ఎక రాలు మేర పొట్ట దశలో ఉన్న పంట పొలాలు నీటిముంపులో ఉండడంతో ఎందుకు పనికి రాకుండా కుళ్ళి పోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పలు గ్రామాల్లో గురువారం కురిసిన భారీ వర్షంకు ఎగువ నుంచి నీరు అధికంగా రావడంతో దేసూరిగెడ్డ పొంగి ప్రవహిస్తూ ఉండ దంతో పంట పొలాలు నీటి ముంపునకు గురయ్యాయి. నీటి ముంపులో రెండు మూడు రోజులు ఉంటే వరి పంటలు ఉంటే పంట దిగుబడి బాగా తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయశాఖ జిల్లా అధికారులు పట్టించుకుని నీటిముంపులో ఉన్న వరి పంటలను పరిశీలించి ఆర్థికంగా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.ఇదిలా ఉండగా దేసూరి గెడ్డ అభివృద్ధి పనులు చేపట్టాలని పలు మార్లు అధికారులకు తెలియ జేసినప్పటికీ పట్టించు కోకపోవడంతో నీటి ఉధృతి సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) తెలిపారు. గెడ్డకు ఇరు వైపులా తుప్పలు, డొంకలు ఎక్కువగా ఉన్న కారణంగా నీరు ప్రవహించేందుకు ఇబ్బందులు ఎదురవుతుండడంతో పంట పొలాల్లో నీరు నిల్వ ఉంటుందని సర్పంచ్ మహేష్ పేర్కొన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని దేసూరిగెడ్డ అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.

# వ్యాపారస్తులపై ఈగ కూడా వాలనివ్వను : ఎమ్మెల్యే కిమిడి



**చీపురుపల్లి అక్టోబర్ 3 మేజర్ న్యూస్ :** చీపురుపల్లి శాసనసభ్యుడిగా కొనసాగినంత కాలం వ్యాపారులపై ఈగ కూడా వాలనివ్వనని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు స్పష్టం చేశారు. స్థానిక వైశ్య వర్తక సంఘం భవనంలో శుక్రవారం నిర్వహించిన జిఎస్టి సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వ్యాపారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వ్యాపారస్తులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా ప్రభుత్వం తన వంతు కృషి చేస్తుందని వ్యాపారస్తులకు హామీ ఇచ్చారు. చీపురుపల్లి నియోజకవర్గం లో ఉన్న వ్యాపారస్తులపై తాను ఇక్కడ ఎమ్మెల్యే గా ఉన్నంతవరకు ఈగ కూడా వాలనివ్వనని వ్యాపారస్తులకు హామీ ఇచ్చారు. అధికారుల నుంచి ఎటువంటి దాడులు కూడా ఉండబోవన్నారు. పేద మధ్య తరగతి వర్గాలకు కొనుగోలు చేసిన వస్తువులు మీద జి యస్ టి తగ్గించి సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్ డి ఎ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని చెప్పారు. 99 వస్తువుల కొనుగోలు మీద జి యస్ టి తగ్గించడంతో పాటు కొనుగోలు దారులకు ఆదా, వ్యాపారస్తులకు అధిక అమ్మకాలు జరుగడం ద్వారా ప్రభుత్వానికి కూడా ఆదాయం సమకూరుతుందన్నారు. గత నెలలో కొనుగోలు వస్తువులపై జి యస్ టి తగ్గడం తో దేశ వ్యాప్తంగా రూ.189 వేల కోట్ల వ్యాపారం జరిగిందని వివరించారు. ఒక నెల రోజుల్లో ఇంతటి ప్రగతిని సాధించడం మునుపెన్నడు వినలేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సలహాలు కూడా ఉపయోగ పడిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు తెలియజేయాలన్నారు. ఈ ఏడాదిలో లో శ్రీ అమ్మవారి జాతర బాగా జరపాలని, ఎవరు దగ్గర చందాలు వసూళ్లు చెయ్యవద్దని స్టానికి నాయుకులకు, ఆలయ కమిటీ నిర్వాహకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ గద్దె బాబురావు, టీడీపీ నియోజకవర్గ నాయకులు కె త్రిమూర్తుల రాజు, మండల పార్టీ అధ్యక్షులు రౌతు కామునాయుడు, జనసేన నియోజకవర్గ ఇంచార్జి విసినిగిరి శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా నాయకులు ఇప్పిలి నీలకంఠం, ముల్లు రమణ, నారాయణరావు, వైశ్య వర్తక సంఘం ప్రతినిధులు తంగుడు రామ కృష్ణ, నర్సింగారావు, గోవిందరావు, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ పి త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా సాగుతున్న సుందరీకరణ పనులు





**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 3:మేజర్ న్యూస్ :** విజయనగరం ఉత్సవాలు, పైడితల్లి అమ్మవారి జాతర నేపథ్యంలో నగరంలో జోరుగా సుందరీకరణ పనులు జరుగుతున్నాయి.దీనిలో భాగంగా స్థానిక వెంకటలక్ష్మి జంక్షన్ వైఎస్ఆర్ విగ్రహం చుట్టూ ఆల్ రౌండర్ కెర్బ్ వాల్ పెయింటింగ్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రామారాయుడు రోడ్, ఎంఆర్ కాలేజ్ జంక్షన్ వద్ద ఉన్న బుద్ధ విగ్రహం చుట్టూ రంగులు వేసే ప్రక్రియ చేపడుతున్నారు. కోట జంక్షన్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం చుట్టూ ఏర్పాటు చేస్తున్న లైటింగ్ పనులను ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారు. నగరంలోని పలు ప్రాంతాలలో ప్రధాన జంక్షన్ లు విద్యుద్దీకరణతో అలంకారప్రాయంగా అమర్చుతున్నారు. పైడితల్లి అమ్మవారి జాతర , విజయనగర ఉత్సవాల నేపథ్యంలో నగరానికి మరింత శోభ చేకూర్చే విధంగా అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు.

# భవాని పీఠాలకు కోట్ల ఆర్థిక ఉదారత

### కొవ్వాడతోపాటు మిగిలిన భవాని పీఠాలకు ఆర్థిక సాయం
### ఒక్క కొవ్వాడ పీఠాలకే రూ.55వేల ఆర్థిక సాయం



పూసపాటిరేగ, అక్టోబర్ 3, మేజర్ న్యూస్: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భవాని అమ్మవారికి పూజలను నిర్వహిస్తూ భవాని పీఠాలకు తన సొంత సొమ్ముతో ఆర్థిక ఉదారతతో అండగా నిలుస్తూ తన ఆధ్యాత్మిక భక్తి భావాన్ని మరోసారి చాటుకున్నారు జనసేన నాయకుడు, కొవ్వాడ సర్పంచ్ కోట్ల రఘు. తన సొంత పంచాయతీ అయిన కొవ్వాడ లో ఉన్న రెండు భవాని పీఠాలను ఏర్పాటు చేయగా భవాని భక్తులు ఎటువంటి ఆర్థిక పరిస్థితిలేకుండా తన సొంత సొమ్మును రెండు పీఠాలకు రూ.55 వేలు వెచ్చించి తన ఆధ్యాత్మిక భక్తి భావాన్ని చాటుకున్నారు జనసేన నాయకుడు కోట్ల రఘు. అదే విధంగా మండలంలోని ఉన్న మిగిలిన చోడమ్మ అగ్రహారం భవాని పీఠానికి రూ.10 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయగా, మిగిలిన పీఠాల నిర్వాహకులు కూడా తన సొంత సొమ్ముతో ఆర్థిక సాయం చేస్తూ కోట్ల భవాని పీఠాల నిర్వాహకు లకు ఆర్థిక సాయం చేస్తూ తన భక్తి భావాన్ని చాటుకున్నారు. ఇప్పటికే కందివలస షిరిడి సాయి ఆశ్రమానికి ప్రతి ఆట లక్ష రూపాయలు గురు పౌర్ణమి వేడుకలకు అందజేస్తుండగా, ప్రతి నెల అన్నదాన కార్యక్రమాన్ని కూడా వేల రూపాయలను రఘు అందజేస్తున్నారు. ఇటీవల వినాయక చవితి గణపతి నవరాత్రుల ఉత్సవాలకు నెల్లిమర్ల నియోజకవర్గం వ్యాప్తంగా రూ.12లక్షల వరకు ఉత్సవాల నిర్వాహకులకు ఆర్థిక సాయం చేసిన రఘు తాజాగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు కూడా భవాని భక్తుల ఆధ్యాత్మిక కార్యక్రమాలకు లక్షల రూపాయలను వెచ్చించి ముందుకు రావడంతో కోట్ల రఘు అందించిన ఉదారతపై సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## వైభవంగా జ్యోతిర్మయి సత్యన్నారాయణ వ్రతం

**లక్కవరపుకోట, అక్టోబర్ 3 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని శ్రీ సీతారామ ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగాగురు వారం దసరా ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వాహన పూజలు అమ్మవారికి పసుపు కొమ్ములతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు శుక్రవారం జ్యోతిర్మయి సత్యనారాయణ వ్రతాలను వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా సత్యన్నారాయణ స్వామి వ్రత మహత్యంను శ్రీ హరి శర్మ వివరించారు .

# డీసీసీబీ.. బొత్స సొంత జాగీరా?

### రాజకీయ వైషమ్యాలు సృష్టిస్తే సహించం
### డీసీసీబీ చైర్మన్ నాగార్జున హెచ్చరిక



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 3: మేజర్ న్యూస్ :** విజయనగరం పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం డీసీసీబీ నుంచి వీక్షిస్తామని శాసన మండలిలో ప్రతి పక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ రెండు జిల్లాల అధికారులకు లేఖ పంపారని.. ఇది ఎలా సాధ్యమని డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున ప్రశ్నించారు. డీసీసీబీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఆయన మ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి విషయం లో ప్రెస్ మీట్ నిర్వహించడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఎవరిని అడిగి ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ సిరిమాను తిలకించేందుకు డీసీసీబీలో ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారో అర్థంకాని విషయమని అన్నారు. డీసీసీబీ అనేది ప్రభుత్వ రంగ సంస్థ అనే విషయం బొత్స మరచి పోయారా.. అని ప్రశ్నించారు. శాసన మండలిలో బొత్స సత్యనారాయణ వ్యవస్థల గురించి, పలు విషయాలపై మాట్లాడుతున్నారని, విజయనగరం డీసీసీబీ విషయం గురించి వచ్చినప్పుడు ఆయనకు డీసీసీబీ ప్రైవేట్ స్థలం కాదని, ప్రభుత్వ స్థలం అనే విషయం మరిచారా ?అంటూ నాగార్జున ప్రశ్నించారు. డీసీసీబీ చైర్మన్ గా తాను, డీసీఎంఎస్ చైర్మన్ గా గొంప కృష్ణ , జిల్లాలో 94 ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు, అదే విధంగా డీసీసీబీ అధికారులు అంతా పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవాన్ని డీసీసీబీ నుంచి వీక్షించాలని నిర్ణయించామని తెలిపారు. డీసీసీబీ ప్రస్తుతం కూటమి ఆధ్వర్యంలో ఉందని, ఈ విషయాన్ని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మరచి పోయారా? అంటూ నాగార్జున ధ్వజమెత్తారు. ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అహంకార ధోరణితో కాకుండా, ఈ విషయాన్ని రాజకీయం చేయకుండా, హుందాగా వ్యవహరించాలని డీసీసీబీ చైర్మన్ నాగార్జున సూచించారు. రాజకీయ వైషమ్యాలు సృష్టిస్తే సహించే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు.

### గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను పెంచి

# గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి




**బాడంగి, అక్టోబర్ 3 (మేజర్ న్యూస్) :** గ్రామ పంచాయితీలను పరిశుభ్రంగా ఉంచడం కోసం పన్ను ఆధారిత ఆదాయ మార్గాలను ప్రతి పంచాయతీలోనూ గ్రామ సర్పంచు అధికారులు సమన్వయంతో అన్వేషించాలని గ్రామాలన్నీ పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు స్వంత ఆదాయ వనరుల పెంపుపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వంత ఆదాయ వనరులపై దృష్టి పన్నుల వసూళ్లలో ఎదురయ్యే సమస్యలు పంచాయతీ ఆదాయాలను పెంపొందించే విధానాలు ఆదాయ వనరులను విస్తరించేందుకు కొత్త ప్రయత్నాలు గ్రామ పంచాయతీలలో పన్నేతర ఆదాయాల ప్రాముఖ్యత తదితర అంశాలపై విస్తృతంగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఏ.ఓ. శ్రీలత, టిఓటిలు జయప్రకాశ్, బంగారుబాబు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

### వేగవతినదిలో ప్రమాదవశాత్తు గల్లంతైన

## భవాని భక్తుడు మృతదేహం లభ్యం



**బాడంగి, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలంలోని జె. రంగ రాయపురం (కనుకువాణి వలస) గ్రామ వేగవతి నదిలో పి.యోగేశ్వరరావు గల్లంతైన ఘటన విషాదకరంగా మారింది. బాడంగి ఎస్ఐ జె. తారకేశ్వర రావు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి బొబ్బిలి పట్టణంలోని కంచర వీధికి చెందిన యోగేశ్వరరావు( 21 )మెకానిక్ వృత్తి చేస్తూ జీవిస్తున్నాడు భవానీ దీక్ష తీసుకుని బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు నదిలో స్నానం చేస్తున్నా ఆ యువకుడు లోతైన ప్రవాహంలో ప్రమాదవశాత్తు కొట్టుకుపోయాడని గురువారం బాడంగి మండలంలోని అల్లుపాల్తేరు నదిలో మృతదేహం లభిమైందని మృతుడు తండ్రి వీరాచారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాడంగి ఎస్సై జె.తారకేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## కొత్తపెంటలో నీట మునిగిన అరటి పంటను పరిశీలించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, అక్టోబర్ 03: మేజర్ న్యూస్ :** దసరా పండుగ రోజు వీచిన గాలి, వర్షం కారణంగా బొబ్బిలి మండలం కొత్తపెంట గ్రామంలో ఉన్న అరటి తోటలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. చేతికి అందివచ్చిన పంట నీట మునగడంతో రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ విషయం తెలిసిన గౌరవ శాసనసభ్యులు ఆర్ వీ. ఎస్. కే. కే.రంగారావు (బేబీ నాయన) శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారులను తీసుకునివెళ్ళి పంట నష్టాన్ని పరిశీలించడం జరిగింది.అనంతరం రైతులు ప్రభుత్వం తమ కష్టాన్ని చూసి తగిన భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి, రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే బేబీనాయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి పిఏసిఎస్ అధ్యక్షులు బేతనపల్లి శ్రీరామమూర్తి, పెంట మాజీ సర్పంచ్ బేతనపల్లి రమణమూర్తి, గ్రామ పెద్దలు, టీడీపీ కృష్ణమూర్తి, వ్యవసాయ శాఖ ఏఓ మజ్జి శ్యాం సుందర్ రావు అధికారులు, నాయకులు,రైతులు ఉన్నారు.

## గాంధీజీ అహింస మార్గం అనుసరణీయం

**– కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె.సి.రాజు**



**బొబ్బిలి, మేజర్ న్యూస్ :** గాంధీజీ చూపిన అహింసా మార్గం ప్రపంచ దేశాలకు ఆదర్శం,అనుసరణీయం అని కారుణ్య ఫౌండేషన్,రోటరీ జిల్లా చైర్మన్ జెసి రాజు అన్నారు. గురువారం స్థానిక కారుణ్య కార్యాలయంలోసంస్థ వ్యవస్థాపక చైర్మన్ జెసి రాజు, ఉపాధ్యక్షులు జిసిహెచ్ జి శర్మ జాతిపిత గాంధీజీ 146 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధించటంలో కీలక పాత్ర పోషించిన గాంధీజీ పాత్ర చిరస్మరణీ యమన్నారు.ఆయన సత్యం ,అహింసలను సిద్ధాంతాలుగా, సత్యాగ్రహాన్ని,సహాయనిరాకరణను ఆయుధాలుగా చేసుకొని స్వాతంత్ర్య పోరాటాన్ని నడిపించారన్నారు. మహాత్ముడు ఆచరించి చూపిన అహింస ,శాంతి మార్గం ప్రపంచ దేశాలకు ఆదర్శంఅని అన్నారు. శాంతి ,సహనం,అవగాహన మరియు అహింసా సంస్కృతిని పెంపొందించటానికి ఐక్య రాజ్య సమితి మహాత్మా గాంధీ జయంతిని ప్రపంచ అహింసా దినోత్సవగా ప్రకటించి నిర్వహించటం ప్రతి భారతీయునికి గర్వకారణం అన్నారు. జాతిపితగా, మహాత్మునిగా, అహింసా సిద్ధాంత కర్తగా,సత్య బోధకునిగా గాంధీజీ చూపిన మార్గం దేశ ప్రజలందరకు ఆదర్శం అని అన్నారు.

# గందరగోళం.. బుదరాయవలస రాజకీయం

**– రెండు పార్టీలు.. మూడు గ్రూపులు – గేమ్ చేంజర్ గా మారనున్న రెడ్డి బ్రదర్స్**
**– టీడీపీలో "బాలి" కలయక లేనట్లే – నమ్మినవారే నట్టేటముంచారని ఆవేదన**



**మెరకముడిదాం అక్టోబరు 3 మేజర్ న్యూస్ :** ఆ గ్రామంలో రెండు రాజకీయ పార్టీలు. అందులో మూడు గ్రూపులు.. వెరసి బుదరాయవలస రాజకీయం రసవత్తరంగా, గజిబిజి మేళం గందరగోళంగా తయారైంది. వచ్చే స్థానిక ఎన్నికల్లో ఏ రెండు గ్రూపులు కలిసి పోటీ చేస్తేనే గానీ గెలుపు ఎవరికీ సాధ్యం కాదన్నది సుస్పష్టం. ఇదే ఫార్ములాతో రాబోయే స్థానిక ఎన్నికల కు వెళ్లేందుకు బాలి వ్యతిరేక వర్గాలు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం .ప్రస్తుత పరిస్థితుల్లో టిడిపి వర్గం బాలి తో కలిసేందుకు ససేమిరా ఇష్టపడడం లేదని తెలుస్తోంది. అందుకే బాలి టిడిపిలో చేరలేక పోతున్నారని గుస గుసలు వినిపిస్తున్నాయి. గడచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బాలి వ్యతిరేక వర్గం విజయం సాధించింది. ఈ స్ట్రాటజీతోనే ఒక మండల టిడిపి నాయకుడు వైయస్సార్ లో ఉన్న బాలి వర్గాన్ని, టీడీపీ లో కలుపుకొని రెండు గ్రూపులతో ఎంపీటీసీ ని గెలిపించుకొని ఎంపీపీ అయిపోదామనే యావతో, బాలిని టిడిపిలోకి లాగేందుకు తగుదనమ్మా! అంటూ తయారైనట్లు తెలిసింది. అయితే అక్కడున్న టీడీపీ నాయకులు అడ్డు తగలడంతో, తన మాట చెల్లుబాటు కాక బొక్కబోర్లా పడ్డాడని మండల పొలిటికల్ జంక్షన్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఏదో ఒక రోజు టీడీపీలో కలవక పోతానా! అన్న ఆశతో ఆరేడు నెలల నుంచి వేచి చూస్తున్న బాలి ఆశలు గల్లంతయ్యాయని, ఆయన అంతరంగికులు అంతర్గత చర్చల్లో చెప్పుకుంటున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఈనేపథ్యంలో టిడిపిలో బాలి చేరిక ఇక లేదని తేలిపోయింది. బయటకు గంభీరంగా కనిపిస్తున్నా లోలోన నమ్ముకున్న వారు నట్టేట ముంచారనే ఆవేదనతో బాలి రగిలిపోతున్నాడని భోగట్టా. ఇక వేచి చూసే ఓపిక లేక రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బ్యాక్ స్టెప్ వేసి సమరానికి సై అంటూ సమయం కోసం వేచి చూస్తున్నట్లు తెలుస్తోంది. మండల టిడిపి నాయకుడు మాటలు నమ్మి తన ముప్పై ఏళ్ల రాజకీయ జీవితానికి బాలి మచ్చ తెచ్చుకున్నాడని పలువురు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ లోనూ, వైయస్సార్ పార్టీలోనూ అనేక పదవులు పొందిన బాలికి ఇప్పుడు రాజకీయ భవిష్యత్ అయోమయంలో పడినట్లయింది. ముందు నుయ్యి, వెనుక గొయ్యి చందంగా తయారైందన్న టాక్ పొలిటికల్ సర్కిల్ లో నడుస్తోంది. ఒకవైపు తానున్న వైసీపీలో వర్గ విభేదాలు, మరోవైపు, సొంత గ్రామంలో టీడీపీ బాలిని వ్యతిరేకిస్తున్న క్రమంలో, ఏ రాజకీయ కోణం లో చూసినా బాలి ఎప్పుడూ ఒంటరి వాడిగా మిగిలిపోతున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఆ గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో రెండు బలమైన వర్గాలు ఉన్నా కూడా ఇక్కడ టిడిపి పార్టీ కూడా బలంగానే ఉంది. మొన్న ఎమ్మెల్యే ఎన్నికల్లో మెజారిటీ తెచ్చుకుంది. ఇదిలా ఉండగా వైయస్సార్ లో ఉన్న రెండో వర్గం, బాలితో ఏనాడూ సఖ్యతగా లేదు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని రెండువర్గాల మధ్యనే పంచాయితీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో గెలుపునకు" కీ" రోల్ పోషించిన టిడిపి..బాలి వ్యతిరేక వర్గంకు పరోక్షంగా సపోర్టు చేయడంతో బాలి వర్గం ఓడిపోయిందని బాలి ఆక్రోశంతో ఉన్నాడు. అప్పటి నుండి బాలి సొంత పార్టీ నేతలపై అపవిత్ర పొత్తు పెట్టుకున్నారని అసమ్మతి పెంచుకుని వైయస్సార్ పార్టీకి దూరంగా ఉన్నట్టు సమాచారం.

ఇదిలా ఉండగా, తన రాజకీయ గురువుకు వైయస్సార్ లో ప్రయారిటీ లేదని అసెంబ్లీ ఎన్నికల ముందు టీడీపీలో దూకేశాడు. వైయస్సార్ లో ప్రాధాన్యత లేదని వచ్చేసిన ఆనాయకుడు టిడిపిలో ఏకంగా మండల నాయకుడు అయిపోయాడు. అదే అదునుగా మండలాధ్యక్షుడు అయిపోదామనే యావతో, ప్రతీ పంచాయితీ లో తనకంటూ ఒక ప్రత్యేక వర్గం తయారు చేయడానికి చేస్తున్న ఆ నాయకుని ప్రయత్నాలు బెడిసి కొడుతూనే ఉన్నాయి. ఇప్పుడు బుదరాయవలసలో అదే జరిగింది. తన సొంత ఎంపిటిసి పరిధిలో ఉన్న రెండు పంచాయతీలలో కూడా ఇదే విధంగా జరిగింది. ఈయన చేష్టలతో, టిడిపిలో ఆయనపై వ్యతిరేక వర్గం అంతా ఏకమైంది.తన ఎంపిటిసి పరిధిలోనే ఒక ప్రజెంట్ సర్పంచ్, మరో పంచాయతీ మాజీ పి ఎ సి యస్ చైర్మన్ మరియు ఎంపిటిసి, 40 ఏళ్లగా రాజకీయంలో ఉన్న మరో టిడిపి సీనియర్ నాయకుడు అతనిపై వ్యతిరేకంగా మారారు. ఎన్నికలు వస్తే ఓడించడానికి కాచుకు కూర్చున్నారు. ఇలా సొంతింటి ని చక్క దిద్దుకోలేక, నిరాశ, నిస్పృహలతో ఉన్న సదరు మండల నాయకుని మాటలు నమ్మి బాలి తన రాజకీయ భవిష్యత్తును అంధకారంగా మార్చుకున్నాడని మండల రాజకీయాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. పోనీ ఆ టిడిపి నాయకుడు ఈ వార్తలోని అంశాలు ను కొట్టిపారేస్తే కనక బాలి ని ఎందుకు చేర్చుకోలేక పోయారు, సొంత ఎంపీటీసీ స్థానంలో ఎందుకు ఒంటరి అయ్యారు అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పవలసి ఉంటుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. బాలి మాత్రం టిడిపిలో అధికారికంగా కలవకపోయినా ,అనధికారికంగా టిడిపి సభలూ,సమావేశాలకు వెళు తుండడం మండల రాజకీయాల లో కొత్త చర్చకు దారి తీసింది.

# ముగిసిన దసరా శరన్నవరాత్రోత్సవాలు



**పూసపాటిరేగ, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** మండలంలోని దసరా సరనవరాత్రు ఉత్సవాలు అమ్మవార్ల విగ్రహాలను గంగమ్మ ఒడిలోకి చేర్చడంతో గురువారం ఘనంగా ముగిసాయి. కుమిలి ద్వాదశ దేవాలయం లో ఉన్న కాళికాదేవి హాల్యంతోపాటు స్థానికంగా ఉన్న మరో దుర్గమ్మ గుడి, అదే విధంగా పూసపాటిరేగలో ఉన్న దుర్గమ్మ గుడి తో పాటు మండల వ్యాప్తంగా ఉన్న భవాని పీఠాలలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ తల్లికి వివిధ రూపాలలో 11 రోజులపాటు ప్రత్యేక పూజలతో పాటు అమ్మవారి అలంకరణ, లలిత కుంకుమ సహస్రచనలు, ప్రత్యేక హెూమాలతో ఆలయాలు, భవానీ పీఠాలు ఆధ్యాత్మిక పరిమళాలు, వేద ఘోష లతో మార్మోగాయి. ఈసారి భవాని పీఠాలతోపాటు భవాని భక్తులుగా సంఖ్య కూడా పెరగడంతో నిత్య అన్నదానాలతో పాటు పలు ఆధ్యాత్మిక సంస్కృతిక కార్యక్రమాలతో గ్రామీణ ప్రాంతాలు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు శోభాయమానంగా సాగాయి. గ్రామాల్లో ఏర్పాటు చేసిన భవాని పేటలో ఉన్న అమ్మవార్ల విగ్రహాలను చివరి రోజైన గురువారం అమ్మవారిని ఊరేగింపు కార్యక్రమాన్ని భాజా భజంత్రీలతో సాగనంపుతూ అమ్మవారిని గంగమ్మ ఒడిలోకి చేర్చడంతో శరన్నవరాత్రి ఉత్సవాలు ముగింపు పలికినట్లు అయింది.

## రసాయనిక ఎరువుల వాడకం గణనీయంగా తగ్గించాలి : మండల వ్యవసాయాధికారి అమరా శివ



**రామభద్రపురం, అక్టోబర్ 3(మేజర్ న్యూస్ ) :** వ్యవసాయ పంటల సాగులో రైతులు రసాయనిక ఎరువుల వాడకం గణనీయంగా తగ్గించాలని మండల వ్యవసాయాధికారి అమరా శివ కోరారు. మండల వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. రసాయనిక ఎరువులను ఇష్టారాజ్యంగా వాడడం వలన నేల స్వభావం దెబ్బతినడమే కాకుండా రైతులు ఆర్థికంగా నష్టపోతారని తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనల మేరకే తెగుళ్ల నివారణకు పురుగు మందులు వాడాలని సూచించారు. ముఖ్యంగా రైతులు తగిన యాజమాన్య పద్ధతులు తీసుకోవడం ద్వారా నాణ్యమైన ఉత్పత్తులు సాధించవచ్చని తెలిపారు. ప్రస్తుతం వరిపంటలో ఎండు తెగులు సోకుతోందని, దీని నివారణకు కాపర్ హెక్సో క్లోరైడ్ మందును 250 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే మరికొన్ని ప్రాంతాల్లో పీక పురుగు తెగులు వస్తోందని, దీని నివారణకు కాట్రా హైడ్రో క్లోరైడ్ 250 గ్రాముల మందును 200 లీటర్లకు పిచికారి చేయడం వలన తెగుళ్లను నివారించవచ్చునన్నారు. వరిపంటలో రెండు దఫాగా 15 కేజీల పొటాష్, 20 కేజీల యూరియా వేయాలని తెలిపారు.

## దేవీ విగ్రహానికి పాలాభిషేకం.. పాల్గొన్న భక్తులు



**బొబ్బిలి, అక్టోబర్ 03: మేజర్ న్యూస్ :** బైపాస్ రోడ్ లో ఉన్న శ్రీ దాడితల్లి అమ్మవారి ఆలయం లో దేవీ నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా చివరిగా శుక్రవారం ఉదయం 9 గంటలకు అమ్మవారికి 108 లీటర్లు పాలు తో అభిషేకం నిర్వహించారు. ఈ మేరకు అమ్మవారి విగ్రహానికి విశేష అర్చన జరిగింది. ఈ పాలాభిషేకం కార్యక్రమంలో అన్ని గ్రామాల నుండి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు పిండిప్రోలు మణి కుమార్ శర్మ ఆధ్వర్యంలో అర్చనలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## జీఎస్టీపై అవగాహన సదస్సు



**బాడంగి, అక్టోబర్ 3, (మేజర్ న్యూస్) :** బాడంగి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం గ్రామ సర్పంచులకు"సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్స్ వెంకటేశ్వరరావు, డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో ఎస్. రామకృష్ణ, పాల్గొన్నారు.సదస్సులో వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సుమారు 99% వస్తువులు మరియు సేవలు పన్ను రహితంగా లేదా 5% / 18% జీఎస్టీ కింద మాత్రమే లభిస్తున్నాయి అని తెలిపారు. ముఖ్యంగా ఆరోగ్యం, జీవిత భీమా వంటి రంగాలపై ఎటువంటి జీఎస్టీ లేకుండా ప్రజలకు అందుబాటులో ఉన్నాయని వారు వివరించారు.అలాగే కిరాణా సామాగ్రి, రోజువారీ నిత్యావసరాలు, దుస్తులు, పాదరక్షలు, మందులు, స్టేషనరీ వస్తువులపై 0% లేదా 5% జీఎస్టి మాత్రమే అమలులో ఉందని అవగాహన కల్పించారు.ప్రజలు పన్నుల విధానం గురించి స్పష్టమైన అవగాహనతో ముందుకు సాగి, అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండలంలోని పలు డిపార్ట్మెంట్ కు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 3 నుంచి కొల్లాయి వలస రెవెన్యూ భూములపై రీ సర్వే



**పూసపాటిరేగ, అక్టోబర్ 1, మేజర్ న్యూస్ :** జిల్లాలోనే వివాదాస్పదంగా మారిన కొల్లా ఇవలస రెవిన్యూ భూములపై రెవిన్యూ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ నెల 3 నుంచి రీ సర్వే కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల సర్వేయర్ ఘనతరావు తెలిపారు. రీసర్వే కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ గ్రామమైన కొల్లాయివలసలో రెవెన్యూ గ్రామ సభను గణపతి రావు నిర్వహించారు. ఈ రెవెన్యూ గ్రామానికి చెందిన జిరాయితీ కంటే ప్రభుత్వ భూములే వేల ఎకరాల్లో ఉంది. ఈ భూములన్నీ అప్పట్లో వీఆర్వో గా చేసిన ఓ వ్యక్తి భూములు బడా రాజకీయ నేతలతో పాటు పలు పారిశ్రామికవేత్తలు, ప్రముఖుల వైద్యుల చేతుల్లో పేదల భూములను దస్త్రాలను తారుమారు చేస్తూ పబ్బం కడుపుతున్నారు. దీనితో ప్రభుత్వ భూములకు సంబంధించిన నిరుపేదలు రెవెన్యూ శాఖకు పలు ఫిర్యాదులను చేయడంతో ప్రభుత్వ రెవెన్యూ కమిషనర్ ఆదేశాల మేరకు తాజాగా రీ సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ రీ సర్వే కార్యక్రమంలో ఇప్పటికైనా నిరుపేదల ప్రభుత్వ భూములు వారికి చెందుతాయా లేదా అన్నది వేచి చూడాల్సిందే మరి.

## సహాయానికి మించి "వందనాలు"

– ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి రూ.20వేలు ఆర్థిక సాయం



**భోగాపురం, అక్టోబర్ 3: మేజర్ న్యూస్ :** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే లక్ష్యంగా అధినేత ఇచ్చిన పిలుపును గౌరవిస్తూ ముందుకు వెళ్లడమే తమ ధ్యేయమని భోగాపురం జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ తెలిపారు. ముంజేరు పంచాయతీ జగ్గయ్యపేట గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు నక్క.రమణ గురువారం ఉదయం రహదారి ప్రమాదంలో తీవ్రమైన గాయాలయ్యాయి. నిరుపేద కుటుంబంకు చెందిన నక్క.రమణకు మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ రూ. 20వేల ఆర్థిక సహాయం అందించారు. అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు, ఎమ్మెల్యే లోకం నాగమాధవి ఆశయాలకు అనుగుణంగా పార్టీ బలోపేతానికి పని చేస్తున్నామని రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుందరపేట సిహెచ్సి అభివృద్ధి కమిటీ సభ్యులు బొల్లు త్రినాథ్, మాత నవీన్ పాల్గొన్నారు.

## క్రీడాకారులకు నాగబాబు క్రీడా కిట్ల ఆర్థిక ప్రోత్సాహం



**పూసపాటిరేగ, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సన్మార్గంలో నడిచేందుకు వైకాపా నాయకుడు మొంగం నాగబాబు ఆర్థిక ప్రోత్సాహం అందిస్తూనే ఉన్నారు. ఇప్పటికే యువత గంజాయి వంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా తన సొంత పంచాయతీ అయిన చౌడువాడలో పలు రహదారుల కూడళ్ళలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి యువత సన్మార్గంలో నడిపించేందుకు చొరవ తీసుకున్న నాగబాబు తాజాగా తన స్వగ్రామం కు చెందిన కృష్ణాపురం తో పాటు కృష్ణాపురం కూడలికి చెందిన రెండు వాలీబాల్ జట్ల నిర్వాహకులకు తన సొంత సొమ్మును వెచ్చించి క్రీడా కిట్లను నాగబాబు అందజేశారు. యువత శారీరిక దారుఢ్యంతో పాటు మానసిక వికాసం కోసం క్రీడలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో యువతకు ఈ క్రీడాకిట్లను అందజేసినట్లు నాగబాబు పేర్కొన్నారు.

## గాలి వర్షానికి నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

### పలుచోట్ల రహదారులు



**తెర్లాం, అక్టోబర్ 3 మేజర్ న్యూస్ :** మండలంలో గురువారం తుఫాను వర్షాలకి పలు పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి .అలాగే పలుచోట్ల రహదారులు చెట్లు విరిగి పడడం వలన రహదారులు దిగ్బంధమయ్యాయి. తెర్లాం ఎస్.సి. క్వాలనిలోకరెంట్ స్తంభం విరిగి చెట్టుపైన పడడం తో విరిగి నేలకి కొరిగాయి. దాంతో ఒక్కసారిగా ఆ క్వాలనీ వాసులు భయబ్రాంతలకు గురయ్యారు. అలాగే పూను వలస డి.గదబ వలస చీకటిపే ట పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగడంతో విద్యుత్ వినియోగ దారులు ఆ రాత్రంతా కరెంట్ లేక అనేక ఇక్కట్లు పడ్డారు. అయితే బొబ్బిలి ఎ.పి.ట్రాన్స్ కో విద్యుత్ డిప్యూటీ ఇంజనీరు బి.రఘు స్పందించి విద్యుత్ అధికార సిబ్బందిని అప్రమత్తం చేశారు. రూరల్ లో మాత్రం కరెంట్ ఇచ్చేందుకు ఆ రాత్రి విద్యుత్ అసిస్టెంట్ ఇంజినీర్ టి.శ్రీనివాస్ నేతృత్వంలో అదికార సిబ్బంది రాత్రి అంతా పనిచేసి ఉదయానికి కరెంట్ ఇచ్చేందుకు వారి శ్రమించిన తీరు వర్ణనాతీతం. ఈ విషయంలో బొబ్బిలి డి. ఇ.రఘు పర్యవేక్షణలో తెర్లాం విద్యుత్ వినియోగదారులకు కరెంట్ అందించి అందరి మన్ననలు అందుకోవడం ఆనంద దాయకం. సకాలంలో విద్యుత్ అధికారులు స్పందించి కరెంట్ అందించడం వారిని అభినందించక తప్పదంటున్నారు.

## విరుచుకుపడిన ప్రకృతి విలయతాండవం

భారీ వర్షంతో పాటు భారీ ఈదురుగాళ్లతో నేలకూలిన వృక్షాలు





**పూసపాటిరేగ, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** దసరా పర్వదినమైన గురువారం ప్రకృతి మరోసారి నిరుచుకుపడింది. గతంలో హుదూద్ను మైమరిపించే విధంగా భారీ వర్షంతో పాటు భారీ ఈదురుగాలతో విలయతాండవం చేయడంతో భారీ వృక్షాలనే పెకిలించినట్లు అయింది. దీనితో మండలంలో విస్తారంగా ఉన్న అరటి పంటలతో పాటు బొప్పాయి పంటలకు తీవ్ర నష్టం ఏర్పడినట్లు రైతులు లబోదిబో అంటున్నారు. వేకువ నుంచే భారీ వర్షం కురవడంతో మధ్యాహ్నం వరకు వర్ష బీభత్సం కు జనజీవన స్తంభించి ఇంటికి పరిమితం కావలసి వచ్చింది. గతంలో ప్రళయాను సృష్టించిన హుధూద్ తరాహాలో భారీ వర్షంతో పాటు భారీ ఈదురు గాలులు కూడా తోడవడంతో మరింత భయానక పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనితో వాహనాలకు, ఆయుధాల సామాగ్రికి పూజలను చేసేందుకు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. భారీ పెను తుఫానుకు పంట నష్టాలు కూడా భారీగా ఏర్పడడంతో రైతులు గుండె ఘోషతో మిన్నంటాయి. పలు రహదారులలో భారీ వృక్షాలనే పెకిలించిన వర్ష బీభత్సం పలు పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా వృక్షాలు కూలడంతో ఇబ్బందులు తప్పలేదు. భారీ వర్ష బీభత్సానికి భారీ వృక్షాలు కూలడంతో విద్యుత్తు లైన్లు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. అయినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని గాఢాంధకారంగా మారిన గ్రామాలను గురువారం అర్ధరాత్రి విద్యుత్ సరఫరా అయ్యేలా చొరవ తీసుకోవడంతో విద్యుత్ సమస్యలు తగ్గుముఖం పట్టినట్లు కావడంతో విద్యుత్ శాఖ చూపిన చొరవకు పలువురు ప్రశంసల వ్యక్తం చేస్తున్నారు.

### ప్రశాంత ఎన్నికల నిర్వహణకు

## రాజకీయ పక్షాలు సహకరించాలి



**నెల్లిమర్ల, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** ప్రశాంత ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయపక్షాలు సహకరించాలని తహశీల్దార్ కె శ్రీకాంత్ కోరారు. తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రాజకీయ పక్షాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ మండలంలోని పోలింగ్ స్టేషన్లో వసతులు, అవసరమైన మార్పులు చేర్పులు, సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. 18 సంవత్సరాల నిండిన యువత ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. మరణించిన, శాశ్వత వలసలు వెళ్లిన ఓటర్ల పేర్లు తొలగింపునకు తమకు సహకరించాలని కోరారు. బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను త్వరితగతిన పంపించాలని రాజకీయ పక్షాలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ వివిఆర్ జగన్నాథరావుతో పాటు, రాజకీయ పార్టీల ప్రతినిధులు గేదెల రాజారావు, కిల్లంపల్లి రామారావు, మొయిద పాపారావు, సిబ్బంది సత్తిబాబు, భాస్కర రావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కురుపాం గురుకుల బాలికల పాఠశాలలో మెరుగైన వైద్యం అందించాలి

## పాఠశాలలో మౌలిక సాదుపాయాలు కల్పించాలి

## మరణించిన విద్యార్థులకు 10 లక్షలు ఎక్సగ్రేసియా ప్రకటించాలి

## ఆదివాసీ గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ డిమాండ్



**గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 3 (మేజర్ న్యూస్) :** కురుపాం మండల కేంద్రంలో గల గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థుల మరణాలపై ఆదివాసీ గిరిజన సంఘం,ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం పాఠశాల ఎదుట బైటయించి విద్యార్థునుల తల్లిదండ్రులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే సమయంలో పాఠశాల పరిశీలనకు వచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డిని ముట్టడించి గేటు దగ్గర కారును ఆపేసారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ పాఠశాలలో 5 వ తరగతి నుండి 12 వ తరగతి వరకు, 611 మంది విద్యార్థునులు చదువుతున్నారని, కానీ పాఠశాలలో కేవలం 16 గదులు మాత్రమే ఉన్నాయని, వసతి గృహం నిర్మాణం మధ్యలో ఆగిపోయిందని, విద్యార్థునుల ఆరోగ్యం పై దృష్టి పెట్టేందుకు ప్రిన్సిపాల్ ఒక్కరు, ఒక ఏఎన్ఎం ను నియమించారని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి తమ మొదటి సంతకం హామీ అమలుచేయాలని, త్రాగడానికి మినరల్ వాటర్ ఉన్న అది పాడైపోయిందని, తక్షణమే మరమత్తు చేయాలనీ కలెక్టర్ కి విన్నవించు కొన్నారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ మా ఆధ్వర్యంలో ఉన్న పనులు త్వరగా పూర్తిచేస్తామని, మిగతా సౌకర్యాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు ఎం. శ్రీనివాస్, ఏ.అశోక్, ఎస్ఎఫ్ఐ నాయకులు టి.అఖిల్, బి.అనిల్, ఏ.గంగారావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ అందాలు తిలకిచాలని వచ్చి అనంతలోకాలుకు

**– మృతుడు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ – దసరాకు వచ్చి కుటుంబానికి విషాదం మిగిల్చి**



**సీతంపేట అక్టోబర్ 2మేజర్ న్యూస్ :** సీతంపేట ఏజెన్సీ అందాలు తిలకించాలన్న ఆనందం ఆయువకుడి పాలిట శాపమై మృత్యు వాత పడిన సంఘటన గురువారం జరిగింది. స్థానిక ఎస్ ఐ అమ్మన్న రావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాలకొండ దుర్గ దేవి వెనుక వీదికి చెందిన సాహిని సాయి క్రిష్ణ తమ స్నేహితులు ఐదు గిరితో కలిసి మూడు ద్విచెక్ర వాహనాలతో బుధవారం జగత్ పల్లి వ్యూపాయింట్ చూసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో బూరి అభిలాష్, సాయికృష్ణ లు ఒకే టూ వీలర్ పైరోడ్డు వసన్నారు. రోడ్డు మలుపు వద్ద వీరి వాహనం బోల్తా పడింది. వెనుక కూ ర్చున్న సాహిని సాయికృష్ణ (23)కు తలపై తీవ్ర గాయమయ్యింది. వెంటనే సీతం పేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్టు ఎస్ఐ అమ్మన్న రావు గురు వారం తెలిపారు. హెల్మెట్ లు ధరించా లని పోలీస్‌లు చెబుతున్నా ఎవరూ పాటించిన దాఖలాలు లేవు.

వర్షాలు పడుతు న్నాయి. ఘటిరోడ్స్ నాచుతో ఉంటాయని ఎస్ ఐ తెలిపారు. మృతుడు సాయికృష్ణ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా హైదరాబాద్ లో పనిచేస్తున్నాడని, ఇంకా వివాహం కాలేదని, ఇద్దరే అన్న దమ్ములని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ అమ్మన్నరావు స్పష్టం చేశారు.

# అర్హులైన ప్రతి ఆటో, మాక్స్ కాబ్, మోటార్ క్యాబ్ ఓనర్స్, డ్రైవర్ కు ఆటో డ్రైవర్స్ సేవా పథకం



**పార్వతీపురం, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** ఆటో, మాక్స్ కాబ్, మోటార్ క్యాబ్ కలిగి , అన్ని పత్రాలు సక్రమంగా ఉన్న ప్రతి ఆటో డ్రైవర్, ఓనర్స్ కు ఆటో డ్రైవర్స్ సేవా పథకం అందించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలు, ఆయా మండలాల నాయకులతో శనివారం ఉదయం 9 గంటలకు పార్వతిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరగబోయే ఆటో డ్రైవర్స్ సేవా పథకం కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు, కాబ్ డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మంగా అమలు చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం అందేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవోలను సూచించారు. శనివారం జరగబోయే కార్యక్రమానికి అర్హులైన వారంతా హాజరయ్యే విధంగా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు.

# వీదురు గాలులకు నెలకూలిన విధ్యుత్ స్థంబాలు

**– విద్యుత్‌కు అంతరాయం – యుద్ధప్రాతిపథకాన విద్యుత్ పునరుద్దరణకు చర్యలు : విద్యుత్ శాఖ ఏఇ నీలిమ**





**సీతంపేట అక్టోబర్ 2మేజర్ న్యూస్ :** దసరా పండగ ఘనంగా జరుపు కుందామని, వాహానాలుకు ఆయుధ పూజలు జరుపుకోవాలని ఎంతో ఉత్సాహం గా ఉన్నవారికి వరుణ దేవుడు బుధవారం రాత్రి నుండే తమ ప్రతాపం చూపించారు. మొదటి నుండి వాతావరణ శాఖ వారు దసరాకు అల్ప పీడనం రావొచ్చు నని సమాచారం ఇస్తున్నారు. వీదురు గాలులుతో వర్షం పడుతున్నప్పటికీ తప్పని పరిస్తితిల్లో వాహనాలుకు తడుస్తూనే పూజలు చేశారు. ఇదాల ఉండగా వీదురు గాలులుతో ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో చెట్లుకొమ్మలువిధ్యుత్ వై ర్లు పై పడి స్థంబాలు నేల కులాయి. సిబ్బంది ని అప్రమత్తం చేసి విధ్యుత్ పునరుద్దరణ కు చర్యలు తీసుకుంటు న్నామని ఆశాఖ ఏఇ జి.నీలిమ తెలిపారు. పునరుద్దరణకు సమయం పడుతుందని ప్రజలు సహకరించగలరని ఆమె కోరారు.

# పెద్దూరులో ఉపాధి పనులు గుర్తించేందుకు గ్రామసభ

**– సర్పంచ్ నారాయణమ్మ, ఉప సర్పంచ్ ఎల్లంనాయుడు ఆధ్వర్యంలో గ్రామసభ**

**– మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి – అన్ని గ్రామపంచాయతీల్లో గ్రామసభలు నిర్వహణ**



**గరుగుబిల్లి, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఇరవై అయిదు గ్రామ పంచాయతీల్లో 2025 –26 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి ఉపాధి హామీ పథకం పనులు గుర్తించేందుకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి అన్నారు. మండల పరిధిలోని పెద్దూరు గ్రామ పంచాయతీలో రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు 2026–2027 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి ఉపాధి హామీ పథకం పనులు గుర్తించేందుకు మరియు గ్రామ పంచాయతీలో ఇంతవరకు జరిగిన అభివృద్ధి 40 సమీక్ష నిమిత్తం గ్రామపంచాయతీ సర్పంచ్ మచ్చ నారాయణమ్మ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లం నాయుడు ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించా రు.ఈసందర్భంగా వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామ పంచాయతీల్లో చేపట్టనున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులతో పాటు గ్రామ పంచాయతీలో చేపట్టిన పనులపై గ్రామ సభను నిర్వహించారు.

అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైడితల్లి మాట్లా డుతూ గ్రామపంచాయతీలు వారిగా పనులు గుర్తించేందుకు గ్రామ సభ లు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆయా గ్రామ పంచాయతీల్లో గ్రామానికి మరియు రైతులకు అవసరమైన పనులను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఆయా గ్రామ పంచాయతీ ల్లో సాంకేతిక సహాయకులు ఆధ్వ ర్యంలో ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు పనులు గుర్తించడం జరుగుతుందని తెలిపారు. పనులు గుర్తింపు కార్యక్రమమును త్వరిత గతిన పూర్తి చేయాల్సి ఉందని సాంకేతిక సహాయకులు మరియు క్షేత్ర సహాయకులకు తెలియజేశా మన్నారు.అదే విధంగా కేంద్ర ప్రభు త్వం ప్రకటించిన వస్తు సేవల పన్ను తగ్గింపు వల్ల కలిగే లబ్ధిపై ప్రజలకు వివరించడంతో పాటు పోస్టర్ లను ఎంపీడీవో పైడితల్లి, సర్పంచ్ నారా యణమ్మ, ఉప సర్పంచ్ తెర్లి ఎల్లం నాయుడు, ఈఓపి ఆర్‌డి ఎల్ గోపాలరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావులు ఆవిష్కరించారు.ఈసమావేశంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ మచ్చ నారాయణమ్మ, ఉప సర్పంచ్ తెర్లి ఎల్లంనాయుడు, పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పేద,మధ్యతరగతి ప్రజలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ప్రభుత్వం

**– మండలంలో ఇంటింటికి జిఎస్‌టి తగ్గింపుపై ప్రచారం**



**గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 3, (మేజర్ న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తు మరియు సేవల పన్ను (జిఎస్‌టి) తగ్గింపు వల్ల పేద మధ్యతరగతి ప్రజలకు ఎన్‌డిఏ ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని ఇంచార్జ్ ఎంపీడీవో ఎల్.శ్రీనివాసరావు తెలిపారు. సూపర్ జిఎస్‌టి, సూపర్ సేవింగ్స్ పై మండల కేంద్రంలో ఇంటింటికి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అదే విధంగా జిఎస్‌టి తగ్గింపుపై ప్రతి కుటుంబానికి కలిగే లబ్ధిపై ప్రజలకు వివరించారు. డబుల్ ఇంజిన్ సర్కారు ద్వారా ఆంధ్రప్రదేశ్ లో డబుల్ బెనిఫిట్స్ సూపర్ సిక్స్ మరియు జిఎస్‌టి 2.0 రూపంలో ప్రజలకు చేరువవుతుందని అన్నారు.అదే విధంగా జి.ఎస్.టి 2.0 కింద ప్రజలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

ప్రజలు వినియోగించే నిత్యవసర సరుకులపై జి ఎస్ టి తగ్గింపుతో ఏమి లబ్ధి చేకూరనుందో ప్రతి కుటుంబానికి తెలియ జేస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేయడం జరుగుతుందన్నారు.అర్హు లైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ బి. జ్ఞాన ప్రసూనాంబ, జి ఎస్ టి ఓ డి.శ్రీనివాస్, ఏఈఓలు తిరుపతిరావు, కే.విజయ్ కుమార్, బిజెపి నాయకులు దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏలో గాంధీ జయంతి వేడుకలు




**సీతంపేట అక్టోబర్ 2మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఏలో గురువారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పరిపాలనాధికారి వి.సునీల్, ఇతర ఐటిడిఏ సిబ్బంది శ్రీనివాస్, సత్యన్నారాయణ, ఆదినారాయణ దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీకి అవసరమైన పనులు గుర్తించాలి

**- గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్**

**- సర్పంచ్ బొంతాడ మహేష్ ఆధ్వర్యంలో గ్రామసభ**



**గరుగుబిల్లి, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధు లతో వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధిహామీ పథకం నిధు లతో చేపట్టనున్న గ్రామ పంచాయ తీకి అవసరమైన పనులను గుర్తిం చాలని మండల పరిధిలోని రావుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) అన్నారు.మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో గురువారం 2026- 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పథకం పనులను గుర్తించేం దుకు గ్రామ సభను నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) మాట్లాడుతూ 2025 -26 సంవత్స రానికి సంబంధించి గ్రామ పంచాయతీ పరిధిలో అవసరమైన పనులను ఉపాధి హామీ పథకంలో గుర్తించాలని ఉపాధి హామీ పథకం అధికారులను కోరారు.గ్రామాభి వృద్ధికి మరియు రైతులకు అవసర మైన పనులను గుర్తించాలని పేర్కొ న్నారు. మండల ఉపాధి హామీ పథకం ఏపీవో ఈశ్వరమ్మ మాట్లా డుతూ వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామపంచాయతీల్లో పనులను గుర్తించేందుకు గ్రామ సభను నిర్వహించడం జరిగింద న్నారు.ఉపాధి హామీ పథకంలో వేతనదారులకు పూర్తిస్థాయిలో పనులు కల్పించేందుకు పనులను గుర్తించడం జరుగు తుందన్నారు. ఈసమావేశంలో మండల ఉపాధి హామీ పథకం జేఈ డి.తేజేశ్వర రావు, సాంకేతిక సహాయకులు మద్రాపు ఉమామహేశ్వరి, క్షేత్ర సహాయకులు మద్రాపు శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## గోడ కూలి గిరిజనుడు మృతి.. మరొకరికి గాయాలు



**గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 3, (మేజర్ న్యూస్) :** కురిసిన భారీ వర్షాలకు కురుపాం ఏజెన్సీ ప్రాంతంలో గోడ కూలి గిరిజనుడు మృతి చెందిన సంఘటన వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. కురుపాం మండలం, ఉదయపురం గ్రామంలో శుక్రవారం ఉదయం గోడకూలి కుంభీరికి అరవిందు (28) అనే గిరిజన యువకుడు మృతి చెందాడు.మృతుని సోదరుడు (అన్నయ్య) వినయ్ (28) తీవ్ర గాయాలతో ప్రాణాపాయంతో బయటపడ్డాడు. బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం. అరవిందు ఉదయాన్నే లేచి ఇంటి సమీపాన నిలబడి బ్రష్ చేస్తుండగా తడిసిన వర్షానికి గోడ ఒక్కసారిగా కూలడంతో అరవింద్ పడిన చోట బండరాయికి తల తగిలి అక్కడికక్కడే చనిపోయినట్లు తెలిపారు. ఈ సంఘటనతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అరవింద్ అకస్మాత్తు మృతితో బంధువులు రోధిస్తున్నారూ. గాయాలతో బయటపడిన వినయ్ భద్రగిరి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తుఫాను వర్షం తమ ఇంట విషాదాన్ని నింపిందని మృతిని బంధువులు విలపించారు.

# విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని విచారించిన జిల్లా కలెక్టర్



**పార్వతీపురం,అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థినులను జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి శుక్రవారం స్వయంగా జిల్లా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.జిల్లా ఆసుపత్రికి చికిత్స పొందుతున్న విద్యార్థులకు వైద్య సేవలు అందిస్తున్న విధానం, విద్యార్థుల ఆరోగ్యం పట్ల తీసుకుంటున్న చర్యలను ఒక్కొక్క విద్యార్థినిని జిల్లా కలెక్టర్ వ్యక్తిగతంగా కలుసుకుని విచారించారు. కురుపాం రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినులు దసరా సెలవులకు ఇంటికి వెళ్లిన తర్వాత వారిలో పచ్చకామెర్ల లక్షణాలు ఉన్నట్లు వైద్య పరీక్షల ద్వారా గుర్తించడం జరిగిందని కలెక్టర్ అన్నారు.విద్యార్థినులందరికీ రక్త పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కురుపాం రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుతున్న ప్రతి విద్యార్థినికి పరీక్షలు చేస్తున్నామన్నారు. స్వల్ప లక్షణాలు ఉన్న వారికీ జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చి, మెరుగైన వైద్య చికిత్స అందించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.సుమారు 50 మంది విద్యార్థినులను గుర్తించడం జరిగిందని, ఇందులో 20 మంది పూర్తి స్థాయిలో కోలుకున్నారని కలెక్టర్ తెలిపారు. మిగిలిన విద్యార్థులు కూడా కోలుకుంటున్నారని, ఇద్దరు విద్యార్థినులను మెరుగైన చికిత్స కొరకు విశాఖపట్నం కె జి హెచ్ కి రిఫర్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన విద్యార్థులు ఇంట్లో ఉన్నా లేదా హాస్టల్లో ఉన్నా వారికి ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడానికి, పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. సంఘటనకు సంబందించిన కారణాలను తెలుసు కోవడానికి ఒక రాపిడ్ రెస్పాన్స్ టీమ్ బృందాన్ని ఇప్పటికే ఘటనా స్థలానికి పంపడం జరిగిందన్నారు. ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నారని త్వరలోనే నివేదికలు వస్తాయన్నారు. ఎవరికైనా ఎటువంటి చిన్న ఆరోగ్య సమస్య ఉన్నా వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి వెళ్లేలా వారి తల్లిదండ్రులు తెలియజేయాలని కలెక్టర్ కోరారు.ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడీ, వైద్య ఆరోగ్య శాఖ సూపరింటెండెంట్ నాగ శివ జ్యోతి, డిసిహెచ్ఎస్ నాగభూషణం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# పేద మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ప్రభుత్వం



**గరుగుబిల్లి, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తు మరియు సేవల పన్ను (జి ఎస్ టి) తగ్గింపు వల్ల పేద మధ్యతరగతి వర్గాలకు ఎన్ డి ఏ ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని అరుకు పార్ల మెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపీ టీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) అన్నారు. సూపర్ జి ఎస్ టి... సూపర్ సేవింగ్స్ పై మండల పరిధిలోని దత్తివలస, చిలకాం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అదే విధంగా జి ఎస్.టి తగ్గింపుపై ప్రతి కుటుంబానికి కలిగే లబ్ధిపై ప్రజలకు వివరించారు. అనంతరం ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) మాట్లాడుతూ డబుల్ ఇంజిన్ సర్కారు ద్వారా ఆంధ్రప్రదేశ్ లో డబుల్ బెనిఫిట్స్ సూపర్ సిక్స్ మరియు జి ఎస్ టి 2.0 రూపంలో ప్రజలకు చేరువవుతుందని తెలి పారు.అదే విధంగా జి.ఎస్.టి 2.0 కింద ప్రజలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామన్నారు ప్రజలు వినియోగించే నిత్యవసర సరుకులపై జి ఎస్ టి తగ్గింపుతో ఏమిరా లబ్ది చేకూర నుందో ప్రతి కుటుంబానికి తెలియ జేస్తున్నామన్నారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేయడం జరుగుతుందన్నారు.అర్హు లైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరమ్మతోపాటు పలు వురు తెలుగుదేశం పార్టీ నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిజిటల్ బుక్ ఆవిష్కరించిన వైకాపా శ్రేణులు

**- జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు,వైకాపా కన్వీనర్ అచ్యుతరావులు - వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమం - కార్యకర్తలు అధైర్య పడొద్దు జడ్పీ వైస్ బాపూజీనాయుడు**



**గరుగుబిల్లి, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** అన్యాయానికి గురవుతున్న వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం మాజీ ముఖ్యమంత్రివర్యులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డిజిటల్ బుక్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఆవిష్కరించారు. ఈమేరకు ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు, పెద్దూరు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లం నాయుడు, ముదిలి గౌరునాయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్రాపు సత్యనారాయణ మాస్టారు, అంబటి గౌరునాయుడు, రావివలస గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స అప్పడు, ఉప సర్పంచ్ గుంట్రెడ్డి పద్మావతి, గంట తాతబాబునాయు డు, అక్కేన వెంకటనాయుడు, బొత్స తాతబాబునాయుడు, మద్రాపు కృష్ణ తదితరులు డిజిటల్ బుక్ ను ఆవి ష్కరించారు.పార్వతీపురం మన్యం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రు చర్ల పరీక్షిత్ రాజు, మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు పాముల పుష్పశ్రీవాణి పిలుపు మేరకు డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమంను నిర్వహించడం జరిగిందని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు తెలిపారు.అనంతరం ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాపూజీనాయుడు మాట్లా డుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకే పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు కష్టపడి పని చేసే కార్యకర్తలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందన్నారు. మండల వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్యుతరావు మాట్లాడుతూ కష్టపడి పని చేసే కార్యకర్తలకు ఎంతో ప్రాధా న్యత ఇవ్వడం జరుగుతుందని ఈ విషయమును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఇప్ప టికే స్పష్టం చేయడం జరిగిందన్నారు.

# ప్రజలు అందించిన ప్రతి వినతిని పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తా

## – ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర





**పార్వతీపురం, అక్టోబర్ 03, మేజర్ న్యూస్ :** ప్రజలు విన్నవించిన ప్రతి సమస్యను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు అందించిన వినతులను స్వీకరించి పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ఇళ్ల స్థలాలు, ఇల్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, భూ సమస్యలు పరిష్కరించాలని, తదితర సమస్యలపై వినతులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చిన వినతులపై సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఆయా శాఖల అధికారులు కూడా సహకరించాలని సూచించారు. నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి సమస్య ఎదురైనా నేను ముందుండి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే హామీతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# నష్టపోయిన ప్రతీ రైతుకు నష్టపరిహారం అందేటట్టు చర్యలు తీసుకోవాలి

## – ఉద్యానవన, వ్యవసాయ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే నిమ్మక

## – రైతులను పరామర్శించి నష్టపరిహారం మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే నిమ్మక

**పాలకొండ, మేజర్ న్యూస్ :** వీరఘట్టం మండలం కంబర గ్రామంలో నిన్న ఏర్పడిన తుఫాన్ గాలుల కారణంగా 380 ఎకరాలలో పడిపోయి నష్టం కలిగిన అరటి పంటను పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ పరిశీలించారు. దశమంతుపురం గ్రామం నందు 20 ఎకరాలలో నష్టపోయిన అరటి పంటను, నడిమికెళ్ళ గ్రామం నందు 20 ఎకరాలలో నష్టపోయిన అరటి పంటను, చిట్టిపులివలస గ్రామం నందు 80 ఎకరాలలో నష్టపోయిన అరటి పంటను, 70 ఎకరాలలో నష్టపోయిన మొక్కజొన్న పంటను శాసనసభ్యులు పరిశీలించారు.



ఈ సందర్భం గా ఉద్యానవన అధికారులకు, వ్యవసాయ అధికారులకు సూచనలిస్తూ నష్టపోయిన ప్రతీ రైతును గుర్తించాలని, నష్టపోయిన పంటలను సరిగా లెక్కకట్టి ప్రభుత్వానికి నివేదించాలని, సదరు రిపోర్టులు మా కార్యాలయానికి పంపమని ఆదేశిస్తూ, సదరు రిపోర్టులు గౌరవ ఎమ్మెల్యే కూడా ప్రభుత్వ పెద్దలకు విన్నవించి, సత్వరమే నష్టపరిహారం మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భం లో నష్టపోయిన రైతులను పరామర్శించి, ప్రభుత్వం నుండి నష్టపరిహారం మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈయన తో పాటు పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, ఉదయాన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 4 నుండి 7వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సేవలు నిలుపుదల

**పాచిపెంట, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** ఈనెల 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ శాఖలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సేవలు నిలుపుదల చేస్తున్నట్లు బ్రాంచ్ మేనేజర్ పీవీ సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఖాతాదారులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ నెం. CG-DL-E-07042025-262329, తేదీ 07-04-2025 ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులుగా ఏర్పాటు చేయడం జరిగింది. 1. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, 2. ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, 3. చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, 4. సప్తగిరి గ్రామీణ బ్యాంక్, విలీనం కాబడి 01-05-2025 నుండి ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ గా ఏర్పాటు చేయటం జరిగింది.

ఈ విలీనానికి సంబంధించి, కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ అనుసంధానం యొక్క సాంకేతిక ప్రక్రియ కారణంగా, బ్యాంకింగ్ సేవలు మరియు UPI, మొబైల్ బ్యాంకింగ్, ATM, ఇంటర్నెట్ బ్యాంకింగ్ మరియు AEPS మొదలైన అన్ని ఆన్‌లైన్ లావాదేవీలు సేవలు 04-10-2025 సాయంత్రం 6:00 నుండి 07-10-2025 ఉదయం 10:20 AM వరకు ఆంధ్ర ప్రదేశ్ శాఖలో అందుబాటులో ఉండవు. గ్రామీణ బ్యాంక్ పూర్వపు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, చిత్తూరు, కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి మరియు గుంటూరు జిల్లాలలో (గతంలో ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మరియు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ శాఖలు) గా ఉండేవి. మా విలువైన కస్టమర్‌లకు కలిగిన అసౌకర్యానికి మేము హృదయపూర్వకంగా చింతిస్తున్నాము. ఈ డౌన్ టైమ్‌ను పరిగణనలోకి తీసుకుని కస్టమర్‌లు తమ ఆర్థిక లావాదేవీలను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని మనవి చేస్తున్నాము. మేము మీకు అన్ని సమయాలలో అత్యుత్తమ బ్యాంకింగ్ సేవలను అందించడానికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# వరద భాదిత గ్రామాల్లో పర్యటించిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి

**గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 3 (మేజర్ న్యూస్) :** నిన్న ఏర్పడిన అల్పపీడనము వలన నాగావళి నది,ముంపు గ్రామాల్లో జియ్యంవలస మండలం బాసంగి మరియు కొమరాడ మండలం కల్లికోట గ్రామాలలో శు క్రవారం ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యేతోయక జగదీస్వరి పర్యటించారు.ముంపుకు గురి అయిన, వరి,ప్రత్తి, ఉద్యాన పంటలు పరిశీలించి నష్టపోయిన రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సంబంధిత శాఖల అధికారులు కు నష్టపరిహారం కోసం, తగు ప్రతి ఫాదనలు తయారుచేసి ప్రభుత్వం కి అంద చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో త్రాగు నీరుకి క్లోరినేషన్, శానిటేషన్ చేయాలని, మెడికల్ క్యాంప్, వెటర్నరీ క్యాంప్, ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొంగు సురేష్, జియ్యంవలస మండల పార్టీ అధ్యక్షులు జోగి భుజంగరావు, దత్తి లక్ష్మణరావు, రామారావు మాస్టర్, కొమరాడ మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ పాత్రుడు, టిడిపి ప్రధాన కార్యదర్శి కిషోర్ పలువురు కూటమి నాయకులు, అధికారులు పాల్గొ న్నారు.



# సోషల్ ఆడిట్ ప్రారంభం

**సీతానగరం అక్టోబర్ 3 మేజర్ న్యూస్ :** మండలంలో ఏప్రిల్ 2024నుండి మార్చి 2025వరకు జరిగిన ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ ప్రారంభమైనట్లు ఎస్ఆర్‌పి రామచంద్రరావు, ఏపిఓ బాలకృష్ణ, జెఈ సోమేశ్వరరావులు తెలిపారు. 35 గ్రామ పంచాయతీలో నెలరోజులపాటు సోషల్ ఆడిట్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఎస్ ఆర్ పితో పాటుడిఆర్ పి లు ఎనిమిది మంది సత్యం,జి సతీష్, హరి, తిరుమలరావు, ఎం నరేష్ ఎం మధుసూదనరావు, జి గుంపస్వామి, టి రవిల ఆధ్వర్యంలో వి ఎస్ ఏ లు సోషల్ ఆడిట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయిలో పూర్తయిన తర్వాత మండల స్థాయిలో సామాజిక వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.

# కురుపాం గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించిన రాష్ట్ర మలేరియా బృందం



**గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 03 (మేజర్ న్యూస్) :** కురుపాంలోని శివన్నపేట పరిధిలో గల ఏపీ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ఇటీవల జరిగిన విద్యార్థుల అస్వస్థత పరిణామాల కారణాలను పరిశోధిం చేందుకు రాజధాని విజయవాడ నుండి ముగ్గురు సభ్యులతో కూడిన బృందం శుక్రవారం వచ్చింది. పాఠశాలకు ప్రస్తుతం దసరా సెలవులు అయినప్పటికీ పరిసర ప్రాంతాలలో బ్రీడింగ్ ఉనికిని పరిశోదించారు. జె డి డాక్టర్ మల్లీశ్వరి పాఠశాల ప్రిన్సిపాల్ అనురాధతో మాట్లాడి పిల్లలకు అవసరమైన పచ్చకామెర్ల టెస్టు లను పరిశీలించి తగిన సలహాలు అందించారు.విస్తరణాధికారి హరి మాట్లాడుతూ.. పాఠశాల ఆవరణలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం జరిగినప్పుడే ఇలాంటి ఎపిడమిక్ లు రాకుండా ఉంటాయని అన్నారు. హాస్టల్ వార్డెన్ ను పార్వతీశం విద్యార్థుల ఆరోగ్య వివరాలను అడిగి వారి అస్వస్థతకు కారణాలు ఆరా తీశారు. అనంతరం జిల్లా మలేరియా అధికారి మణి మాట్లాడుతూ విద్యార్థుల ఈ స్థితికి కలుషిత నీరే కారణం కావచ్చు అని, మలేరియా లక్షణాలు ఎవరికి లేవని నిర్ధారణ పరీక్షలలో తేలిందని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ, జిల్లా కన్సల్టెంట్ రామచంద్ర, సబ్ యూనిట్ అధికారి రాధా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధి హామీ గ్రామసభలలో పలు తీర్మానాలు



**సీతానగరం అక్టోబర్ 3 మేజర్ న్యూస్ :** గ్రామాలలో సమస్యలు పరిష్కారానికి ఉపాధి హామీ గ్రామసభలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ మేరకు పల్లు గ్రామంలో సచివాలయంలో సచివాలయ కార్యదర్శుల అధ్యక్షతన ప్రజాసమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించారు.సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు, నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్బంగా మహాత్మ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనం తరం పలువురు గ్రామంలోని పలు సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా సమస్యల పరిష్కారానికి నమోదు చేసుకుని నివేదికలను పై అధికారులకు తెలియజేయడం జరుగుతుందని పలు గ్రామాల సర్పంచులు అధికారులు ఆయా గ్రామస్తులకు తెలియజేయడం జరిగింది. ఆయా గ్రామాలలో సర్పంచులు. ప్రజాప్రతినిధులు స్థానిక గ్రామస్తులతో పాటు మండల. సచివాలయ స్థాయి అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ,సూపర్ సేవింగ్స్

**మునగపాక, అక్టోబర్ 3, మేజర్న్యూస్:** మండల లో మహిళా సమైక్య నందు తగ్గిన జిఎస్టి రేట్లపై మహిళా సమైక్య ఆధ్వర్యంలో 56 గ్రామ సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు మరియు గ్రామ సంఘం వివోఏలకు. 74 మందిమహిళాలు కు అవగాహన సదస్సును మండల మహిళా సమైక్య అధ్యక్షులైన అన్నపూర్ణ ఆధ్వర్యంలో జరిగింది ఈ సమావేశంలో నిత్యవసర సరుకులపై అనగా సబ్బులు టూత్ పేస్ట్ టేబుల్ వేరు సామాన్లను గతంలో ఉన్న జీఎస్టీ ఇప్పుడున్న జీఎస్టీ పై అవగాహన కలిగి చేసి ఎంత ఆదా అవుతున్నదనే విషయాన్ని సభ్యులకు వివరంగా తెలియజేసి ఉన్న నెలవారి కుటుంబానికి ఆదాయ. ఫుడ్ డైరీ అండ్ బేకరీ హెల్త్ కేర్.మెడిసిన్స్.సానిటరీ నాప్కిన్స్.ప్రయాణము మరియు హెూటల్స్ పై జిఎస్టి బెటర్ సింపుల్ 2.0 సంస్కరణలతో రోజువారి ఉపయోగించే చాలా ఉత్పత్తులపై జిఎస్టి 0%పర్సెంట్ 5%పర్సెంట్ రెండు పనులు స్లాబ్ లను మాత్రమే గవర్నమెంట్ ద్వారా పేద నిరుపేదల అయిన కుటుంబాలకు చాలా ఉపయోగకారిగా ఉంటుందని దీని మూలంగా ప్రతి కుటుంబంలోని సంవత్సరానికి సుమారుగా 14640 హాజరవుతుందని ఇది ప్రతి కుటుంబానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేసియున్నారు ఈ ఈ కార్యక్రమంలో ర్యాలీగా సభ్యులందరూ పీఎం కి. సీఎం కి. డిప్యూటీ సీఎం కి. ఎమ్మెల్యే



విజయ్ కుమార్ కి. జీఎస్టీ రేట్లు తగ్గించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఎంపీడీవో కార్యాలయం దగ్గర మానవహారాన్ని కూడా ఏర్పాటుచేసి ప్రభుత్వానికి మహిళలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమానికి డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ టి. ప్రతిభా దేవి,ఎగ్జిక్యూటివ్ టాక్స్ అసిస్టెంట్ పెతకం శెట్టి శ్రీనివాస్, ఏపీఎం బాలరాజు, మునగపాక మండలం పరిషత్ సీనియర్ అసిస్టెంట్ CH లక్ష్మి. పద్మజ.రవి, డి ఆర్ డి ఎ వెలుగు ఏపీఎం Y.బాలరాజు సిసి లు వేణు.అనురాధ శ్రీను. నాగమణి. నిర్మల.రమణ, అకౌంటెంట్ త్రివేణి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

: రాజన సంజీవ్



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 3, మేజర్న్యూస్:** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ సేవా సమితి ఆధ్వర్యంలో అచ్యుతాపురం మండలం పూడి ఆర్అండ్ఆర్ కాలనీ వైఎస్ఆర్ నగర్ లో ఎంపియూపి స్కూల్ నందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 56 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారని రక్త దానం శిబిరం నిర్వాహకులు రాజాన సంజీవ్ మరియు వారి మిత్ర బృందం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ మెగా బ్లడ్ క్యాంపును నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ బ్లడ్ క్యాంప్ వలన వచ్చిన రక్తాన్ని ఎంతోమంది ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి, గర్భిణీ స్త్రీలకు, ఉపయోగపడుతుందని, రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ లాలం నరేంద్ర, మాసవరపు కాసుబాబు,పండు,పవన్,హేమంత్

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు

**అచ్చుతాపురం, అక్టోబర్ 3, మేజర్న్యూస్:** ఎలమంచి నియోజక వర్గంలో అచ్చుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగాఢ నాగేశ్వరరావు మాట్లాడుతూ గూగుల్ను అడ్డుకునేందుకు వైసిపి పార్టీ మాస్టర్ ప్లాన్ వేసి అడ్డంగా దొరికిపోయిందని, ఆంధ్రప్రదేశ్ ను గ్లోబల్ మ్యాప్ పై నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రపంచ పఖ్యాత కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చిందని, రాష్ట్రానికి




పరిశ్రమలు తీసుకురావాలి, తద్వారా రాష్ట్ర అభివృద్ధిని చేయాలని గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంటే వాటిని అడ్డుకోవడం కోసమే పనిగా వైసిపి పార్టీ వ్యవహరిస్తుందని, మొన్న రాష్ట్ర అభివృద్ధిలో పాల్పంచుకోవడానికి వచ్చిన టిసిఎస్ ను అడ్డుకునేందుకు వైసిపి నేతలు పావులు కదిపారని, టిసిఎస్ స్థాపనకు ప్రభుత్వం ఎకరా 99 పైసలకే భూమి కేటాయిస్తే దానిపై హైకోర్టుకు వెళ్లి చివాట్లు తినిందని, నేను టిసిఎస్ భవన కట్టడం పూర్తి అయిందని త్వరలో సంస్థ కార్య కలాపాలం మొదలు పెట్టనని, నేడు అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా విశాఖకు మరో దగ్గర గూగుల్ ను రప్పించడానికి మా యువ నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ నేతృత్వంలో ఐటి శాఖ అహర్నిశలు కష్టపడి పని చేస్తుందని, చివరకు ఆరు బిలియన్ డాలర్లు పెట్టుబడితో అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటుకు గూగుల్ సంస్థ ముందుకు వచ్చిందని, భీమిలి నియోజవర్గంలో తుర్లవాడలో గూగుల్ స్టేటస్ సెంటర్ ఏర్పాటుకు రైతుల నుంచి భూములు సేకరించి 200 ఎకరాల కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మార్కెట్ ధర ప్రకారం ఎకరాకు 12 లక్షలు తులత ప్రకటించిన రైతులు విజ్ఞప్తి మేరకు ఎకరాకు రెండు 2.55 లక్షలు పెంచి ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, పెంచిన దానితో కలిపి మార్కెట్ ధర 19.55 లక్షలకు అంటే భూసేకరణ చట్ట ప్రకారం 2.5 రెట్లు పరిహారంగా ప్రభుత్వం ఇచ్చేందుకు పెద్ద మనసుతో ముందుకు వచ్చిందని, ఉసేకరణకు ఇబ్బందులు తొలగిపోయాయని, వరల గూగుల్ భావిస్తున్న తరుణంలో రైతుల ముసుగులో వైసీపీ నేతలు కోర్టులో కేసులు వేసారని, వైసీపీ నేతలు వారి బినామీ పేర్లతో ఉన్న భూమిని కాపాడటంతో పాటు విశాఖకు గూగుల్ సంస్థ వస్తే రాష్ట్ర అభివృద్ధిని ఆపడం ఎవరి తరం కాదని భావించి అడ్డుకునే ప్రయత్నం మొదలుపెట్టారని, ఆనందపురం, పద్మనాభం, పెందుర్తి, భీమిలి మండలాల పరిధిలో జగన్ హయాంలో కొందరు వైసీపీ నేతలు, వైసిపి సంహిత ప్రభుత్వ అధికారులు బినామీల పేర్లతో పెద్ద ఎత్తున డి పట్టా భూములను కొనుగోలు చేశారని, ఐదేళ్ల వైసీపీతో అండ కాకి కీలక పోస్టులో పనిచేసిన ఒక ప్రభుత్వ అధికారి కొందరు బినామీ పేర్లతో 300 ఎకరాల్లో పాగా వేశారని, ఉత్తరాంధ్ర వైసీపీ పెద్దలు కూడా తమ బినామీ పేర్లతో ఎస్సీలకు చెందిన డీ పట్టాలు 100 ఎకరాలకు కొనుగోలు చేసి ఒప్పందాలు చేసుకున్నారని, ప్రస్తుతం గూగుల్ సంస్థకు ప్రభుత్వం కేటాయించాలనుకున్న భూమి కూడా అవే కావడంతో వైసిపి బినామీలు గూగుల్ ను అడ్డుకున్నందుకు కోర్టుకు ఎక్కారని, చనిపోయిన ఓ రైతు పేరుతో కేసు వేయడంతో వైసిపి కుట్ర బట్టబయలు అయిందని, వైసీపీ నేతలు ఎన్ని అడ్డంకులు సూచించిన ఎన్ని కుట్రలు పడిన రాష్ట్ర అభివృద్ధిని ఎవరు ఆపలేరని, ప్రజల ఆశీర్వాదం, భవిష్యత్తు తరాల ఆకాంక్షలతో రాష్ట్రం ముందుకు వెళుతుందని గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రగతిని ఎవరు అడ్డుకోలేరని, గూగుల్, టీసిఎస్, కాగ్నిజెంట్, యాక్షమాచర్ రాకతో ఐటీ హబ్ గా విశాఖ వెలగ ఉందని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పీల తులసీరామ్, కాండ్రేగుల అప్పారావు, క్లస్టర్ ఇంచార్జ్ యాండ్రా అప్పలనాయుడు, లాలం రాజు తదితరులు పాల్గొన్నారు

# గాంధీ జయంతి రోజున బోగేష్ సేవా కార్యక్రమాలు



**మునగపాక, అక్టోబర్ 3, మేజర్న్యూస్:** మండలంలో పాటిపల్లి యూపీ పాఠశాలలో బాపూజీ గ్రామీణ సంక్షేమసంఘం అధ్యక్షుడుమొల్లేటి భోగేశ్వరరావ్ ఆధ్వర్యంలో,గత 27సవత్సరాలుగా గ్రామస్తులకు సేవా కార్యక్రమం లు నిర్వహిస్తున్నారు, గురువారం గాంధీ జయంతి రోజున గ్రామంలో ఉన్న,15మంది నిరు పేదవారికి 25 కేజీల రైస్ బ్యాగ్ తన సొంత డబ్బులతో మొల్లేటి భోగేశ్వరరావు పేదలకు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి మునపాక మండల జనసేన పార్టీ అధ్యక్షులు, టెక్కలి పరశు రాం ముక్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన చేతుల మీదుగా బాపూజీకి పూలమాలవేసి,పేదలకు, రైస్ బ్యాగులను, పండ్లు,పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఆడారి గోవిందా, పాలిసెట్టి జగదీష్ మూర్తి, సన్యాసిరావు, ఆడారి భాస్కరరావు, బి శెట్టి లక్ష్మణరావు కొయ్యలడ లచ్చబాబు, A నాయుడు పాల్గొన్నారు.

# వచ్చే ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టిన కార్యదర్శి

**రావికమతం, అక్టోబర్ 3, మేజర్న్యూస్:** వచ్చే ఆర్థిక సంవత్సరానికి మేడివాడ మేజర్ పంచాయతీ అంచనా బడ్జెట్ ను పంచాయతీ కార్యదర్శి దాలి నాయుడు ప్రవేశపెట్టారు. శుక్రవారం సర్పంచ్ మద్దతు లీలా వెంకట నాగరత్నం అధ్యక్షతన పంచాయతీలో గ్రామ సభ నిర్వహించారు . ఈ సందర్భంగా




ఇంటి పనులు, వృత్తి పనులు, తలసరి గ్రాంట్ , సంత వేలం పాట, తదితర పద్దులు, ఆర్థిక సంఘం నిధులు ద్వారా పంచాయతీకి 24 లక్షల 93 వేల 952 రూపాయలు నిధులు వస్తాయని అంచనా వేశామన్నారు. ఈ నిధులతో పారిశుధ్య పనులు, వేతనాలు, త్రాగునీటి సరఫరా, వీరు దీపాల నిర్వహణ తదితర సేవలు అమలు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునర్దించాలి సిఐటియు

**అచ్చుతాపురం, అక్టోబర్ 3, మేజర్న్యూస్:** అచ్చుతాపురం (సిఐటియు ) అచ్చుతాపురం భవన నిర్మాణ కార్మికుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము మండల కన్వీనర్ కె సోమునాయుడు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునర్దించాలని డిమాండ్ చేశారు. సుమారు 7 సంవత్సరాలుగా సంక్షేమ బోర్డులో కార్మికులకు అందాల్సినటువంటి పథకాలను అమలు చేయలేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిలిపివేస్తూ 12 14 మెమోను జారీ చేసి, ఇసుక కొరత, కరోనాకాలం,నోట్ల రద్దు,




కష్టకాలంలో కార్మికులు ఏ రకంగా మోసం చేసిందో. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సంక్షేమ పథకాలు అందిస్తామని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, కూటమి ప్రభుత్వం కూడా కార్మికులను మోసగిస్తుందని ఆరోపించారు. కోట్లాది రూపాయలు సంక్షేమ బోర్డులో ఉంటున్న ప్రభుత్వ అవసరాలకు ఉపయోగిస్తుంది తప్ప సంక్షేమ బోర్డులో సభ్యులుగా ఉన్న 32 రకాల నిర్మాణ కార్మికులకి ఎటువంటి సహాయం అందించలేదని అన్నారు. ఈ ఏడేళ్ల కాలంలో అనేకమంది కార్మికులు ప్రమాదాల కి గురై వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి అన్నారు. కార్మికులు పోరాడితే తప్ప సంక్షేమ బోర్డుని కాపాడుకోలేని పరిస్థితి దాపురించింది అన్నారు . ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక కార్మిక సంఘం నాయకులు రాజన్న అప్పలనాయుడు కె రాజు ఎల్ శ్రీను పైడిరాజు నాగేశ్వరావు వసంత చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 9న నర్సీపట్నం మెడికల్ కళాశాలను సందర్శించనున్న మాజీ ముఖ్యమంత్రి జగన్

నర్సీపట్నం, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని మాకవరపాలెం మండలంలో నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన నర్సీపట్నం మెడికల్ కళాశాల భవనాలను ఈనెల 9న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సందర్శించనున్నారని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మాకవరపాలెంలో మెడికల్ కళాశాల పరిశీలనకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వస్తుండడంతో నర్సీపట్నంలో మెడికల్ కళాశాల వ్యవహారం వేడెక్కింది. గత వైయస్సార్ సీపీ ప్రభుత్వంలో 630 పడకల ఆసుపత్రి, కళాశాల నిర్మాణాన్ని ప్రారంభించారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిర్మాణ పనులు నిలిచిపోయాయి. పి పి పి విధానంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 10 మెడికల్ కళాశాలలను నిర్మించడానికి కూటమి ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. అందులో నర్సీపట్నం మెడికల్ కళాశాల కూడా ఒకటి. పి పి పి నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వమే మెడికల్ కళాశాలలను నిర్వహించాలని రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి శ్రేణులు ఆందోళనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి నర్సీపట్నం మెడికల్ కళాశాలను సందర్శించడానికి ఈనెల 9న రానుండడంతో రాజకీయ ప్రాధాన్యత సంచరించుకుంది. శుక్రవారం మాకవరపాలెం మండలం భీమబోయినపాలెం వద్ద మెడికల్ కాలేజ్ ను రాష్ట్ర వైఎస్ఆర్సిపి ప్రోగ్రామ్స్ కన్వీనర్ తలశిల రఘురాం మాజీ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ స్థానిక శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర గణేష్ అనకాపల్లి వైసిపి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ విశాఖపట్నం వైసిపి అధ్యక్షులు కేకే రాజు మరియు పార్టీ నాయకులు సందర్శించారు .



# డైట్ కళాశాలలో ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభం

**అనకాపల్లి, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ అటనమస్ లో బి.ఎస్.ఎన్.ఎల్ వారి సహకారంతో 17 లక్షల విలువ గల రీసెర్చ్ , ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవం గురువారం చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జి.ప్రసాద్ రెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజర్, ఎం ఎస్ ఎం ఇ టెక్నాలజీ సెంటర్, డాక్టర్ ఎం సత్య ప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్ బి ఎస్ ఎన్ ఎల్, విశాఖపట్నం ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ రిసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ఇన్క్యూబేషన్ ల్యాబ్ విద్యార్థులకు, అధ్యాపకులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, పరిశ్రమ, విద్యా రంగం మధ్య ఉన్న అంతరాన్ని పూరిస్తుందని వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐదు రోజుల పాటు డైట్ అధ్యాపకులకు “ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం” - బి ఎస్ ఎన్ ఎల్ వారి సహకారంతో ఈ సి ఈ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో “ అన్ఫోల్డింగ్ నెక్స్- జెన్ నెట్వర్క్ ఇన్ టర్న్ ఆఫ్ ఇండస్ట్రీ ఆటోమేషన్” పై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ను అక్టోబర్ 3 నుండి 7వ తారీఖు వరకు నిర్వహించనున్నామని కన్వీనర్ డాక్టర్ జి.వి.శ్రీధర్ తెలియజేశారు. జి.ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ“రిసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ఇన్క్యూబేషన్ ల్యాబ్ విద్యార్థులకు, అధ్యాపకులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, పరిశ్రమ, విద్యా రంగం మధ్య ఉన్న అంతరాన్ని పూరిస్తుంది” అని తెలిపారు. ఈ ఎఫ్.డి.పి ద్వారా అధునాతన టెక్నాలజీస్ ఐఓటి, ఏఐ, డ్రోన్ టెక్నాలజీ, ఇండస్ట్రియల్ ఐఓటిలలో అధ్యాపకులకు అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ మొట్టమొదటి సరిగా బి.ఎస్.ఎన్.ఎల్ ఆధ్వర్యంలో మన డైట్ కళాశాలలో ఇటువంటి ఫ్యాక్టరీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించడం చాలా గర్వకారణంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.వైకుంఠ రావు, కన్వీనర్ డాక్టర్ జి.వి.శ్రీధర్, ఈ.సి.ఈ విభాగాధిపతి డాక్టర్ పి.పూర్ణ ప్రియ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.




# రోడ్డు విస్తరణ ఎమ్మెల్యే విజయ్ కుమార్ కే సాధ్యం

**మునగపాక, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** అనకాపల్లి బైపాస్ నుండి అచ్యుతాపురం జంక్షన్ వరకు గల రోడ్డు విస్తరణ పనులు గత 18 సంవత్సరాల నుండి ముందుకు సాగక పోగా అప్పటి పాలకులు రోడ్డు విస్తరణ అదిగో ఇదిగో అంటూ కాలక్షేపం చేసుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఎన్నో ప్రమాదాలకు గురయ్యారు, నియోజకవర్గ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ ప్రతిపక్షంలోనూ అధికారంలోనూ రోడ్డు విస్తరణ మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టి, పట్టు వదలని విక్రమార్కుడిలా తన అనుకున్న రోడ్డు విస్తరణ మీద అటు ప్రభుత్వంలో పెద్దలు కలిసి రోడ్డు విస్తరణ ఆవశ్యకతను వివరించి అందుకు గల ఏర్పాట్లను ప్రభుత్వం పెద్దల చేత ఒప్పించి అలాగే రోడ్డు విస్తరణలో నష్టపోతున్న ప్రజలను చైతన్యపరిచి అందుకు గల సమస్యలను అధిగమించి భగీరథుడు వలె రోడ్డు విస్తరణ పనులను పరుగులు పట్టించడం జరుగుతుంది అందులో భాగంగా మునగపాక హరిపాలెం శిథిలావస్థలో ఉన్న వంతెనలను స్థానేనా కొత్త వంతెనలను త్వరితగతిన నిర్మించటం వాటి గుండా అప్రోచ్ రోడ్లు నిర్మించి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చేయడం కూడా జరిగింది అలాగే కొండకర్ల మొదలుకొని అనకాపల్లి బైపాస్ వరకు సపోర్టింగ్ వారి నిర్మాణం కూడా త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవడం జరిగింది, ఈ రోడ్డు పూర్తయిన తర్వాత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేరు నిలుస్తుందనే దొడ్డి శ్రీనివాసరావు అన్నారు



# దేవరాపల్లిలో పదిమందిపై కేసు నమోదు

**- డి.ఎస్.పి శ్రావణి**

**దేవరాపల్లి, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** దేవరాపల్లిలో వాట్సాప్ చాటింగ్ వివాదం గురువారం రాత్రి ఘర్షణ కు దారితీసింది రెండు వర్గాలు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు.ఎస్పీ తూహీన్ సిన్హా ఆదేశాలమేరకు డిఎస్పి ఎం శ్రావణి శుక్రవారం దేవరాపల్లి పోలీస్ స్టేషన్ లో ఇరు వర్గాల ను గట్టిగా మందలించారు. గ్రామ శాంతిని భంగం చేస్తే రౌడీషీట్లు తెరవడంలో వెనకాడమని హెచ్చరించారు.పదిమందిపై కేసులు నమోదు చేసి బైండోవర్ చర్యలు చేపట్టారు.



# అభయాంజనేయ స్వామి విగ్రహానికి విరాళం

**దేవరాపల్లి, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం దేవరాపల్లి గ్రామంలోని నాలుగు రోడ్ల జంక్షన్ లో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహం అభివృద్ధి కొరకు దేవరాపల్లి హనుమాన్ యూత్ తరుపున 20,116 రూపాయలను ఆలయ ధర్మకర్త అయినటువంటి మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావుకి హనుమాన్ యూత్ సభ్యులు ఇవ్వడం జరిగింది.



# మేడివాడ సహకార సంఘాన్ని ఆదుకుంటాం

**రావికమతం, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** నష్టాల్లో ఉన్న ప్రాథమిక సహకార సంఘాన్ని ఆదుకుంటామని డిసిసి చైర్మన్ హామీ ఇచ్చారని మేడివాడ సంఘ చైర్మన్ గూటాల చిన్న తెలిపారు.. నూతనంగా నామినేట్ కాబడ్డ పిఎసిఎస్ చైర్మన్ లకు చోడవరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. దీనిలో పాల్గొన్న డిసిసి చైర్మన్ కోన తాతారావు దృష్టికి మేడివాడ సంఘ దుస్థితిని వివరించమన్నారు. దీనికి స్పందించిన చైర్మన్ తాతారావు మాట్లాడుతూ కేవలం వ్యవసాయ సంబంధిత వ్యాపారాలు చేసిన యెడల సంఘాలు నష్టాలకు గురవుతాయన్నారు. వాణిజ్య రంగానికి, గృహ నిర్మాణాలకు, బంగారపు ఆభరణాలు పైన రుణాలు మంజూరు చేసిన యెడల సంఘం నష్టాలు ఊబి నుంచి బయటపడే అవకాశం ఉందని తనకు సూచించారన్నారు. వీటికి అవసరమైన సౌకర్యాలను డిసిసిబి బ్యాంకు సమకూర్చుతుందని చైర్మన్ తాతారావు తెలిపారని మేడివాడ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ చిన్నా విలేకరులకు తెలిపారు.



# జీఎస్టీ తగ్గిదలపై రైతులకు అవగాహన



**మునగపాక, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** మండలంలో మూలపేట గ్రామంలో మండల స్థాయి అధికారులు,జీఎస్టీ పైన రైతులకు అవగాహన కార్యక్రమం లో భాగంగా శుక్రవారం రైతులతో సర్పంచ్ బి శెట్టి గంగఅప్పలనాయుడు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ డి ప్రతిభా దేవి మాట్లాడుతూ రైతులతో ట్రాక్టర్ల పైన మరియు వివిధ పరికరాల పైన తగిన జిఎస్టి గురించి వివరాలు తెలిపారు, అలాగే ట్రాక్టర్ల యొక్క ప్రదర్శన మరియు ర్యాలీ నిర్వహించారు కార్యక్రమానికి బి ప్రతిభా దేవి డిప్యూటీ అడిషనల్ కమిషనర్ జిఎస్టి మరియు అగ్రికల్చర్ ఏ ఈ ఓ లక్ష్మి, పద్మిని,సర్పంచ్ బి శెట్టి గంగ అప్పల నాయుడు , ఉప సర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర,వార్డ్ మెంబర్స్ కాండ్రేగుల శ్రీనివాసరావు, ఎల్లపు హైమావతి, బొడ్డేడ ఆదికుమార్, సరగడం నాగేశ్వరరావు, కాండ్రేగుల నాగేశ్వరరావు, బీసెట్టి నాగేష్ సచివాలయం సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# అన్నం గణేష్ ను అభినందించిన గెద్దం బుజ్జి



**పాయకరావుపేట, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** అమెరికాలో జరగనున్న పారా వాలీబాల్ వరల్డ్ కప్ కు ఎంపికైన ఎస్.రాయవరం మండలం సోముదేవపల్లి గ్రామానికి చెందిన అన్నం గణేష్ ను జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి గెద్దం బుజ్జి అభినందించి నగదు ప్రోత్సాహకం అందించారు.పారా వాలీబాల్ వరల్డ్ కప్ లో బాగా రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని,ప్రభుత్వం వైపు నుంచి కూడా గణేష్ కు ప్రోత్సాహకం అందేల చూస్తానని గెద్దం బుజ్జి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గెద్దం ఆకాష్,ఎస్ రాయవరం మండల యూత్ అధ్యక్షుడు జ్యోతి కుమార్,జనసేన నాయకుడు తేటకాలి అరవింద్,వినోద్ రాయల్స్,మాలెం రాజు,వీసం సాయి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలో సమస్యలు ఏకరువు పెట్టిన గ్రామస్తులు

**రావికమతం, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** మేజర్ పంచాయతీ కొత్తకోట ఉప సర్పంచ్ పందల దేవా అధ్యక్షతన శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్య పనులు, త్రాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉన్నాయని, మండల పరిషత్ స్థలం ఆక్రమించిన అధికారులు పట్టించుకోలేదని, దేవాలయాల పక్కన మాంసం దుకాణాలు నిర్వహిస్తున్న కనీస చర్యలు లేవని, మండల పరిషత్ వాణిజ్య సముదాయానికి ఏళ్ల తరబడి అద్దె వేలంపాట నిర్వహించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో పాల్గొన్న డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి కల్పించుకొని గ్రామస్తులు లేవనెత్తిన సమస్యలను త్వరితన పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. 15వ ఆర్థిక సంఘం పంచాయతీకి 17 లక్షల రూపాయలు మంజూరు కాగా వీటిలో 9,20,000 పారిశుధ్య కార్మికుల వేతనాలు బకాయిలు చెల్లించేమని వివరించారు.



# మహానటి సావిత్రి సాంస్కృతిక కళ్యాణ వేదిక ప్రారంభోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



**పాయకరావుపేట, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** మహానటి సావిత్రి అభ్యుదయ సేవా సంఘం గాంధీనగరం నామవరం ఆధ్వర్యంలో మహానటి సావిత్రి సాంస్కృతిక కళ్యాణ వేదిక ప్రారంభోత్సవ వేడుకలకు సంబంధించిన పోస్టర్ ను జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెద్దం బుజ్జి ఆయన నివాసంలో గురువారం ఆవిష్కరించారు. ఈ ఏడాది వచ్చే నెల నవంబర్ 1వ తేదీ శనివారం ఉదయం 9.45 నిమిషాలకు ఈ కళ్యాణ వేదికను ప్రారంభిస్తున్నట్లు మహానటి సావిత్రి అభ్యుదయ సేవ సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గెద్దం ఆకాష్,గెద్దం వెంకటేశ్వర గాంధీ,నాగం వెంకటలక్ష్మి,ఇసరపు తాతారావు,గదుల లోవరాజు,పల్లి దుర్గారావు,కొత్తపల్లి చిట్టిబాబు, తాకాసి రవిచంద్ర,డి.అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మార్జిన్ లో తుప్పలు తొలగించండి



**రావికమతం, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న రోడ్డు మార్జిన్ లో పేరుకుపోయిన తుప్పలు తొలగించాలని గ్రామస్తులు కోరారు. జెడ్ బెన్నవరం పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో పలువురు ప్రజలు మాట్లాడుతూ దొండపూడి నుంచి కిత్తంపేట, దొండపూడి నుంచి జెడ్. బెన్నవరం వెళ్లే రహదారులు ఇరుపక్కల తుప్పలు దొంకలు బలిసి రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందన్నారు . రాత్రి వేళలో ఈ రహదారిల లో ప్రయాణం మరింత భయంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామలక్ష్మి, మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షుడు సాలాపు రమేష్ పంచాయితీ కార్యదర్శి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా మల్లేశ్వరీ ఆలయంలో ఘనంగా ముగిసిన దేవీ నవరాత్రులు

**నర్సీపట్నం, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం శ్రీ దుర్గా మల్లేశ్వరీ అమ్మవారి దేవస్థానం వద్ద దసరా శరన్నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు . ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, పది రోజుల పాటు జరిగిన ఈ అన్నప్రసాద కార్యక్రమంలో సుమారు 25 వేల మంది భక్తులు ప్రసాదం స్వీకరించారని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం కమిటీ సభ్యులు మరియు దేవాదాయ శాఖ అధికారులు అద్భుతమైన ఏర్పాట్లు చేశారని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, దేవాదాయ శాఖ అధికారులు, దేవాలయ కమిటీ అధ్యక్షులు జంపన నాగేంద్ర రాజు సభ్యులు పాల్గొన్నారు.

# నూకాంబికా అమ్మవారి సన్నిధిలో మూడు జిల్లాల కలెక్టర్లు



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు విజయదశమి సందర్భంగా గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆలయాన్ని దర్శించారు. ఆలయ సహాయ కమిషనర్ కేవీఎల్. సుధారాణి, ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) కలెక్టర్లకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అధికారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శమీ వృక్ష పూజలో పాల్గొన్నారు.శుక్రవారం ఆలయ మండపంలో పూర్ణాహుతి, అవబృధస్నానంతో నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ముగిశాయి.

# ఎంవీఆర్ కు గైపురి రాజు ఘన సన్మానం

**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవీఆర్) ను విజయదశమి సందర్భంగా వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా బూత్ వింగ్ అధ్యక్షులు గైపురి రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా



ఎంవీఆర్ కు రాజు పూలబొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఎంవీఆర్ తో రాజు మాట్లాడుతూ మీరు కోరుకున్న రంగంలో ఎలాంటి అవరోధాలు లేకుండా విజయపథంలో ముందుకు సాగాలని అమ్మ వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ కలగాలని గైపురి రాజు ఆకాంక్షించారు.తదుపరి ఎంవీఆర్, రాజు కుటుంబ సభ్యుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని, ఎల్లప్పుడూ తన ఆశీ స్సులు ఉంటాయని గైపురి రాజుకు భరోసా ఇచ్చారు. తదనంతరం పరస్పరం విజయదశమి శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# జీఎస్టీ ధరల తగ్గింపు పై అవగాహన ర్యాలీ

**– మండల వ్యవసాయ అధికారిణి ఎల్ వై కాంతమ్మ**



**దేవరాపల్లి, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారిని ఎల్ వై కాంతమ్మ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ 2.0 భాగంగా వ్యవసాయ పరికరాలు ధరలు తగ్గాయని రైతులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ అధికారిని ఎల్, వై కాంతమ్మ మాట్లాడుతూ గతంలో 12శాతం 18 శాతం ఉన్న జీఎస్టీ ప్రస్తుతం ఐదు శాతం గా ఉందన్నారు.కిసాన్ డ్రోన్లు, స్ప్రే యర్లు,ట్రాక్టర్లు ధరలు తగ్గాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, రైవాడ ప్రాజెక్టు చైర్మన్ పోతల పాత్రునాయుడు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాలి బాబు,రైవాడ మాజీ సర్పంచ్ చల్లా తాతయ్యలు , వార్డ్ మెంబర్ కొల్లి ఈశ్వరరావు, వెంకన్న దొర, గవిరెడ్డి దేముడు నాయుడు, వ్యవసాయ విస్తరణ అధికారి కిరణ్, కూటమి నాయకులు, రైతులు ర్యాలీలోపాల్గొన్నారు.

# తెనుగు పూడిలో జీఎస్టీ ధరలు తగ్గింపు పై ఇంటింటా ప్రచారం

**దేవరాపల్లి, అక్టోబర్ 3 మేజర్ న్యూస్:** మండలంలో తెనుగు పూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కేంద్ర ప్రభుత్వం వస్తు సేవలపై తగ్గించిన పన్ను విధానం గూర్చి ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రధానోపాధ్యాయుడు డి ఎస్ ఎస్ వి ప్రసాద్ ఆధ్వర్యంలోతెనుగుపూడి గ్రామంలో ఇంటింటి



ప్రచారం నిర్వహించారు .జీఎస్టీ తగ్గింపు పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు రోజువారి ఉపయోగించే అనేక వస్తువులపై ఆర్థిక భారం తగ్గుతుందని వివరించారు.తద్వారా వ్యాపారులకు అమ్మకాలు పెరుగుదలతో పాటు వినియోగదారులకు సరాసరి ప్రతి కుటుంబానికి రూ 15,000 లు వరకు ఆదా చేకూర్చుందని అన్నారు.పేద ప్రజల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. జీఎస్టీ తగ్గింపు లాభాలను చార్టులపై వ్రాసి ఇంటింటి ప్రచారంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు పెద్దాడ వెంకటరమణ, శ్రీనివాసరావు, మహేశ్వరరావు త్రినాథ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ పోటీల్లో రెండవ స్థానం దక్కించుకున్న చైతన్య

**దేవరాపల్లి, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** మండలంలోని వేచలం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని బాదబల్ల చైతన్య అథ్లెటిక్స్ పోటీల్లో రెండు స్థానం దక్కించుకుంది. . ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025 పోటీల్లో చైతన్య పాల్గొంది. పెంటా థ్లోన్ అండర్ 16 బాలికల విభాగంలో రెండో స్థానం విజయం సాధించినందుకు మండల విద్యాశాఖ అధికారిని ఉషారాణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వెంకటరావు పాఠశాల సిబ్బంది గ్రామస్తులు చైతన్యను అభినందించారు.



# మీడియా విలువలకు ప్రాధాన్యత ఇవ్వండి

**- ఏపీయూడబ్ల్యూజే దసరా ఉత్సవాల్లో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ**



**పెదగంట్యాడ, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాజువాకలో జర్నలిస్టుల దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గాజువాక శాఖ అధ్యక్షుడు పరశురాం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వైజాగ్ సిపి శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ మీడియా ప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. సమాజంలో జర్నలిస్టులకు అత్యంత బాధ్యత, ప్రాధాన్యత ఉందని గుర్తు చేశారు. కేవలం సెన్సేషన్ వార్తలు ఇవ్వడం కాక సామాజిక ప్రయోజనాలను గుర్తు చేసుకోవాలని అన్నారు. ఒక వ్యక్తిపై వార్త రాసేటప్పుడు ఆ సంస్థ, ఆ వ్యక్తుల ను ముందుగా వివరణ కోరాలన్నారు. విశాఖ నగర శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులతో పాటు జర్నలిస్టులు సంయుక్తంగా పనిచేస్తున్నారని అన్నారు. విశాఖ నగర ప్రాధాన్యతకు నష్టం కలిగించే రీతిన వార్తా కథనాలు ఇవ్వరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి మాట్లాడుతూ సమాజహితంలో జర్నలిస్టుల పాత్ర ఆవశ్యం అన్నారు. కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మంచి చెడులను బాహ్య ప్రపంచానికి తెలియజేసే సామర్థ్యం కేవలం మీడియాకి ఉందని అన్నారు. రాజకీయ నాయకులు, సంస్థల ఎదుగుదలలో జర్నలిస్టుల పాత్ర కీలకం అన్నారు. విశాఖ నగర అభివృద్ధిలో భాగస్వామ్యం సిపి సేవలను తిప్పల వంశి రెడ్డి కొనియాడారు. ఏపీయూడబ్ల్యూజే నగర అధ్యక్షులు కే రాము మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అత్యంత పురాతన జర్నలిస్ట్ యూనియన్ మాత్రం గానే కాక విలువల విషయంలో ఏపీయూడబ్ల్యూజే ముందంజలో ఉంటుందని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల వలస రామచంద్ర రావు మాట్లాడుతూ మారుతున్న కాలంలో మీడియాలో అసాంఘిక శక్తుల చొరబాట్లను అడ్డుకునే శక్తి కేవలం ఏపీయూడబ్ల్యూజే కి మాత్రమే ఉందని అన్నారు. ఈ యూనియన్ తొలిదశ నుంచి వర్కింగ్ జర్నలిస్టుల హక్కులు కాపాడడానికి కృషి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గాజువాక యూనిట్ అధ్యక్షులు పరశురాం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి హరినాథ్, కలం వాసు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే చంద్రమోహన్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చందు యాదవ్, ఉపాధ్యక్షులు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లా చేతుల మీదుగా క్రికెట్ అకాడమీ ప్రారంభం



**గాజువాక, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** క్రికెట్ పట్ల యువతలో రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది అని ఎమ్మెల్యే,టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు.గాజువాక బానోజీతోట రోడ్ నెంబర్-2 లో సీనియర్ క్రీడాకారులు కసిరెడ్డి నూకరాజు ఎక్స్ ఆర్మీ నేషనల్ క్రికెటర్ సి కె నాయుడు, ఉరుకూటి రాజారావు (ఎన్ డి వి కోచ్), శెట్టి రమణల ఆధ్వర్యంలో గాజువాక క్రికెట్ అకాడమీని శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో అత్యధిక ప్రాధాన్యత కలిగిన క్రికెట్ పట్ల చిన్నారుల దగ్గర నుండి వృద్ధుల దాకా మక్కువ చూపుతారని అన్నారు.దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడంలో క్రికెట్ ఆట గొప్ప స్థానాన్ని సంపాదించుకుందని అన్నారు.విశాఖ జిల్లాలో గాజువాక ప్రాంతం క్రీడాకారుల పుట్టినిల్లు అని పేర్కొన్నారు.అనేక మంది క్రికెట్ క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణించేలా చేసిన ఘనత గాజువాక ప్రాంతానికి దక్కుతుంది అన్నారు.యువ క్రీడాకారులను తీర్చిదిద్ది వారిని ప్రోత్సహించడంలో అకాడమీ ముఖ్య పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ నరసింహ పాత్రుడు గాజువాక టిడిపి సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ 65 వ వార్డు టిడిపి అధ్యక్షులు రెట్టి వాసు, వార్డ్ ఇంచార్జ్ బైబిల్ గాంధీ, 66వ వార్డు టిడిపి అధ్యక్షులు గోమాడవాసు, క్రికెట్ కోచ్ గాంధీ సీనియర్ రిపోర్టర్ కసిరెడ్డి రమణ, వార్డ్ టిడిపి నాయకులు జగదీష్, పోతున్న వెంకటేశ్వరరావు, దాట్ల శ్రీనివాస్ రాజు, దేవుడు, ఉమా, సరూప రాణి, మంగ, లక్ష్మి, జనసేన నాయకులు కర్ణం కనకారావు, రొయ్య రత్నం, వెంకటరమణ, వైసిపి నాయకులు మద్దెల అప్పారావు శ్రీను పలువురు నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి-సూపర్ సేవింగ్ కార్యక్రమం



**పద్మనాభం, అక్టోబర్ 03, మేజర్‌న్యూస్:** ప్రజలు రైతుల శ్రేయస్సు ను దృష్టిలో పెట్టుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణ ప్రవేశపెట్టారని మండల ప్రత్యేక అధికారిని జ్ఞానవేని పేర్కొన్నారు బాందేవపురం గ్రామంలో శుక్రవారం ఉదయం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రజలకు జీఎస్టీ అమలు పై అవగాహన రాలిని చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ ఉత్పత్తులపై జిఎస్టి తగ్గడం వల్ల రైతులకు ఎంతగానో ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయం వ్యక్తం. రైతులకు రైతు రథం పథకం ద్వారా ట్రాక్టరు కు. సుమారు లక్ష ఇరవై వేలు జీఎస్టీ తగ్గింపు లబ్ధి చేకూరినట్లు వివరించారు. గతంలో 18 శాతం ఉన్న జిఎస్టి ప్రస్తుతం ఐదు శాతానికి తగ్గించడం వల్ల ప్రజలకు ఎంతగానో ఆర్థికలబ్ది చేకూరిందని ఆమె తెలిపారు. దీన్ని ప్రజలు సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం గ్రామంలో గ్రామ సచివాలయాన్ని, అంగన్వాడి కేంద్రాన్ని, విజయరాంపురం లో గల గృహ నిర్మాణ సముదాయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కాకర ఆనందరావు, ఎంపీడీవో కె రూపేష్, మండల వ్యవసాయ అధికారి ఎం.వి చలం, గ్రామ సర్పంచ్ వి ఆదిలక్ష్మి, కార్యదర్శి పైడయ్య, వివిధ శాఖల అధికారులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ అయ్యన్న పాత్రుడు ను కలిసిన పిఎసిఎస్ చైర్మన్లు

**అనందపురం, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ ల సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల. అయ్యన్నపాత్రుడు ను , జిల్లా డిసిసిబి చైర్మన్ కోన తాతారావు ను మర్యాదపూర్వకంగా కలసి సంఘ సమస్యలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలోభీమిలి నియోజకవర్గం పిఎసిఎస్ చైర్మన్లు గంద్రెడ్డి సోంబాబు, రౌతు. నాగరాజు, మొకర.అప్పలనాయుడు, సత్య శ్రీనివాస్, పాల్గొన్నారు.



## స్వచ్ఛ రైతు బజార్ అవార్డు కు ఎంపికైన

# ఎంవిపి రైతు బజార్




**విశాఖపట్నం, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** విశాఖ నగరం లోని తమ రైతు బజార్ ను రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ రైతు బజార్ అవార్డుకు ఎంపిక చేసిందని ఎంవిపి రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ కె.వరహాలు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. మున్సి పాలిటీలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ స్కూల్స్ , స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్సు స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమల కేటగిరీల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రధానం చేయనున్న ఈ అవార్డులకు తమ రైతు బజార్ ను ఎంపిక చేయడం తమకు ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా విజయవాడలో ఈనెల 6వ తేదీన స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు-2025 ప్రధానం చేయనున్నా రన్నారు. మొత్తం 21 కేటగిరీల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో అవార్డులను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ప్రకటించిందన్నారు. రాష్ట్ర స్థాయిలో 69 అవార్డులు, జిల్లాల్లో 1257 అవార్డులు బహుకరించ నున్నా రన్నారు. వీటిలో భాగంగా విశాఖ జిల్లాకు 7 స్టేట్ లెవెల్ అవార్డులు రావడం ఆనందంగా ఉందన్నారు. వాటిలో ఎంపీపీ రైతు బజార్ కు కూడా స్వచ్ఛ రైతు బజార్ అవార్డు రావడం మార్కెటింగ్ శాఖాధికారులకు సంతోషంగా ఉందన్నారు. రైతు బజార్లో ఉన్నటువంటి మొక్కలకు ప్రత్యేక ఆకృతితో పెయింటింగ్స్ వేయడం వల్ల అవి ఎంతో ఆకర్షణగా ఉన్నాయని వీటి కోసం తాము చాలా కృషి చేశామన్నారు.

# కుమార్తెను తండ్రి మందలించడంతో ఆత్మహత్య

**ఆరిలోవ, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** జీవనోపాధి కోసం బీహార్ నుండి ఒ కుటుంబం తో ఆరిలోవ వచ్చి నివాసం ఉంటున్న మొహమ్మద్ షార్ఫ్ రాజ్ తన కుమార్తె ఆత్మహత్య చేసుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే తండ్రి మొహమ్మద్ షార్ఫ్ రాజ్, డోనెం.16-453/6, ఆరిలోవ, ప్రగతి నగర్ లో కుమార్తె మొహమ్మద్ రుక్సార్ (14 ) కుటుంబంతో కలసి ఉంటున్నారు. గత ఆరు నెలలుగా ఎండీ సాయిబాని (21) అనే అబ్బాయిని ప్రేమిస్తున్నానని చెప్పడంతో తన కుమార్తెని మందలించాడు. అయితే గత నెల 28 న సాయంత్రం 6. గంటల మధ్య కుమార్తె మొహమ్మద్ రుక్సార్ ఇంటి లో ఉరి వేసుకోవడంతో తల్లిదండ్రులు చూసి చివరి క్షణాల్లో కేజీహెచ్ తరలించారు. యువతి చికిత్స పొందుతూ ఈ నెల 2 న గురువారం మృతి చెందినట్లు తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఆరిలోవ పోలీసు లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆనందపురంలో ఇద్దరు గడ్డి మందు తాగి మృతి



**ఆనందపురం, అక్టోబర్ 3, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో గడ్డి మందు తాగి ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఆనందపురం మండలం గిడిజాల గ్రామానికి చెందిన కోరాడ సంతోష్ (36). ఆయన భార్య మరియు పిల్లలతో నివసించేవాడు. సంతోష్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. 15 సంవత్సరాల వివాహ జీవితంలో మద్యం తాగే అలవాట్లు ఉంది ఈ మేరకు అక్టోబర్ 1వ తేదీ మధ్యాహ్నం సంతోష్ గడ్డి మందును మద్యం బాటిల్‌లో కలిపి తాగాడు. అనుమానం వచ్చిన భార్య వెంటనే దగ్గరలో ఉన్నవారికి తెలియజేసి సంతోష్ భార్య కోరాడ అచ్చియమ్మ ఫిర్యాదు మేరకు, సీఐ వాసునాయుడు కేసు నమోదు చేసి, దర్యాప్తు కోసం ఎస్సై జి సంతోష్ బాధ్యత వహించారు. మరో ఘటనలో, కుసులవాడ గ్రామానికి చెందిన లండ వెంకట్రావు (50) మద్యానికి బానిసై, పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య లండవరం ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

